సూర్య www.suryaa.com 19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ https://www.suryaepaper.com

శనివారం | 14 ఫిబ్రవరి 2026 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 116

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, మాఘ మాసం బహుల పక్షం, ద్వాదశి మ.3.24, పూర్వాషాఢ సా.6.00, వర్జ్యం రా.2.34 నుంచి 4.17 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.35 నుంచి 8.06 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు


5 లో

- 1,048 పాయింట్లు పతనమైన సెన్సెక్స్, 336 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- అన్ని రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి, మెటల్ షేర్లు అత్యధికంగా పతనం

## పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా


6 లో

### మార్చి 9న మళ్లీ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి దశ శుక్రవారంతో ముగిసింది. మూడు వారాల విరామం తర్వాత మళ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 9న ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అనంతరం బడ్జెట్‌పై రాజ్యసభ, లోక్‌సభలో వాడీవేడీగా చర్చలు జరిగాయి.

# సేవాతీర్థ్ ఆరంభం

- ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ
- నాటి నుంచి వలసవాద చిహ్నాల తొలగింపునకు చర్యలు
- స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా కొత్త భవనంలోకి పీఎంఓ
- సముదాయంలో క్యాబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి కార్యాలయాలు
- మహిళలు, యువత కోసం పలు కీలక నిర్ణయాల ఫైళ్లపై ప్రధాని సంతకాలు


6 లో

దేశ పరిపాలన కార్యక్రమాలకు కేంద్రంగా మారనున్న సేవాతీర్థ్ భవన సముదాయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. దీంతో పాటు పలు కీలక మంత్రిత్వ శాఖలకు సంబంధించిన కర్తవ్య భవన్ 1, 2 లను ప్రధాని మోడీ అధికారికంగా ప్రారంభించారు. ఈ సముదాయంలో పీఎంవో కార్యాలయం సహా క్యాబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి కార్యాలయం పనిచేయనున్నాయి.

## బంగ్లాదేశ్ ఎన్నికల్లో హిందూ నేత గెలుపు

- ఢాకాలో చంద్రరాయ్ విజయఢంకా
- జమాతే-ఇ-ఇస్లామి అభ్యర్థి ఎండీ షాహినూర్ ఇస్లాంపై విజయం


6 లో

## హస్తం పార్టీ
# రెప రెప

- ఐదు కార్పొరేషన్లు కైవసం
- 90 మున్సిపాలిటీలకుపైగా విజయం
- బీజేపీ ఖాతాలో చేరిన కరీంనగర్ కార్పొరేషన్
- అదే కోవలో నిజామాబాద్ కార్పొరేషన్
- 30 మున్సిపాలిటీలలో హంగ్ ?
- పదిహేను సీట్లకే పరిమితమైన బిఆర్ఎస్


2 లో

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మొత్తం 116 మున్సిపాలిటీలలోని 2,582 వార్డుల్లో ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో 1,347 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో 64 మున్సిపాలిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. ఇక బీఆర్ఎస్ 717 వార్న్ద?ల్లో గెలుపొందింది. దాంతో 13 మున్సిపాలిటీలను ఆ పార్టీ దక్కించుకుంది. బీజేపీ 261 వార్డుల్లో గెలుపొందారు. స్వాతంత్ర అభ్యర్థులు.. 256 వార్డుల్లో విజయం సాధించారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఇది ప్రజా విజయం

- ఇది ఒక రాజకీయ పార్టీ గెలుపు మాత్రమే కాదు ప్రజల ఆకాంక్షల విజయం
- ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి విధానాలకు వచ్చిన ప్రజా మద్దతు
- పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసమే ఈ ఫలితాలకు బలం
- మంత్రి సీతక్క


2 లో

ములుగు మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. మొత్తం 20 వార్డుల్లో 12 వార్డులను కాంగ్రెస్ కైవసం చేసుకోగా, మరో 2 వార్డుల్లో కాంగ్రెస్ రెబల్స్ విజయం సాధించారు.

## ప్రజా పాలనకు
# అఖండ మద్దతు


2 లో

- సమిష్టి కృషి ఫలితమే ఈ విజయం
- పుర ప్రజలిచ్చిన ఆశీర్వాదంతో వచ్చే మూడేళ్లలో మరింత అభివృద్ధి, సంక్షేమాలను అమలు చేస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్

## లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల
# శ్రమ ఫలితం

- ప్రభుత్వ అభివృద్ధికి ఈ తీర్పు ద్వారా ప్రజామోదం లభించింది
- కాంగ్రెస్‌కు అఖండ విజయాన్ని కట్టబెట్టిన ప్రజలకు థ్యాంక్స్
- పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనం
- ఎక్స్ వేదికగా ట్వీట్ చేసిన సీఎం రేవంత్


2 లో

రాష్ట్ర వ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, ఏడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేశారు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితం. పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనం. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితం.

## అంతా ఇంతే!




మద్దతు ఇవ్వాలని మున్సిపల్ చైర్‌పర్సన్, మేయర్లు వెంటపడుతున్నారు !

## బీసీల డిమాండ్లు
# న్యాయమైనవే

- దశల వారీగా పరిష్కరిస్తాం
- అన్ని రంగాలలో సమాన వాటా ఇచ్చే ప్రక్రియ ప్రారంభమైంది
- ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్లి పూర్తిస్థాయి న్యాయం చేస్తాం
- బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్యకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హామీ


2 లో

## ప్రజా పాలనకు
# పట్టం కట్టిన రాష్ట్ర ప్రజలు

### మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాలు ప్రజా పాలనకు ప్రజలు పట్టం కట్టిన తీర్పు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నమ్మకం, విశ్వాసం ఉన్నప్పుడు అది ఆదరణగా మారు తుందని ప్రజలు మరోసారి నిరూపిం చారు అని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతులు వంటి కీలక రంగాల్లో సాధికారత లక్ష్యంగా గత రెండేళ్లుగా ప్రజా ప్రభుత్వం అవిశ్రాంతంగా పనిచేస్తోంది.


3 లో

## 700పైగా స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపు


3 లో

- ఇది కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనకు నిలువుటద్దం
- ప్రభుత్వం పట్ల రోజు రోజుకు పెరుగుతున్న ప్రజావ్యతిరేకత
- మాజీ మంత్రి, తన్నీరు హరీశ్ రావు

## పర్యావరణ పరిరక్షణ దిశగా ఆర్టీసీ అడుగులు


2 లో

- ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ ఆర్టీసీ రికార్డ్
- ఆర్టీసీ వీసీ, ఎండీ వై. నాగిరెడ్డి, ఐపిఎస్ నేతృత్వంలో అభివృద్ధి దిశలో తెలంగాణ ఆర్టీసీ

నగరవాసులను అనారోగ్యానికి గురి చేసే వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ బస్సులను వినియోగించాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది.



### బీసీల డిమాండ్లు న్యాయమైనవి

# దశల వారీగా పరిష్కరిస్తాం

● అన్నీ రంగాలలో సమాన వాటా ఇచ్చే ప్రక్రియ ప్రారంభమైంది ● ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్లి పూర్తిస్థాయి న్యాయం చేస్తాం

● బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్యకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హామీ

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః బీసీల డిమాండ్లు న్యాయమైనవని, దశల వారీగా వాటిని పరిష్కరిస్తామని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కృష్ణయ్య నాయకత్వంలోని ప్రతినిధి వర్గంలో బీసీ నాయకులూ అర్జున్ సింగ్, గగన్ లింగం, సందీప్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య బీసీల డిమాండ్లు హక్కులు పై చర్చించారు. ఈ దేశంలో గత కేంద్ర ప్రభుత్వాలు గత 77 సంవత్సరాలుగా బీసీలకు ఏ రంగంలో కూడా జనాభా ప్రకారం వాటా ఇవ్వలేదు. విద్యా,ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో కనీస ప్రాతినిధ్యం లభించలేదు ఇది ప్రజాస్వామ్య దేశం. ప్రజాస్వామ్యంలో అన్ని సామాజిక కులాలకు వారి వారి జనాభా ప్రకారం అన్ని రంగాలలో వాటా ఇవ్వాలి కానీ 77 సంవత్సరాలు గడిచిన వాటా ఇవ్వడం లేదు. బి.సి లంటే ఉత్పత్తి కులాలు. దేశ సంపద సృష్టిస్తున్నారు. కాని సంపద అనుభవించే హక్కు లేదు. అవకాశం లేదు. పన్నులు కట్టే దేశ బడ్జెట్ ఇస్తున్నారు. కాని బడ్జెట్ లో కనీస వాటా లేదు. ఓట్లు వేసి అధికారం ఇస్తున్నారు. కాని అధికారంలో బి.సి లకు వాటా ఇవ్వడం లేదు. ఈ దేశం లో బి.సిలకు చాలా అన్యాయం జరుగుతుందని ఇది ప్రజస్వామ్యదేశం అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి, వారి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలి. అప్పుడు దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి ఉంటుంది. అందుకోసం బి.సి లకు రావలసిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరుగాలి. బి.సి లకు రాజ్యాంగబద్ధమైన హక్కులు-వాటా కల్పించవలసిన సమయం ఆసన్నమైనది. 77 సంవత్సరాల ప్రజాస్వా భారత వ్యవస్థలో 56 శాతం జనాభా గల బి.సి లకు రాజకీయ రంగంలో 14 శాతం, ఉద్యోగ రంగంలో 9 శాతం. పారిశ్రామిక రంగంలో ఒక శాతం, ప్రైవేటు రంగంలోని ఉద్యోగాలలో 5 శాతం, ఉన్నత న్యాయ స్థానాలలో 2 శాతం ప్రాతినిధ్యం లేదంటే బి.సి లకు జనాభా ప్రకారం అన్నీ రంగాలలో వాటా ఇవ్వవలిసిన ఆవశ్యకతను తెలుపుతుంది. 56 శాతం జనాభా గల బీసీలకు ఇంత తక్కువ ప్రాతినిధ్యం యుంటే ఇదేమి ప్రజా స్వామ్యం అని ప్రశ్నించారు. బీసీలకు ఇచ్చేది బిక్షం కాదు. ఇది రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్య హక్కు స్వాతంత్రం వచ్చినప్పుడు బీసీలకు అసెంబ్లీ - పార్లమ్మెటుల్లో రిజర్వేషన్లు పెట్టకుండా అన్యాయం చేశారు. త్వరలో సేకరించి బోయే జనాభా గణనలో కులాల వారిగా బీసీ జనాభా గణన చేయాలని సమావేశం కోరింది. ఎస్సీ/ఎస్టీల జనాభా ను కులాల వారిగా సేకరిస్తున్నారు. బీసీల జనాభా సేకరించడానికి అభ్యంతరాలు ఏమిటి? చట్టపరమైన, న్యాయపరమైన అవరోధాలు ఏమీ లేవు. పులులు తదితర జంతువుల లెక్కలు ఉన్నాయి. కానీ బిసి జనాభా లెక్కలు చేయాలంటే అనేక అభ్యంతరాలు చెబుతున్నారు. ఈ వైఖరి మార్చుకోకపోతే బీసీలు తిరగబడతారని తెలిపారు . సుప్రీం కోర్టు - హై కోర్టు బి.సి. జనాభా లెక్కలు సేకరించాలని 40 సం.రాలుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తున్నాయి. కానీ కేంద్ర ప్రభుత్వం బి.సి జనాభా లెక్కలు తీయకుండా అన్యాయం చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం బీసీ అనుకూల వైఖరి మార్చుకోవాలని కోరారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి వారి జనాభా ప్రకారం రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం కల్పించాలి. కానీ మనదేశంలో 56 శాతం జనాభా కలిగిన బీసీలకు ఇంతవరకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా ఈ కులాలను అణచిపెట్టారు. ప్రపంచంలో అణచివేతకు వివక్షకు గురైన అన్ని వర్గాలకు, అన్ని రంగాలలో వాటా ఇచ్చి ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చేశారు. కానీ మనదేశంలో పీడిత కులాలను ఇంకా అంది వేయడానికి చూస్తున్నారు తప్ప అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఈ క్రింది డిమాండ్లు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రిని కోరారు. పార్లమెంటులో బి.సి. బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీ లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఒక్కొక్క కుటుంబానికి 20 లక్షల 80 శాతం సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరారు అలాగే ప్రధానమంత్రి విశ్వకర్మ స్కీమును విస్తరించి అర్హులందరికీ ఇవ్వాలని కోరారు. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లను రిజర్వేషన్లు కల్పించాలని, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బి.సి.ల జనాభా ప్రకారం 27శాతం నుండి 56 శాతంకు పెంచాలని కోరారు. బి.సి.ల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్‌ను తొలగించాలని కోరారు. బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని కోరారు. ఎస్సీ /ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బి.సి.లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి. యాక్ట్ను తీసుకురావాలని కోరారు. ప్రపంచీకరణ సరళీకృత, ఆర్థిక విధానాలు రావడం పారిశ్రామికీకరణ వేగవంతంగా జరగడం ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చాయి. అందుకే ఎస్సీ/ఎస్టీ /బి.సి.లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. సుప్రీం కోర్టు- హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ ఎస్టీ బి.సి.లకు రిజర్వేషన్లు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర బడ్జెటులో రెండు లక్షల కోట్లు బీసీలకు కేటాయించి కేంద్రంలో బి.సి.లకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్ షిప్,ఫీజు రియంబర్స్మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలి. రాష్ట్రాలు అమలు చేసే పథకాలకు 60 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కోరారు. జాతీయ బి.సి కార్పొరేషన్ ద్వారా బి.సి కుల వృత్తులకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.

**రక్షణ శాఖ మంత్రి హామీ :** బీసీల డిమాండ్లు న్యాయమైనవి, దశల వారీగా పరిష్కరిస్తామని, అన్నీ రంగాలలో సమాన వాటా ఇచ్చే ప్రక్రియ ప్రారంభమయినధని, ఇంకా పూర్తి స్థాయి న్యాయం చేయడం కోసం ప్రధానమంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళి డిమాండ్లను పరిష్కరిస్తామని రాజ్ నాథ్ సింగ్ హామీ ఇచ్చారు. స్వయానా ప్రధానమంత్రి బి.సి వర్గానికి చెందిన వారు మంత్రి వర్గంలో 27 మంది బి.సి.లు యున్నారని రాజ్ నాథ్ సింగ్ తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ దిశగా ఆర్టీసీ అడుగులు

● ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ ఆర్టీసీ రికార్డ్ ● ఆర్టీసీ వీసీ, ఎండీ వై. నాగిరెడ్డి, ఐపిఎస్ నేతృత్వంలో అభివృద్ధి దిశలో తెలంగాణ ఆర్టీసీ

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః నగరవాసులను అనారోగ్యానికి గురి చేసే వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ బస్సులను వినియోగించాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. హైదరాబాద్ లో కాలుష్యరహిత ప్రజా రవాణా వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఇప్పుడు సరికొత్త వ్యూహంతో ముందుకు సాగుతోంది. పాత డీజిల్ బస్సులను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చే 'రెట్రో ఫిట్మెంట్' సాంకేతికతపై వీసీ, ఎండీ నాగిరెడ్డి గారు మరియు సంస్థ దృష్టి సారించింది. ఇందులో భాగంగా 'రెట్రో ఫిట్మెంట్' కోసం 15.09.2025 టెండర్లు పిలువగా 30.09.2025 టెండర్ ప్రక్రియ ముగియడంతో సాయి గ్రీన్ మొబిలిటీ సంస్థకు 200, కల్యాణి పవర్ ట్రైన్ లిమిటెడ్ కు 40 బస్సులను 'రెట్రో ఫిట్మెంట్' చేసే బాధ్యతను ఆర్టీసీ అప్పగించింది.

2027 నాటికి హైదరాబాద్ ఓఆర్ ఆర్ లోపల 2800 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టాలనే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోంది. వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గి ప్రజా రవాణా పెరగడంతో కాలుష్యం తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధులు తగ్గి ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే నగరంలోని ఆరు డిపోల పరిధిలో 325 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తుండగా, ఈ ఏడాదిలో మరో 175 బస్సులు అందుబాటులోకి రానున్నాయి. రాబోయే బస్సుల కోసం అదనంగా 19 డిపోలలో చార్జింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. కొత్తగా 10 డిపోలు, 10 చార్జింగ్ కేంద్రాలు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ మౌలిక సదుపాయాల కోసం సుమారు 392 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని అంచనా.

**"సక్సెస్ అయిన ముషీరాబాద్ ప్రయోగం"** : 2023లోనే ముషీరాబాద్ డిపోకు చెందిన ఒక డీజిల్ బస్సును ప్రైవేటు సంస్థ సహకారంతో ఎలక్ట్రిక్ బస్సుగా మార్చారు. ప్రస్తుతం ఈ బస్సు ఉప్పల్ డిపో పరిధిలో విజయవంతంగా నడుస్తోంది.




హైదరాబాద్ భవిష్యత్తు కోసం తీసుకొస్తున్న ఈ హరిత ప్రయాణాన్ని ప్రజలు ఆదరించాలని ఆర్టీసీ వీసీ, ఎండీ వై. నాగిరెడ్డి కోరారు. నగర ప్రజా రవాణా రూపురేఖలను మార్చే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బస్ భవన్ లో జరిగిన ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ మునిశేఖర్, వెంకన్న, రాజశేఖర్, విజయపుష్ప సాయి గ్రీన్ మొబిలిటీ కల్యాణీ పవర్ ట్రైన్ లిమిటెడ్ ప్రతినిధులు, తదితర సంస్థ అధికారులు, పాల్గొన్నారు.



# పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలి

● బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలి ● అన్ని రాజకీయ పార్టీలు కేంద్రంపై ఒత్తిడి పెంచాలి

● బీసీ బిల్లుకు తెలుగు రాష్ట్రాల సీఎంలు చొరవ తీసుకోవాలి ● ఏపీ బీసీ సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి..బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.ఎన్ మారేష్ డిమాండ్ చేశారు. కేంద్రం పై ఒత్తిడి పెంచేందుకు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చొరవ తీసుకోవాలని సూచించారు. శుక్రవారం ఢిల్లీలో ఏపీ బీసీ సంఘం ఆధ్వర్యంలో ఏపీ భవన్ వేదికగా మీడియా సమావేశం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ బీసీ బిల్లు సాధించడానికి ఇది సరైన సమయం అని దీనికి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఓబీసీ డిమాండ్లు పట్ల చొరవ తీసుకొని కేంద్రాన్ని ఒప్పించి పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టాలని కోరారు స్వతంత్రం వచ్చే 75 సంవత్సరాలు దాటుతున్న చట్టసభలలో రిజర్వేషన్ లేనందున బీసీలంతా రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారని తెలియజేశారు ప్రపంచ దేశాలలోనే బలమైన నేతగా నరేంద్ర మోడీ ముందుకు దూసుకెళ్తున్నారని బీసీ ప్రధాని నరేంద్ర మోడీ పదవీకాలంలోనే బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు రావాలని అందుకు ప్రతి ఒక్కరు గల్లి స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కోరారు కేంద్రంలో ఓబీసీలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని దేశవ్యాప్తంగా కులగలను జరిపించాలని బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్ కల్పించాలని కోరారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంలో నేడు నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారని పార్లమెంట్లో బీసీ బిల్లు సాధనకు ఇది అనువైన సమయమని తెలియజేస్తున్నాను బీసీల పార్టీగా ఉన్న తెలుగుదేశం ఓ బీసీల పార్టీగా అవతరించాలని ,ఓబీసీల గుండెల్లో చంద్రబాబు నాయుడు స్థానం చిరస్థాయిగా మిగిలిపోతుందని, చారిత్రాత్మక ఘట్టానికి చంద్రబాబు గారు పునాది వేయాలని కోరుతున్నాం బీసీ బిల్లుపై చంద్రబాబు దేశ ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశమై చర్చించాలని కోరుతున్నాం జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు రాజకీ రిజర్వేషన్లు లేకపోవడం అన్యాయమని తెలియజేస్తున్నాను. రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతుంది పునరువిజన్లో బీసీలకు న్యాయం జరగాలంటే కచ్చితంగా చట్టసభలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు ఉన్నప్పుడు మాత్రమే అది సాధ్యమవుతుంది రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న చంద్రబాబు బీసీల రాజ్యాధికారం కోసం దేశ ప్రధాని నరేంద్ర మోడీ తో చర్చించాలని ఆంధ్రప్రదేశ్లోని 140 బిసి కులాల తరఫున కోరుతున్నాం బీసీలుగా రాజ్యాధికారంలో మేము అడుగుతున్న వాటా న్యాయమైనదని ధర్మబద్ధమైనదని కూటమి ప్రభుత్వం తలుచుకుంటే బీసీ బిల్లు సాధ్యమని తెలియజేస్తున్నాను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవ తీసుకోవాలని దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీల స్థితిగతులు వారి జీవన ప్రమాణాలపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అని పవన్ కళ్యాణ్ బీసీల ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పితాని ప్రసాద్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ సంఘం, దాసరి శ్యాంసుందర్ శేషు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, యార్లగడ్డ సందీప్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, రాజశేఖర్ తిరుపతి జిల్లా అధ్యక్షులు, బొమ్మని కోటేశ్వరావు, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ దౌర్జన్యంతో గెలిచింది

● మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోటీతో బిజెపికి నష్టం జరిగింది ● గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు ముక్కలు ఎందుకు చేశారు

● జిహెచ్ఎంసిని ఎంఐఎంకు అప్పజెప్పేందుకే మూడు ముక్కలు ● జిహెచ్ఎంసితో పాటు సైబరాబాద్, మల్కాజ్ గిరి కార్పొరేషన్లను కైవసం చేసుకుంటాం ● బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ధౌజన్యంతో గెలిచిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ బీజేపీని ఓడించేందుకు ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయంటూ ఆరోపించారు. 'మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓట్ల శాతం పెరిగింది. దాదాపు 350 వార్డుల్లో మనం సత్తా చాటబోతున్నాం. అధికార దుర్వినియోగం, పోలీసుల దౌర్జన్యంతో కాంగ్రెస్ గెలిచిందన్నారు. నారాయణపేట, ఆదిలాబాద్, కొత్తగూడెం, వైరాలో తొలిసారి విజయం సాధించాం. చాలా వార్డుల్లో 2 నుంచి 25 ఓట్ల తేడాతో ఓడిపోయాం. ఈ ఎన్నికల్లో బీజేపీ బలం పెరిగింది. బిఆర్ఎస్ ఓట్ల శాతం తగ్గింది. 20 శాతం ఓట్లు బీజేపీకి పెరిగాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ నైతికంగా విజయం సాధించింది. ఈ ఫలితాలు అధికార పార్టీకి హెచ్చరిక. క్షేత్రస్థాయిలో బీజేపీ బలం పుంజుకుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లలో జరిగిన ఎన్నికల్లో ఇప్పటివరకు అధికారికంగా బిజెపి 250కు పైగా వార్డుల్లో బిజెపి విజయం సాధించింది. దాదాపు 6 మున్సిపాలిటీల్లో బీజేపీ సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించిందన్నారు. మొట్ట మొదటిసారిగా నిజామాబాద్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లను కైవసం చేసుకున్న అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్లలో దాదాపు 70 డివిజన్ల వరకు గెలిచే పరిస్థితి కనిపిస్తోంది.

మంచిర్యాల, రామగుండం, నల్లగొండ తదితర ప్రాంతాల్లో గతంలో కంటే బిజెపి మెరుగుపడిందన్నారు. మొత్తం కలిపి కార్పొరేషన్లు, వార్డు మెంబర్లు కలిపి 320 నుంచి 350 స్థానాల్లో బిజెపి విజయం సాధించే దిశగా ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో భారతీయ జనతా పార్టీ మేనిఫెస్టోను విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు ఎలా తీసుకువస్తాం, మున్సిపాలిటీలను ఎలా అభివృద్ధి చేస్తామనేది వివరించాం. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి, ప్రజలకు చేసిన మోసాలు,



అన్యాయంపై చార్జ్ షీట్ విడుదల చేశాం అని అన్నారు.సుమారు 200 వార్డుల్లో 2 నుంచి 25 ఓట్ల తేడాతో బిజెపి అభ్యర్థులు స్వల్పంగా ఓడిపోయారు. త్రిముఖ పోటీ కారణంగా కొన్ని ప్రాంతాల్లో బిజెపి కి కొంత నష్టం జరిగిందన్నారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేసి మజ్లిస్‌కు ఒక మేయర్ సీటు కట్టబెట్టే ప్రయత్నం చేసింది. ఈ మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో హంగ్ వచ్చిన చోట బిజెపి ఎవరికీ సపోర్ట్ చేయదు. ఎక్కడా ఇతర పార్టీలకు మద్దతు ఇవ్వం అని అన్నారు. తెలంగాణలో గత స్థానిక స్థానిక ఎన్నికల్లో కూడా బిజెపి మంచి ఫలితాలు సాధించింది. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల్లో కూడా బిజెపి ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు గానీ.. బిజెపి ప్రాబల్యం పెరిగిన విషయం స్పష్టంగా కనపిస్తోందన్నారు. ఈ మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎన్.గౌతం రావు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాధవి, పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు, పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్, బిజెపి నాయకులు రామకృష్ణ, రాణా ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.




# 30 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్‌కే వచ్చాయి

● బీఆర్ఎస్ విజయంతో కాంగ్రెస్ నేతల నోళ్లు మూతపడ్డాయి

● మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నేతలు వీరోచితంగా పోరాడారు ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్య

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడాడారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ గెలిచిందే తప్ప నిజమైన విజయం కాదన్నారు. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచిందని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. మా విజయంతో కాంగ్రెస్ నాయకుల నోళ్లు మూతపడ్డాయన్నారు. 2,581 మున్సిపల్ వార్డులలో ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ 750 వార్డులు గెలిచింది. ఈ ఎన్నికల్లో కూడా 30 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం 40 శాతానికి పైగా ఓటు బ్యాంకు సాధించామని గుర్తు చేశారు. దాదాపు 35 స్థానాలకు పైగా హంగ్ ఏర్పడిందని, 16 స్థానాలకు పైగా బీఆర్ఎస్ గెలిచింది. ఇక వాళ్లు గెలిచింది ఎన్ని అని కేటీఆర్ అన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొంటామన్నారు. బీజేపీని నిలువరించేందుకు సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోరాడామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ సింగరేణి గొంతు కోస్తున్నాయని మండిపడ్డారు. సింగరేణిలో జరిగిన అవినీతిని ఆధారాలతో బయటపెడితే బీజేపీ సీఎం రేవంత్ రెడ్డిని ఎందుకు కాపాడుతుందో తెలియడం లేదన్నారు. సింగరేణిలో జరుగుతున్న అరాచాకాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. సింగరేణిని కాపాడుకునేందుకు బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలన్నారు. హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాలన్నారు. రేవంత్ రెడ్డికి గుణపాఠం చెప్పే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిజానికి అధికార పార్టీ ఎన్ని రకాలుగా ఈ ఎన్నికల్లో సామ దాన భేద దండోపాయాలు ప్రయోగించే ప్రయత్నం చేసినా వారు స్పష్టంగా ప్రజల మనసు గెలవడంలో విఫలమైనారు. పంచాయతీ ఎన్నికలు గాని, మున్సిపల్ ఎన్నికలు అధికారంలో ఉన్న పార్టీకి ముఖ్యంగా ఇంకో రెండు మూడేళ్లు ఉండే అవకాశం ఉన్నప్పుడు, అధికారంలో కొనసాగే అవకాశం ఉన్నప్పుడు మరి ఇది అధికార మార్పిడి కోసం జరిగేది కాదు కదా అనే ఆలోచన ఈ మధ్యనే దేశవ్యాప్తంగా ప్రజల్లో కనపడతున్నది. దానికి భిన్నంగా తెలంగాణలో మీరు చూసినట్లయితే మొన్న పంచాయతీ ఎన్నికల్లో రెండేళు తిరగకముందే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తూ దాదాపు 40 శాతం గ్రామ పంచాయతీలు బిఆర్ఎస్ పార్టీకి కట్టబెట్టారు. 4000 పైచిలుకు గ్రామాల్లో మా సర్పంచులు గెలిచారు. ఈరోజు మున్సిపల్ ఫలితాలు చూస్తే కూడా డెఫినెట్ గా గతంలో ఎవరెవరైతే ఏదో మాట్లాడినారో వారందరి నోళ్లు మూతలు పడే విధంగా ఇవాళ మరి మెరుగైన ఫలితాలే సాధించాము.




## ప్రియాంకతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

మున్సిపల్ ఎన్నికల్లో గెలుపుపై సీఎంకు ప్రియాంక అభినందనలు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలపైన చర్చ జరిగింది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఆమె ప్రత్యేక్యంగా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నందున కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం కట్టబెట్టారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రియాంక గాంధీకి తెలియజేశారు.

## కవిత ఖాతాలో ఆ మున్సిపాలిటీ..

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే చాలా మున్సిపాలిటీల ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఖాతాలో ఒక మున్సిపాలిటీ చేరింది. జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్(ఎఐఎఫ్‌బి) పార్టీ ఘన విజయం సాధించింది. ఏఐఎఫ్‌బీ తరపున పోటీ చేసిన కీలక అభ్యర్థి శ్రీను గత నెల రోజుల కింద మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధినేత్రి కవిత వెంట ఉన్నారు. ఆమెతో కలిసి పని చేశారు. అయితే.. వడ్డేపల్లి మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులకు గానూ.. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 8 గెలుచుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ఒక్కో సీటు లభించింది. బీజేపీ, జనసేనకు మాత్రం ఒక్క సీటు కూడా రాలేదు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటీ చేసిన కవిత మద్దతుదారులు 8 వార్డులను కైవసం చేసుకోవడంతో ఆమె అకౌంట్‌లో ఒక మున్సిపాలిటీ చేరింది. ముందుగానే కవిత తమ పార్టీకి చెందిన అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరుపున పోటీ చేస్తారని కవిత ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీలో విభేధాల అనంతరం పార్టీ కవితను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆమె ఒంటిరిగా మిగిలిపోయింది. ఈ విభేధాల అనంతరం జరిగిన తొలి ఎన్నికల్లో ఏకంగా ఒక మున్సిపాలిటీని కైవసం చేసుకోవడం ఆసక్తిగా మారింది.

## కొత్తగూడెం కార్పొరేషన్‌పై ఎర్రజెండా

● మెజారిటీ లేక క్యాంపు రాజకీయాలు

● బీఆర్ఎస్ కింగ్‌మేకర్ పాత్ర ● రీకౌంటింగ్‌లతో ఉద్రిక్తత



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ వేదికగా ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకోగా, కొత్తగూడెం కార్పొరేషన్‌లో మాత్రం సీపీఐ అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇక్కడ ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో ఇప్పటికే క్యాంపు రాజకీయాలు వేడెక్కాయి. మొత్తం 60 డివిజన్లు ఉన్న కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐ మిత్రపక్షాలతో కలిసి 25 స్థానాల్లో విజయం సాధించి ముందంజలో ఉంది. అధికార కాంగ్రెస్ పార్టీ 21 డివిజన్లను కైవసం చేసుకోగా, బీఆర్ఎస్ 9 స్థానాల్లో గెలుపొంది కింగ్ మేకర్‌గా మారింది. బీజేపీ, సీపీఎం తలో స్థానాన్ని గెలుచుకోగా, ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. స్వతంత్రులలో ముగ్గురు ఇప్పటికే సీపీఐకి మద్దతు ప్రకటించే అవకాశం ఉండటంతో ఎర్రజెండా పీఠం ఎక్కే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. కార్పొరేషన్ పీఠాన్ని దక్కించుకోవడానికి సీపీఐ , కాంగ్రెస్ పార్టీలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. తమ అభ్యర్థులు చేజారిపోకుండా ఉండేందుకు సీపీఐ ఇప్పటికే క్యాంపు రాజకీయాలకు తెరలేపింది. మరోవైపు, బీఆర్ఎస్ గెలిచిన 9 స్థానాలు ఇక్కడ అత్యంత కీలకం కానున్నాయి. కాంగ్రెస్‌తో ఉన్న విభేదాల దృష్ట్యా బీఆర్ఎస్ శ్రేణులు సీపీఐకి మద్దతు ఇచ్చే దిశగా ఆలోచిస్తున్నట్లు సమాచారం. పాల్వంచ మున్సిపాలిటీని కొత్తగూడెంలో విలీనం చేసిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికలు కావడంతో ఈ విజయం అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారింది. ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని ఏడు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ వన్ సైడ్ విజయాలను నమోదు చేసింది. అయితే ఫలితాల వెల్లడి సమయంలో కొన్ని చోట్ల రీకౌంటింగ్ వివాదాలు తలెత్తాయి. ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గ పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ అభ్యర్థి కేవలం 3 ఓట్ల తేడాతో ఓడిపోవడంతో ఉద్రిక్తత నెలకొంది.

కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోయిన చోట రీకౌంటింగ్ నిర్వహిస్తూ, తమకు అవకాశం ఇవ్వడం లేదని బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. వైరా, సత్తుపల్లి, కల్లూరులో కూడా ఇదే తరహా వివాదాలు కొనసాగాయి.

## బీసీ రిజర్వేషన్ వ్యతిరేకి మాధవరెడ్డి ఓటమి

● బీసీలకు వ్యతిరేకులకు ఇక.. ఇదే గతి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః బీసీ రిజర్వేషన్ వ్యతిరేకి మాధవరెడ్డికు బీసీలు తగిన గుణపాఠం చెప్పారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోనీ కేశవాపూర్ వార్డు కౌన్సిలర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన బిసి రిజర్వేషన్ల వ్యతిరేకి బుట్టంగారి మాధవరెడ్డి, బీసీల ఉసురుతగిలి ఓటమి పాలయ్యారని తెలిపారు. బీసీల నోటికాడు ముద్దను గుంజుకుని, బిసిల తినే కంచంలో మన్ను పోసిన బీసీ ద్రోహి మాధవరెడ్డిని ఓటు ఆయుధంతో ఓడించాలని బీసీలు ఇచ్చిన పిలుపును గౌరవించి కేశవపూర్ బీసీ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ మద్దతు పలికే అగ్రకుల ప్రజాస్వామ్యవాదులు ఒక్కటై తగిన శాస్తి చేశారని, ఇందుకు తెలంగాణ రాష్ట్రంలోని మూడు కోట్ల మంది బీసీ ప్రజల తరపున ఓడించిన కేశవాపూర్ వార్డు ప్రజలకు అభినందనలు తెలియజేశారు న్యాయమైన, ధర్మమైన బీసీ రిజర్వేషన్ల పెంపును భవిష్యత్తులో దయచేసి ఎవరు అడ్డుకోవద్దని, ఎవరైనా అడ్డుకోవాలని చూస్తే మెజార్టీగా ఉన్న బీసీలు కచ్చితంగా వాళ్లని బీసీ ద్రోహులుగా ప్రకటించి మాధవ రెడ్డి నీ ఏ విధంగా ఓడించామో అదే విధంగా రిజర్వేషన్ వ్యతిరేకుల కూడా రాజకీయంగా భూస్థాపితం చేస్తామని గవ్వల భరత్ కుమార్ హెచ్చరించారు




# ఇది ప్రజా విజయం

● ఇది ఒక రాజకీయ పార్టీ గెలుపు మాత్రమే కాదు.. ప్రజల ఆకాంక్షల విజయం ● ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి విధానాలకు వచ్చిన ప్రజా మద్దతు ● పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసమే ఈ ఫలితాలకు బలం ● మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: ములుగు మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. మొత్తం 20 వార్డుల్లో 12 వార్డులను కాంగ్రెస్ కైవసం చేసుకోగా, మరో 2 వార్డుల్లో కాంగ్రెస్ రెబల్స్ విజయం సాధించారు. 5 వార్డుల్లో బీఆర్ఎస్, 1 వార్డులో బీజేపీ గెలుపొందాయి. ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ తరఫున గెలిచిన కౌన్సిలర్లను మంత్రి సీతక్క అభినందించారు. శాలువాలు కప్పి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ములుగు మున్సిపాలిటీ ఏర్పడిన తరువాత జరిగిన తొలి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అపూర్వ విజయాన్ని అందించిన ఓటర్లకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన అఖండ విజయంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక రాజకీయ పార్టీ గెలుపు మాత్రమే కాకుండా, ప్రజల ఆకాంక్షల విజయమని, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి విధానాలకు వచ్చిన ప్రజా మద్దతు అని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసమే ఈ ఫలితాలకు బలమని తెలిపారు. పారదర్శక పాలన, అవినీతి రహిత పారదర్శక పాలన, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన వంటి అంశాలు ప్రజల మనసు గెలుచుకున్నాయని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న పథకాలు ప్రజల మన్ననలు పొందాయని మంత్రి తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్గం సమిష్టి కృషి ఈ విజయానికి కారణమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందిన కౌన్సిలర్లు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పని చేయాలని, ప్రతి వార్డులో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. పట్టణ ప్రజలు అందించిన ఆశీర్వాదాన్ని బాధ్యతగా స్వీకరిస్తున్నామని, రాబోయే రోజుల్లో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంత చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ప్రతి పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.

## ప్రజా పాలనకు మున్సిపల్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం

**కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం హర్షణీయం : ఎంపీ డా. మల్లు రవి**



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం పట్ల.. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ప్రజలు ఇచ్చిన బలమైన తీర్పు అని ఆయన కొనియాడారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల సందర్భంగా మల్లు రవి ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. దీంట్లో కీలక అంశాలను ప్రస్తావించారు. ప్రజా విజయమిది.. "బిఆరెస్ పార్టీ ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా,కుట్రలు పన్నినా .... ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తమకున్న నమ్మకాన్ని ఈ ఎన్నికల ద్వారా మరోసారి చాటి చెప్పారు. ఇది కేవలం పార్టీ విజయం కాదు, తెలంగాణ ప్రజల విజయం." అని మల్లు రవి వ్యాఖ్యానించారు. సంక్షేమానికి పట్టం.. ఆరు గ్యారెంటీల అమలు, రైతన్నలకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలే కాంగ్రెస్‌ను విజయపథంలో నడిపించాయని మల్లు రవి పేర్కొన్నారు. స్థానిక సంస్థల బలోపేతం.. మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిన ఈ భారీ మెజారిటీతో పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని మల్లు రవి ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలకు ధన్యవాదాలు.. రాత్రింబవళ్లు శ్రమించి పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీలు ఎన్ని కుట్రలు చేసినా.. ప్రజలు మాత్రం అభివృద్ధి వైపే నిలిచారని,వారు ఇకనైనా ఈ కుట్రలు,వ్యక్తిగత దూషణలకు స్వస్తి పలికి వారు నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించాలని అదే విధంగా ఈ గెలుపు 2028 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి నాంది అని డా.మల్లు రవి స్పష్టం చేశారు.

# ప్రజా పాలనకు అఖండ మద్దతు

● సమిష్టి కృషి ఫలితమే ఈ విజయం
● పుర ప్రజలిచ్చిన ఆశీర్వాదంతో వచ్చే మూడేళ్లలో మరింత అభివృద్ధి, సంక్షేమాలను అమలు చేస్తాం ● మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిం చారు. ఇది ప్రజా విజయం, తెలంగాణ ప్రభుత్వం పథకాల విజయం అన్నారు. పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచి స్పష్టమైన తీర్పు ఇచ్చారు.. ప్రజా పాలనకు అఖండ మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లందరికీ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్ష లు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు పట్టం కట్టారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్గం సమిష్టి కృషి ఫలితమే ఈ విజయం. పారదర్శక పాలన, వేగవంతమైన అభివృద్ధి, ప్రజలకు దగ్గరగా ఉన్న ప్రభుత్వం మాది.. ఇదే కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని తీసుకొచ్చింది. పుర ప్రజలిచ్చిన ఆశీర్వా దంతో వచ్చే మూడు సంవత్సరాల్లో మరింత అభివృద్ధి, సంక్షేమాలను అమలు చేస్తాం.


**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, సర్కిల్-42, Engg, GHMC
ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.45/CIR-42/Engg/SBZ/GHMC/2025-26, తేదీ: 13-02-2026
పని పేరు: అంబర్‌పేట్ సర్కిల్ 42లో విద్యుత్ దీపాల మహా శివ రాత్రి ఉత్సవం, GHMC, మొత్తం టెండర్ మొత్తం రూ. 7.23 సీరియల్ నంబర్ 1 & 2 ప్రారంభ తేదీ: 13-02-2026 మధ్యాహ్నం 3.00 గంటల నుండి, బిడ్ అందుకోవడానికి చివరి తేదీ & సమయం: 19-02-2026 మ॥ 3.00 గంటలకు. శ్రీమతి డి. ఆశాలత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ నంబర్ 42, అంబర్‌పేట్, సికింద్రాబాద్ జోన్, GHMC, సెల్: సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరునామా, సర్కిల్ 12, SBZ, GHMC, అబిడ్స్ GHMC. మరిన్ని వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.inలో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-42, GHMC
DIPR.RO.No.15349-PP/CL/Advt/1/2025-26 , Dt: 13-02-2026



**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్, సరూర్ నగర్ సర్కిల్-12
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.32/EE12/SRNR/MMC/2025-26, తేదీ: 12-02-2026
పని పేరు: డిసిల్టింగ్ పనుల సంఖ్య (1). అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 6.10 లక్షలు. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం: 16-02-2026 మ॥ 3.00 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ వి కార్తిక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్ నగర్ సర్కిల్ - 12, MMC, మొబైల్: 9701365519. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా http://www.eprocurement.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్ నగర్ సర్కిల్-12, MMC
DIPR.RO.No.15316-PP/CL/Advt/1/2025-26 , Dt: 13-02-2026


# లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితం

● ప్రభుత్వ అభివృద్ధికి ఈ తీర్పు ద్వారా ప్రజామోదం లభించింది ● కాంగ్రెస్‌కు అఖండ విజయాన్ని కట్టబెట్టిన ప్రజలకు థ్యాంక్స్ ● పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనం ● ఎక్స్ వేదికగా ట్వీట్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, ఏడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేశారు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితం. పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనం. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితం. అదేవిధంగా రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద - మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారు. ఈ విజయం మా బాధ్యతను మరింత పెంచింది. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితమవుతూ... భవిష్యత్ లో ప్రతి మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ లను గొప్పగా అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం. అని సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

# ప్రజా పాలనకు పట్టం కట్టిన రాష్ట్ర ప్రజలు

**మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాలు ప్రజా పాలనకు ప్రజలు పట్టం కట్టిన తీర్పు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నమ్మకం, విశ్వాసం ఉన్నప్పుడు అది ఆదరణగా మారుతుందని ప్రజలు మరోసారి నిరూపించారు అని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతులు వంటి కీలక రంగాల్లో సాధికారత లక్ష్యంగా గత రెండేళ్లుగా ప్రజా ప్రభుత్వం అవిశ్రాంతంగా పనిచేస్తోంది, ఈ గెలుపు ఆ కృషికి లభించిన గౌరవం అని పేర్కొన్నారు. నిష్పక్షపాత నాయకత్వం, పారదర్శక పరిపాలన, సమష్టి కృషి ఇవే ఈ విజయానికి పునాది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఉప ముఖ్య మంత్రిగా నా బాధ్యతలతో పాటు మంత్రివర్గం మొత్తం కలిసికట్టుగా అభివృద్ధి కార్యాచరణను ముందుకు తీసుకెళ్లింది అని వివరించారు. కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా శ్రమించారు, ప్రజలు అభివృద్ధికి మద్దతు ఇచ్చారు, రాష్ట్రం మొత్తం వ్యక్తమైన ఈ ఆదరణ రానున్న మార్పుకు సంకేతం అని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, అభిమానాన్ని వమ్ము కానివ్వకుండా మరింత బాధ్యతతో, మరింత కట్టుబాటుతో పనిచేస్తాం అని ప్రకటనలో తెలిపారు. కాగా, ఈ సందర్భంగా సింగరేణి సిఎండి గా బాధ్యతలు చేపట్టిన బుద్ధ ప్రకాశ్ జ్యోతి శుక్రవారం ప్రజా భవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ను మర్యాపూర్వకంగా కలిశారు.


**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427.

దిగువ శాఖల నుండి up to 31-03-2025 & All other 6 months tenure gold loans up to 30-06-2025 and EMI gold loans due up to 31.12.2025.Also those gold loans where interest is due and not paid up to 31.12.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై ఋణం తీసుకున్నవారందరికి ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 02.03.2026 ఉ . 10. 00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**Auction Date: 02.03.2026 - NALGONDA DISTRICT - DEVARAKONDA:** 1928000314, 1928000589, 1928000660, 1928000699, 192801294. **MALL:** 4213000670, 4213000785, 4213000864, 4213000886, 4213000965. **MIRYALAGUDA:** 0663000169, 0663000276, 0663000326, 0663000327, 0663001089, 0663001357, 0663001371, 0663001513, 0663001524, 0663001566, 0663001582, 0663001619, 0663001624, 0663001634, 0663001641, 0663001688, 0663001689, 0663001690, 0663002086, 0663002108, 066303758, 066303919, 066303979, 066304147, 066304276. **MIRYALAGUDA-SAGAR ROAD:** 3251000842, 3251000989, 3251000994, 3251001023, 3251001028, 3251001030, 3251001040, 3251001063, 3251001072, 3251001073, 3251001085, 3251001101, 3251001106, 3251001116, 3251001129, 3251001144, 3251001156, 3251001167, 3251001168, 3251001198, 3251001225, 3251001230, 3251001453, 3251001616. **NIDAMANNUR-NALGONDA:** 3787000766, 3787000859, 3787000924, 3787000939, 3787000949, 3787000954, 3787000963, 3787000977, 3787000994, 3787000999, 3787001003, 3787001022, 3787001033, 3787001050, 3787001063, 3787001064, 3787001067, 3787001069, 3787001081, 3787001099, 3787001109, 3787001117, 3787001128. **YELISHALA COLONY-NALGONDA:** 3809000534, 3809000535, 3809000545, 3809000593, 3809000603, 3809000631. **Auction Date: 02.03.2026 - SURYAPET DISTRICT - HUZURNAGAR:** 3515000289, 3515000498, 3515000553, 3515000566, 3515000582, 3515000792, 3515000801, 3515000812, 3515000835, 3515000881, 3515000887, 3515000911, 3515000916, 3515000917, 3515000941, 3515000951, 3515000964, 3515000968, 3515000983, 3515001075. **KODAD:** 0444000268, 0444000366, 0444000857, 0444000917, 0444001101, 0444001166, 0444001175, 0444001176, 0444001177, 0444001183, 0444001193, 0444001219, 0444001234, 0444001236, 0444001248, 0444001261, 0444001267, 0444001310, 0444001311, 0444001319, 0444001329, 0444001397, 0444001398, 0444001513, 0444001569, 0444001648, 0444001649. **SURYAPET:** 0517000668, 0517000696, 0517001076, 0517001215, 0517001241, 0517001255, 0517001316, 0517001339, 0517001431, 0517001537, 0517001666. **TIRUMALAGIRI:** 4194001547, 4194001550, 4194001551, 4194001555, 4194001565, 4194001610, 4194001634, 4194001655, 4194001671, 4194001733. **Auction Date: 02.03.2026 - YADADRI-BHUVANAGIRI DISTRICT - BHONGIR:** 1265000260, 1265000887, 1265000924, 1265000936, 1265000964, 126501316. **CHOUTUPPAL:** 1629000333, 1629000336, 1629000375, 1629000468, 1629000500, 1629000507, 1629000522, 1629000644. **MOTHKUR:** 4004000561, 4004000606, 4004000680, 4004000723, 4004000736, 4004000774, 4004000788. **POCHAMPALLY:** 4207000343, 4207000352, 4207000372, 4207000381.

**వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 13.03.2026 ఉ. 10.00 గం.లకు NALGONDA DISTRICT - MIRYALAGUDA-SAGAR ROAD:** FIRST FLOOR, LAXMINARASIMHA BULDING , 19-811/2, HANUMANPET, SAGAR ROAD, OPPOSITEKARUR VYSYA BANK , MIRYALAGUDA, TELANGANA , 508207, **SURYAPET DISTRICT - TIRUMALAGIRI:** First Floor,H.No 7-193.Sy.No 467,Padmareddy Complex,Tirumalagiri Panchayat,and Mandal,Tirumalagiri Post Suryapet District,Telangana state -508223, **YADADRI-BHUVANAGIRI DISTRICT - POCHAMPALLY:** FIRST FLOOR, No. 3-190, DOOR NO 3-190 LAXMAN NAGAR COLONY, POCHAMPALLY, OPPOSITE SBI, POCHAMPALLY VILLAGE AND MANDAL, DIST.YADADRI BHUVANAGIRI, TELANGANA, PIN-508284 .. **లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డ్ ,పాన్ కార్డుని చూపించాలి. వేలం పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి**

MUTHOOT FINCORP LTD


# బాజాప్తా చెబుతున్నా... హైదరాబాద్‌పై కాషాయ జెండా ఎగరేస్తాం

**మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తనకు పట్టలేని సంతోషం ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుమ్మక్కై ఎన్నో కుట్రలు చేసింది. ఓటుకు రూ.7 వేలు ఇచ్చాయి. చివరకు బీజేపీ అభ్యర్థులకు, నాయకులను ప్రలోభ పెట్టేదుకు అనేక కుట్రలు చేసింది. పాచిక పారలేదు. అయినా సీఎం రేవంత్ రెడ్డి, ఆయన బడే భాయ్ ఎంఐఎం ఓవైసీ బ్రదర్స్ ను పిలిచి రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా ప్రజలు నమ్మ లేదు. తెలంగాణలో తొలిసారి కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేసి రికార్డు సృష్టించాం."అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. "కరీంనగర్ తీర్పు స్పూర్తితో భాజాప్త చెబుతున్నా... హైదరాబాద్ పై కాషాయ జెండా ఎగరేయబోతున్నాం."అని చెప్పారు. "ఒవైసీ కళ్లల్లో ఆనందం చూసేందుకు రేవంత్ రెడ్డి జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేసి ఒక ముక్క ఒవైసీకి రాసిచ్చారు. అదే రేవంత్ రెడ్డి పాలిట మరణ శాసనం కాబోతోంది. హైదరాబాద్ తోపాటు సైబరాబాద్, మల్కాజ్ గిరి కార్పొరేషన్లపై కాషాయ జెండా ఎగరేయబోతున్నం. ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా? అని ఎదురు చూస్తున్నాం"అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావుసహా స్థానిక బీజేపీ నేతలతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలు కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేయడం చాలా గొప్ప విషయం. ఈ అద్భుత అవకాశాన్ని మాకు అందించి మోదీ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా. ఈ సంతోషం పట్టలేనిదన్నారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకుని కలిసికట్టుగా పనిచేశాం. జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు మార్గదర్శకత్వంలో మోదీ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాం అని అన్నారు. బండి సంజయ్ హిందుత్వమే మాట్లాడతారు. కరీంనగర్ కు నయాపైసా కూడా తేలేదంటూ పిచ్చి కూతలు కూసిన వాళ్లకు చెంప పెట్టు తీర్పు ఇచ్చారు. కర్రు కాల్చి వాతపెట్టారు. కరీంనగర్ ప్రజలను ఆదుకునేది, అభివృద్ధి చేసేది మోదీ ప్రభుత్వమేనని నమ్మి ఆదరించారు. 5 ఏళ్లలో కరీంనగర్ అభివృద్ధి ఏ విధంగా చేస్తామో చేతల్లో చూపిస్తాం అని అన్నారు.

# 700 పైగా స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపు

● ఇది కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనకు నిలువుటద్దం
● ప్రభుత్వం పట్ల రోజు రోజుకు పెరుగుతున్న ప్రజావ్యతిరేకత
● మాజీ మంత్రి, తన్నీరు హరీశ్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలు, దౌర్జన్యాలకు ఎదురొడ్డి మున్సిపల్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లుగా గెలిచి సత్తా చాటిన బీఆర్ఎస్ పార్టీ నాయకులందరికీ హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. 700 పైగా స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపు చిన్న విషయం ఏమీ కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అరాచక, అప్రజాస్వామిక విధానాలకు తగిన రీతిలో బుద్ధి చెబుతూ, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన గులాబీ నాయకులు, కష్టపడిన కార్యకర్తలు, సోషల్ మీడియా సైనికులందరికీ నా ప్రత్యేక అభినందనలు. ముఖ్యమంత్రి, మంత్రులు సహా యావత్ ప్రభుత్వ యంత్రాంగం ఒక్కటై కొట్లాడినా మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపును అడ్డుకోలేకపోయారు . అధికార దుర్వినియోగం, డబ్బు రాజకీయాలు, బెదిరింపులు అన్నింటినీ తట్టుకుని గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలనకు చెంపపెట్టు.
దాదాపు 700 పైగా వార్డుల్లో బీఆర్ఎస్ గెలుపు సాధించడం యాదృచ్ఛికం కాదు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వంపై రోజురోజుకూ పెరుగుతున్న ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శనం. పల్లె, పట్టణం తేడా లేకుండా రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి మందగించింది. ఎన్నికల హామీలు గాలిలో కలిసిపోయాయి. సంక్షేమ పథకాలు అటకెక్కాయి. అందువల్లనే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి ఓటు అనే కొరడాతో ప్రజలు బుద్ధి చెప్పారు. కాంగ్రెస్ ను గద్దె దించే శక్తి ఒక్క బీఆర్ఎస్ కు మాత్రమే ఉందని, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీనే అని మొన్న పంచాయితీ ఫలితాలు, నేడు మున్సిపల్ ఫలితాలు కుండబద్దలు కొట్టి చెప్పాయి. అధికార పక్షం దౌర్జన్యాలను ఎదుర్కొని, ప్రతిపక్షంలో ఉంటూ సాధించిన ఈ ఫలితాలు బిఆర్ఎస్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయి.

# తెలంగాణలో ఖాతా తెరిచిన జనసేన



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: ఏపీకే పరిమితమైందని భావించిన జనసేన పార్టీ తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఖాతా తెరిచింది. సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో జనసేన అభ్యర్థి ఘన విజయం సాధించారు. 14వ వార్డులో జనసేన తరఫున పోటీ చేసిన విజయలక్ష్మి ఆరూరి 60 ఓట్ల మెజారిటీతో విజయ కేతనం ఎగుర వేసింది. ఈ గెలుపుపై ఇప్పటికే పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి రియాక్ట్ అయ్యారు. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ వేదికగా మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. కాగా.. ఈ మున్సిపాలిటీలో మొత్తం 15 స్థానాలకు గానూ 9 వార్డుల్లో కాంగ్రెస్, 5 వార్డుల్లో బీఆర్ఎస్ గెలుపొందగా, ఒక వార్డును జనసేన దక్కించుకుంది. అయితే.. విజయ లక్ష్మీ గెలపుతో తెలంగాణలోని జనసేన కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. తెలంగాణలో ఇప్పటివరకు ప్రధాన పార్టీలు హోరాహోరీగా తలపడుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో కొత్త శక్తిగా ఎదగాలని చూస్తున్న జనసేనకు ఈ గెలుపు ప్రోత్సాహాన్ని ఇస్తోందని అభిమానులు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో గ్రామ, పట్టణ స్థాయిలో పార్టీ విస్తరణపై దృష్టి పెట్టే అవకాశాలు ఉంటాయా? అనే అంశాన్ని జనసేన పార్టీ నిర్ణయించాలి.


**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427.

దిగువ శాఖల నుండి up to 31-03-2025 & All other 6 months tenure gold loans up to 30-06-2025 and EMI gold loans due up to 31.12.2025.Also those gold loans where interest is due and not paid up to 31.12.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై ఋణం తీసుకున్నవారందరికి ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 04.03.2026 & 05.03.2026 ఉ . 10. 00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**Auction Date: 04.03.2026 - RANGAREDDY DISTRICT - BALAPUR CROSS ROAD:** 0796000538, 0796001079, 0796001092, 0796001147, 0796001170, 0796001182, 0796001194, 0796001205, 0796001451, 0796001574, 0796001686. **BN REDDY COLONY:** 0767001288, 0767002244, 0767002342, 0767002419, 0767002481, 0767002483, 0767002537, 0767002544, 0767002546, 0767002561, 0767002568, 0767002629. **CHEVELLA:** 1916001142, 1916001697, 1916001753, 1916001830, 1916001981, 1916002000, 1916002005, 1916002012, 1916002171. **CHINTALMET-HYDERABAD:** 3486002356, 3486002392, 3486002687, 3486002737, 3486002944, 3486003074, 3486003097, 3486003117, 3486003129, 3486003137, 3486003341. **GILLELAGUDA-GAYATHRI NAGAR X ROAD:** 3256001583, 3256001720, 3256002355, 3256002364, 3256002431, 3256002807. **IBRAHIMPATNAM:** 1908001552, 1908001553, 1908001578, 1908001673, 1908001674, 1908001675, 1908001690, 1908001790, 1908001824, 1908001933, 1908001951, 1908001971. **LBNAGAR HYDB:** 0731000191, 0731000346, 0731000714, 0731000759, 0731000785, 0731000871, 0731000874, 0731000878, 0731000879, 0731000881, 0731000890, 0731000945, 0731000952, 0731000994, 0731001202. **MANSOORABAD-HYDERABAD:** 3628003413, 3628003455, 3628003457, 3628003458, 3628003464, 3628003481, 3628003542, 3628003593, 3628003651, 3628003678, 3628003679, 3628003698, 3628003726, 3628003729, 3628003737, 3628003839, 3628003897, 3628003912, 3628004058, 3628004098. **MIYAPUR-MADHAVANAGAR COLONY:** 3259001714, 3259002105, 3259002167, 3259002171, 3259002235, 3259002264, 3259002297, 3259002356, 3259002440, 3259002456, 3259002468, 3259002489, 3259002529, 3259002537, 3259002545, 3259002553, 3259002556, 3259002574, 3259002586, 3259002587, 3259002614, 3259002755, 3259002780, 3259002833, 3259002866, 3259002922, 3259002998, 3259003064, 3259003065, 3259003071, 3259003108. **NARSINGI-RR NAGAR:** 3499000427, 3499000488, 3499000620, 3499001392, 3499001633, 3499001669, 3499001838, 3499002001, 3499002195, 3499002252, 3499002270, 3499002451, 3499002660, 3499002727, 3499002923, 3499002958. **SAROOR NAGAR-HUDA COLONY:** 3206000145, 3206000213, 3206000301, 3206000504, 3206000530, 3206000554, 3206000608, 3206000616, 3206000761. **SHAMSHABAD:** 1201000870, 1201000871, 1201000897, 1201001335, 1201001550, 1201001559, 1201001595, 1201001625, 1201001690. **SUN CITY-HYDERABAD:** 3341001120, 3341001129, 3341001496, 3341001498, 3341001509, 3341001518, 3341001639, 3341001651, 3341001680, 3341001727, 3341001781, 3341001783, 3341001848, 3341001892, 3341001893, 3341001896, 3341001917, 3341001951, 3341002109, 3341002609. **TURKAYAMJAL:** 4001003736. **Auction Date: 05.03.2026 - RANGAREDDY DISTRICT - ALLWYN COLONY-X ROAD:** 1738001193, 1738002586, 1738003645, 1738003712, 1738003749, 1738003771, 1738003794, 1738003926, 1738004006, 1738004396. **ATTAPUR:** 083400054, 0834001658, 0834001858, 0834001859, 0834001860, 0834001921, 0834001925, 0834001927, 0834001944, 0834001953, 0834002060, 0834002104, 0834002188, 0834002206, 0834002211, 0834002225, 0834002266, 0834002282, 0834002350, 0834002378, 0834002540, 0834002597, 0834002634, 0834002869, 0834003044, 0834003189. **CHANDA NAGAR HYDERABAD:** 0811001400, 0811002165, 0811002698, 0811002713, 0811002772, 0811002843, 0811002872, 0811002953, 0811002994, 0811002999, 0811003025, 0811003047, 0811003073, 0811003077, 0811003109, 0811003122, 0811003130, 0811003144, 0811003147, 0811003157, 0811003165, 0811003166, 0811003214, 0811003215, 0811003274, 0811003292, 0811003339, 0811003393, 0811003444, 0811003498, 0811003518, 0811003564, 0811003566, 0811003567, 0811003583, 0811003604, 0811003613, 0811003615, 0811003616, 0811003619, 0811003633, 0811003646, 0811003672, 0811003692, 0811003705, 0811003940, 0811004131, 0811004233, 0811004465, 0811004486, 0811004501. **HASTINAPURAM:** 4408000472. **HAYATHNAGAR:** 4349000317, 4349000530, 4349000556, 4349000639, 4349000673, 4349000730, 4349000778, 4349000780, 4349000809, 4349000867, 4349000885, 4349000985, 4349001093. **HYDERABAD-NEW MARUTHY NAGAR:** 3472003532, 3472003534, 3472003578, 3472003606, 3472003703, 3472003710, 3472004162. **HYDERABAD-SARASWATHI NAGAR:** 2712001377, 2712001492, 2712001493, 2712001509, 2712001536, 2712001669. **KARMANGHAT:** 1147001989, 1147002210, 1147002345, 1147002406, 1147002429, 1147002430, 1147002431. **KOTHAPET-NAGOLE ROAD:** 1805000871, 1805001244, 1805002236, 1805002542, 1805002570, 1805002721, 1805002916, 1805003012, 1805003036, 1805003037, 1805003093, 1805003192, 1805003207, 1805003260, 1805003344, 1805003353, 1805003758, F27524. **MADHAPUR:** 1778002812, 1778003126, 1778003192, 1778003242, 1778003259, 1778003403, 1778003441, 1778003492, 1778003646, 1778003730, 1778003762, 1778003825, 1778003832, 1778003838, 1778003980, 1778004002, 1778004007, 1778004009, 1778004010, 1778004042, 1778004052, 1778004490. **MANIKONDA:** 2719007984, 2719009487, 2719010274, 2719010303, 2719010329, 2719010428, 2719010470, 2719010527, 2719010624, 2719010690, 2719010865, 2719010930, 2719010934, 2719010957, 2719010963, 2719011011, 2719011018, 2719011111, 2719011154, 2719011155, 2719011158, 2719011206, 2719011228, 2719011322, 2719011336, 2719011372, 2719011510, 2719011709, 2719011732, 2719011774, 2719012327, 2719012489, 2719012499, 2719012666. **NAGOLE:** 0774001836, 0774001953, 0774002079, 0774002306, 0774002403, 0774002405, 0774002440, 0774002455, 0774002459, 0774002482, 0774002483, 0774002528, 077400280. **SHADNAGAR:** 2354000808, 2354000912, 2354001056, 2354001057, 2354001062, 2354001070, 2354001092, 2354001113, 2354001171, 2354001180, 2354001181, 2354001182, 2354001184, 2354001203, 2354001204, 2354001207, 2354001378, 2354001382. **SHIVAGANGA COLONY-LB NAGAR:** 2943001056, 2943001209, 2943001479, 2943001616, 2943001645, 2943001674, 2943001677, 2943001688, 2943001715, 2943001742, 2943001752, 2943001812, 2943001847, 2943001869, 2943002103, 2943002209. **THUKKUGUDA:** 4353000150, 4353000210, 4353000234, 4353000491, 4353000527, 4353000569. **VANASTALIPURAM:** 1187002454, 1187002514, 1187002542, 1187002868, 1187002924, 1187002936, 1187003024, 1187003043, 1187003058, 1187003109, 1187003116, 1187003127, 1187003469, VNTP#540-MG. **VANASTALIPURAM-PRASHANTI NAGAR:** 2711000613, 2711000852, 2711000882, 2711001156, 2711001256, 2711001257, 2711001259, 2711001260, 2711001275, 2711001320, 2711001354, 2711001396, 2711001424, 2711001701.

**వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 14.03.2026 & 16.03.2026 ఉ. 10.00 గం.లకు RANGAREDDY DISTRICT - SHIVAGANGA COLONY-LB NAGAR:** FIRST FLOOR, NO NAME , 3-11-413/2, FIREST FLOOR,SHIVAGANGA COLONY, SIRIS ROAD, ABOVEKARNATAKA BANK , LB NAGAR,HYDERABAD, TELANGANA , 500074 .. **లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డ్ ,పాన్ కార్డుని చూపించాలి. వేలం పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి**

MUTHOOT FINCORP LTD



AZAD
AZAD ENGINEERING LIMITED



**STATEMENT OF UNAUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED 31ST DECEMBER, 2025**

₹ In Millions except for EPS/DPS

| Particulars | Standalone | | | | | Consolidated | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | Quarter Ended | | | Nine Months Ended | Year Ended | Quarter Ended | | | Nine Months Ended | Year Ended |
| | 31-Dec-2025 | 30-Sep-2025 | 31-Dec-2024 | 31-Dec-2025 | 31-Mar-2025 | 31-Dec-2025 | 30-Sep-2025 | 31-Dec-2024 | 31-Dec-2025 | 31-Mar-2025 |
| | Unaudited | Unaudited | Unaudited | Unaudited | Audited | Unaudited | Unaudited | Unaudited | Unaudited | Audited |
| Total Income | 1644.26 | 1553.90 | 1240.47 | 4634.76 | 4644.77 | 1668.56 | 1578.71 | 1255.57 | 4705.09 | 4679.45 |
| Net Profit/(Loss) for the period before tax | 471.02 | 468.14 | 349.28 | 1363.45 | 1260.17 | 477.76 | 464.28 | 340.41 | 1360.71 | 1240.26 |
| Net Profit/(Loss) for the period after tax | 340.43 | 329.95 | 242.91 | 970.32 | 885.25 | 347.17 | 326.09 | 237.20 | 967.58 | 865.34 |
| Total Comprehensive Income for the period | 335.30 | 332.79 | 242.79 | 966.00 | 884.31 | 342.34 | 328.93 | 237.08 | 963.56 | 864.40 |
| Equity Share Capital | 129.16 | 129.16 | 118.23 | 129.16 | 129.16 | 129.16 | 129.16 | 118.23 | 129.16 | 129.16 |
| Earnings Per Share -Basic (Face value of Rs.2/- each) (not Annualised) | 5.27 | 5.11 | 4.11 | 15.02 | 14.87 | 5.34 | 5.05 | 4.05 | 15.00 | 14.66 |
| Earnings Per Share -Diluted (Face value of Rs.2/- each) (not Annualised) | 5.27 | 5.11 | 4.11 | 15.02 | 14.87 | 5.34 | 5.05 | 4.05 | 15.00 | 14.66 |

**Note:**
1. The Unaudited Standalone and Consolidated Financial Results were reviewed and recommended by the Audit Committee and approved by the Board of Directors at their meetings that were both held on Friday, the 13th of February, 2026.
2. The Financial Results as stated above are an extract of the detailed format of Quarterly Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI(Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial Results is available on the websites of the Stock Exchanges (www.bseindia.com and www.nseindia.com) and on the website of the Company (www.azad.in). The same can also be accessed by scanning the QR Code provided below.

**Place:** Hyderabad
**Date:** 13-Feb-2026

For and on behalf of Directors
**Azad Engineering Limited**
Sd/-
**Vishnu Malpani**
Whole-time Director
DIN: 10307319

**Registered Office:** 90/C, 90/D, Phase 1 I.D.A, Jeedimetla, Hyderabad, Telangana, India, 500055
**Phone:** 040-23097007 | **Email:** info@azad.in | **Website:** www.azad.in | **CIN No:** L74210TG1983PLC004132

Adfactors 840/26

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## టిష్యూ టిష్యూ టిష్యూ

పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల పార్లమెంటులో అమెరికాను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ స్థాయిలో పెద్ద చర్చకు దారితీశాయి. అమెరికా తమను అవసరానికి వాడుకుని, ఆ తర్వాత టిష్యూ పేపర్ ( టాయిలెట్ పేపర్) లాగా విసిరేసిందని ఆయన అత్యంత ఘాటుగా విమర్శించారు. గడిచిన దశాబ్దాలుగా అమెరికా ప్రయోజనాల కోసం పాకిస్తాన్ తన సొంత భూమిని, సైన్యాన్ని పణంగా పెట్టిందని, ముఖ్యంగా ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా జరిపిన యుద్ధాల్లో భాగస్వామిగా మారి పాకిస్తాన్ కోలుకోలేని నష్టాన్ని మూటగట్టుకుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జియా–ఉల్–హక్ మరియు పర్వేజ్ ముషారఫ్ వంటి నియంతలు అమెరికా మెప్పు కోసం, వారి మద్దతు కోసం దేశాన్ని అన్యాయమైన యుద్ధాల్లోకి నెట్టారని, దాని ఫలితమే నేడు పాకిస్తాన్‌లో పెరుగుతున్న ఉగ్రవాదం మరియు ఆర్థిక సంక్షోభం అని ఆయన ఒప్పుకున్నారు. అమెరికా తన పని ముగియగానే పాకిస్తాన్‌ను గాలికొదిలేసిందని, కనీసం కృతజ్ఞత కూడా చూపలేదని ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య ఉన్న తీవ్ర అసహనాన్ని సూచిస్తున్నాయి.

ముఖ్యంగా 2025 జనవరిలో డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అమెరికా–పాకిస్తాన్ సంబంధాల్లో పెను మార్పులు వచ్చాయి. ట్రంప్ తన విదేశాంగ విధానంలో అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ, పాకిస్తాన్‌ను కేవలం ఒక లావాదేవీల భాగస్వామిగా మాత్రమే చూస్తున్నారు. మొదట్లో షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం మరియు పాక్ సైన్యాధిపతి ఆసిమ్ మునీర్ ట్రంప్‌ను ప్రసన్నం చేసుకోవడానికి ప్రయత్నించారు. అమెరికాకు బలోచిస్తాన్‌లోని ఖనిజ సంపదను మరియు చమురు నిల్వల అన్వేషణకు అనుమతులు ఇవ్వడం, ట్రంప్‌ను నోబెల్ శాంతి బహుమతికి ప్రతిపాదించడం వంటి చర్యలు చేపట్టారు. దీనివల్ల కొంతకాలం సంబంధాలు మెరుగుపడినట్లు అనిపించినా, ట్రంప్ తన పాత శైలిలోనే పాకిస్తాన్ నుండి డూ మోర్ (ఇంకా ఎక్కువ చేయాలి) అని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా ఉగ్రవాద నియంత్రణ మరియు చైనాకు దూరంగా ఉండాలనే షరతులు పాకిస్తాన్‌కు మింగుడుపడటం లేదు. అమెరికా ఇచ్చే ఆర్థిక సాయం తగ్గడం, మరోవైపు పాకిస్తాన్ లోపల ఉగ్రవాద దాడులు పెరగడం వల్ల పాక్ నాయకత్వంలో తీవ్ర అసహనం నెలకొంది.

ఈ పరిణామాలు భారత్‌పై కూడా గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. ట్రంప్ హయాంలో అమెరికా పాకిస్తాన్‌పై ఒత్తిడి పెంచడం భారత్‌కు వ్యూహాత్మకంగా కలిసివచ్చే అంశం. అయితే, 2025 మే నెలలో భారత్–పాక్ మధ్య జరిగిన చిన్నపాటి సరిహద్దు ఉద్రిక్తతల సమయంలో (ఆపరేషన్ సిందూర్), ట్రంప్ తాను మధ్యవర్తిత్వం వహించానని చెప్పుకోవడం భారత్‌కు నచ్చలేదు. కాశ్మీర్ అంశం ద్వైపాక్షికమని భారత్ వాదిస్తుంటే, ట్రంప్ మాత్రం తాను జోక్యం చేసుకుని అణు యుద్ధాన్ని ఆపానని పదేపదే ప్రకటిస్తున్నారు. ఒకవైపు పాకిస్తాన్‌ను తిడుతూనే, మరోవైపు పాక్ సైన్యాధిపతిని వైట్ హౌస్‌కు ఆహ్వానించడం వంటి ట్రంప్ ద్వంద్వ విధానాలు భారత్‌ను అప్రమత్తం చేస్తున్నాయి. పాకిస్తాన్ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి అమెరికాపై నిందలు వేస్తూనే, మరోవైపు ఉగ్రవాద దాడుల వెనుక భారత్ హస్తం ఉందని ఆధారాలు లేకుండా ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో, అమెరికా తన ప్రయోజనాల కోసం పాకిస్తాన్‌ను ఎంతవరకు వాడుకుంటుందో, భారత్‌తో తన వ్యూహాత్మక బంధాన్ని ఎలా కాపాడుకుంటుందో చూడటం ఇప్పుడు అత్యంత కీలకంగా మారింది.

నేటి ప్రపంచ రాజకీయాల్లో పాకిస్తాన్ ఏకాకిగా మారుతున్న తరుణంలో, అమెరికాపై ఈ స్థాయిలో విమర్శలు చేయడం ఆ దేశ దౌత్యపరమైన బలహీనతను ప్రతిబింబిస్తోంది. అమెరికా ఎప్పుడూ తన జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తుందని, పాకిస్తాన్ వంటి దేశాలు కేవలం పావులేనని ఆ దేశ రక్షణ మంత్రి మాటలు స్పష్టం చేస్తున్నాయి. ఈ విమర్శల తర్వాత అమెరికా స్పందన ఎలా ఉంటుంది మరియు ఇది దక్షిణ ఆసియా శాంతిభద్రతలపై ఎలాంటి ప్రభావం చూపుతుందనేది ఆసక్తికరంగా మారింది.

పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన ఈ వ్యాఖ్యలు కేవలం ఒక భావోద్వేగ ప్రకటన మాత్రమే కాదు, అవి ఆ దేశం అనుభవిస్తున్న దౌత్యపరమైన ఒంటరితనానికి నిదర్శనం. ముఖ్యంగా 2025 మే నెలలో భారత్ మరియు పాకిస్తాన్ మధ్య జరిగిన ఆపరేషన్ సిందూర్ సైనిక ఘర్షణ తర్వాత పరిస్థితులు వేగంగా మారిపోయాయి. ఆ సమయంలో ఇరు దేశాల మధ్య దాదాపు పది యుద్ధ విమానాలు కూలిపోయాయని, తాను జోక్యం చేసుకోకపోతే అది అణు యుద్ధానికి దారితీసేదని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు పదేపదే చెప్పుకుంటున్నారు. ట్రంప్ తన వ్యాపార ధోరణికి తగినట్టుగానే, యుద్ధాన్ని ఆపడానికి ఇరు దేశాలపై భారీ వాణిజ్య సుంకాలు విధిస్తానని బెదిరించారు. దీనివల్ల పాకిస్తాన్ తన ఆర్థిక ప్రయోజనాల కోసం అమెరికా మాట వినక తప్పలేదు. అయితే, అమెరికా తన అవసరానికి తగ్గట్టుగా భారత్‌పై 25 శాతం సుంకాలు విధిస్తూనే, పాకిస్తాన్‌కు మాత్రం కొంత ఊరటనిస్తూ సుంకాలను 19 శాతానికి తగ్గించింది. ఈ చర్య పాకిస్తాన్‌ను తమ వైపు తిప్పుకోవడానికి ట్రంప్ వేసిన ఎత్తుగడగా విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికాతో సంబంధాలు మెరుగుపడుతున్నాయని పాకిస్తాన్ సంబరపడుతున్న తరుణంలోనే, ఇస్లామాబాద్‌లోని షియా మసీదుపై జరిగిన భయంకరమైన ఆత్మాహుతి దాడి ఆ దేశాన్ని కుదిపేసింది. ఈ దాడిలో 31 మంది మరణించగా, దీనిపై పార్లమెంటులో జరిగిన చర్చలో ఖవాజా ఆసిఫ్ అసహనం వ్యక్తం చేశారు. గతంలో అమెరికా కోసం అఫ్ఘానిస్తాన్‌లో చేసిన యుద్ధాల వల్లే నేడు పాకిస్తాన్‌లో ఉగ్రవాదం పెచ్చరిల్లిందని ఆయన వాదించారు. అమెరికా తన ప్రయోజనాల కోసం ముజాహిదీన్‌లను, తాలిబన్లను ప్రోత్సహించిందని, తీరా పని ముగిశాక ఆ ఉగ్రవాద భూతాన్ని పాకిస్తాన్ నెత్తిన వేసి వెళ్లిపోయిందని ఆయన ఆరోపించారు. పాక్ గడ్డపై జరుగుతున్న రక్తపాతానికి అమెరికా విధానాలే కారణమని, మనం వారిని నమ్మి మోసపోయామని ఆయన చేసిన వ్యాఖ్యలు పాక్ ప్రజల్లో ఉన్న అమెరికా వ్యతిరేకతను ప్రతిబింబిస్తున్నాయి.

భారతదేశానికి సంబంధించి ఈ పరిణామాలు మిశ్రమ సంకేతాలను ఇస్తున్నాయి. ఒకవైపు అమెరికా పాకిస్తాన్‌తో ఖనిజ సంపద మరియు భద్రతా పరమైన ఒప్పందాలు చేసుకుంటూ దగ్గరవుతుండటం భారత్‌కు ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు, ట్రంప్ తాను భారత్–పాక్ మధ్య మధ్యవర్తిత్వం వహించానని, తన వల్లే యుద్ధం ఆగిందని చెప్పుకోవడం భారత్ దౌత్య విధానానికి (కాశ్మీర్ ద్వైపాక్షిక అంశం అనే వాదనకు) విరుద్ధంగా ఉంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై ట్రంప్ ఆగ్రహంగా ఉండటం, అదే సమయంలో పాకిస్తాన్‌ను తన దారికి తెచ్చుకోవడానికి రాయితీలు ఇవ్వడం దక్షిణాసియాలో సమీకరణాలను మారుస్తోంది. అమెరికా తన స్వార్థం కోసం ఎప్పుడైనా ఎవరినైనా వాడుకుంటుందని పాక్ మంత్రి చేసిన హెచ్చరిక, పరోక్షంగా భారత్ వంటి మిత్రదేశాలకు కూడా ఒక గుణపాఠంగా నిలుస్తోంది. మొత్తంమీద, అమెరికా–పాక్ సంబంధాలు ఇప్పుడు ఒక అనిశ్చిత స్థితిలో ఉన్నాయి; అది అవసరానికి పెనవేసుకున్న బంధమే తప్ప, నమ్మకంతో కూడినది కాదని స్పష్టమవుతోంది.

భారతదేశం విషయానికి వస్తే, అమెరికా–పాక్ మధ్య నెలకొన్న ఈ ఉద్రిక్తతలు మరియు అపనమ్మకం ఒక రకంగా సానుకూల అంశమే. అయితే, అమెరికా తన ప్రయోజనాల కోసం పాకిస్తాన్ సైన్యానికి తిరిగి మద్దతు ఇవ్వడం ప్రారంభించినా లేదా ఆర్థికంగా ఆదుకున్నా, అది భారత్‌కు ముప్పుగా మారే అవకాశం ఉంది. ఎందుకంటే పాకిస్తాన్ పొందే ప్రతి ఆర్థిక సహాయం లేదా సైనిక బలం పరోక్షంగా భారత్‌కు వ్యతిరేకంగా, ముఖ్యంగా కాశ్మీర్ సరిహద్దుల్లో ఉగ్రవాద కార్యకలాపాలకు మళ్లించబడుతుందనేది జగమెరిగిన సత్యం. ప్రస్తుతం ట్రంప్ ప్రభుత్వం భారత్‌తో వాణిజ్య పరమైన విభేదాలు కలిగి ఉండటం, అదే సమయంలో పాకిస్తాన్‌తో బేరసారాలు సాగించడం వల్ల దక్షిణాసియాలో ఒక రకమైన అస్థిరత ఏర్పడింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో భారత్ తన సొంత ప్రయోజనాలను కాపాడుకుంటూనే, రష్యా మరియు అమెరికాతో సంబంధాలను ఎలా సమన్వయం చేసుకుంటుందనేది ముఖ్యం.

మొత్తం మీద  చెప్పాలంటే, పాకిస్తాన్ మంత్రి చేసిన టిష్యూ పేపర్ వ్యాఖ్యలు అమెరికా విదేశాంగ విధానంలోని కఠిన వాస్తవాలను ఎత్తిచూపుతున్నాయి. అమెరికాకు శాశ్వత మిత్రులు లేదా శత్రువులు ఉండరని, కేవలం శాశ్వత ప్రయోజనాలు మాత్రమే ఉంటాయని ఈ ఘటన మరోసారి నిరూపించింది. పాకిస్తాన్ తన భూభాగంపై ఉగ్రవాద స్థావరాలను నిర్మూలించకుండా, తన అంతర్గత సమస్యలకు బాహ్య శక్తులను నిందించడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. రాబోయే రోజుల్లో ట్రంప్ ప్రభుత్వం పాకిస్తాన్‌ను మరింతగా తన దారికి తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తుందా లేక పూర్తిగా విస్మరిస్తుందా అనే దానిపైనే ఆసియా ఖండంలోని భౌగోళిక రాజకీయాలు ఆధారపడి ఉంటాయి. భారత్ మాత్రం అత్యంత అప్రమత్తంగా ఉంటూ, ఈ మారుతున్న సమీకరణాలను తన అభివృద్ధికి మరియు భద్రతకు అనుగుణంగా మార్చుకోవాల్సి ఉంటుంది.

# చారిత్రక బంధమా? వ్యూహాత్మక భాగస్వామ్యమా? భారత్ ఎటువైపు?

- గగనతల రక్షణను పటిష్టం చేసే దిశగా 114 రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు
- దేశీయ తయారీ రంగానికి మరియు ఉపాధి కల్పనకు ఎంతో మేలు
- రాష్యా వ్యవహారంతో న విడిభాగాల సరఫరాలో తీవ్ర జాప్యం తో అనిశ్చితి
- భారత్ రక్షణ అవసరాల కోసం నమ్మకమైన భాగస్వామిగా అమెరికా
- యుద్ధ పరికరాల తయారీలో తన కాళ్ల మీద తాను నిలబడే స్థాయికి చేరుకున్న వైనం



తేజస్విని
హైదరాబాద్

భారతదేశం తన గగనతల రక్షణను పటిష్టం చేసే దిశగా 114 రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలుకు ఫిబ్రవరి 12, 2026న రక్షణ కొనుగోలు మండలి ద్వారా ఆమోదం తెలిపింది. దాదాపు 3.25 లక్షల కోట్ల రూపాయల వ్యయంతో జరగనున్న ఈ ఒప్పందం భారత వైమానిక దళం ఎదుర్కొంటున్న విమానాల కొరతను తీర్చడమే కాకుండా, శత్రువులకు గట్టి హెచ్చరికగా నిలుస్తుంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు భారత్‌లో పర్యటించనున్న తరుణంలో ఈ ప్రకటన రావడం గమనార్హం. ఈ భారీ ఒప్పందంలో 18 విమానాలను మాత్రమే ఫ్రాన్స్ నేరుగా మనకు అందిస్తుంది, మిగిలిన 96 విమానాలను భారతదేశంలోనే అసెంబుల్ చేయాలని నిర్ణయించారు. ఇది దేశీయ తయారీ రంగానికి మరియు ఉపాధి కల్పనకు ఎంతో మేలు చేస్తుంది. ఈ నిర్ణయం ద్వారా రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా, సరిహద్దుల్లో చైనా మరియు పాకిస్తాన్‌ల సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి మన సైన్యానికి అత్యాధునిక సాంకేతికత అందుబాటులోకి వస్తుంది.

**రష్యా నుంచి అమెరికా వైపు భారత్ వ్యూహాత్మక అడుగు:** భారతదేశం స్వతంత్రం వచ్చిన నాటి నుండి రష్యాతో అత్యంత బలమైన రక్షణ బంధాన్ని కలిగి ఉంది. మన దేశానికి అవసరమైన యుద్ధ విమానాలు, ట్యాంకులు, క్షిపణి వ్యవస్థలలో అత్యధిక భాగం రష్యా నుండే సరఫరా అయ్యేవి. రష్యా మనకు కేవలం ఆయుధాలను అమ్మడమే కాకుండా, క్లిష్ట సమయాల్లో దౌత్యపరమైన మద్దతును కూడా అందిస్తూ వచ్చింది. అయితే, ప్రస్తుత ప్రపంచ రాజకీయ పరిస్థితులు ఈ పాత బంధాన్ని పునరాలోచించుకునేలా చేస్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధం సుదీర్ఘ కాలం కొనసాగడం వల్ల రష్యా తన సొంత అవసరాలకే ప్రాధాన్యత ఇస్తోంది, దీనివల్ల భారత్‌కు అందాల్సిన విడిభాగాల సరఫరాలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఈ అనిశ్చితి వల్ల మన సైనిక సన్నద్ధత దెబ్బతిన కూడదనే ఉద్దేశంతో భారత్ ఇప్పుడు ఇతర దేశాల వైపు చూస్తోంది. ప్రస్తుతం భారత్ తన రక్షణ అవసరాల కోసం అమెరికాను ఒక నమ్మకమైన భాగస్వామిగా పరిగణిస్తోంది. ఇప్పటికే మనం అమెరికా నుండి అత్యంత శక్తివంతమైన అపాచీ హెలికాప్టర్లు, చినూక్ రవాణా హెలికాప్టర్లు, పీ–8ఐ నిఘా విమానాలను కొనుగోలు చేశాము. ఈ అత్యాధునిక సాంకేతికత మన సైన్యానికి ప్రపంచస్థాయి సామర్థ్యాన్ని కల్పిస్తోంది. రష్యాపై విధించిన అంతర్జాతీయ ఆంక్షల వల్ల ఆ దేశంతో ఆర్థిక లావాదేవీలు జరపడం భారత్‌కు కష్టతరంగా మారింది. అమెరికా తన ఆయుధాలను విక్రయించడమే కాకుండా, కీలకమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకోవడానికి అంగీకరించడం భారత్‌కు సానుకూల అంశం. ఈ క్రమంలోనే అమెరికా తన అత్యంత శక్తివంతమైన ఎఫ్–35 యుద్ధ విమానాలను కూడా భారత్‌కు అందించేందుకు ఆసక్తి చూపుతోంది.

**ట్రంప్ నిబంధనలు –దౌత్యపరమైన ఒత్తిడి:** డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, భారత్ విదేశాంగ విధానంలో మరిన్ని మార్పులు చోటుచేసుకున్నాయి. రష్యా నుండి చమురు మరియు ఆయుధాలను కొనుగోలు చేసే దేశాలపై కఠినమైన ఆర్థిక ఆంక్షలు విధిస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఈ ఒత్తిడి కారణంగా రష్యాతో వ్యాపార సంబంధాలను తగ్గించుకోవాల్సిన పరిస్థితి భారత్‌కు ఏర్పడింది. అమెరికాతో వాణిజ్య సంబంధాలను దెబ్బతీసుకోకుండా ఉండటానికి భారత్ రక్షణ ఒప్పందాలను ఒక సాధనంగా వాడుకుంటోంది. రష్యాకు బదులుగా అమెరికా నుండి భారీ స్థాయిలో ఆయుధాలను కొనుగోలు చేయడం ద్వారా, ట్రంప్ ప్రభుత్వంతో సత్సంబంధాలను కొనసాగించాలని భారత్ భావిస్తోంది. ఈ వ్యూహం వల్ల అటు అమెరికాను ప్రసన్నం చేసుకోవడం, ఇటు రక్షణ రంగాన్ని ఆధునీకరించడం వంటి రెండు ప్రయోజనాలు నెరవేరుతున్నాయి.

**భారత దౌత్య బలం –స్వయం సమృద్ధి:** రష్యాపై ఉన్న అతినిర్భరతను తగ్గించుకోవడం వల్ల అంతర్జాతీయ వేదికపై భారత్ తన స్వతంత్ర హోదాను చాటుకుంటోంది. ఒకే దేశంపై ఆధారపడకుండా విభిన్న దేశాల నుండి ఆయుధాలను సేకరించడం వల్ల మన బేరసారాల శక్తి పెరుగుతోంది. ఫ్రాన్స్ నుండి రాఫెల్, అమెరికా నుండి నిఘా విమానాలు తీసుకోవడం ద్వారా భారత్ సమతుల్యతను పాటిస్తోంది. ఈ మార్పు కేవలం కొనుగోళ్లకు మాత్రమే పరిమితం కాకుండా, స్వదేశీ తయారీకి కూడా బాటలు వేస్తోంది. అమెరికా సంస్థలు భారత్‌లో తమ కార్యాలయాలను ఏర్పాటు చేసి, ఇక్కడి సంస్థలతో కలిసి ఆయుధాలను తయారు చేయడానికి ముందుకు వస్తున్నాయి. దీనివల్ల భవిష్యత్తులో భారత్ ఆయుధాల కోసం ఏ దేశం ముందు చేయి చాచకుండా, తన కాళ్ల మీద తాను నిలబడే స్థాయికి చేరుకుంటుంది.

**దక్షిణాసియాలో అమెరికా వ్యూహాత్మక విస్తరణ:** దక్షిణాసియా ప్రాంతంలో దశాబ్దాలుగా రష్యా, చైనాల ఆధిపత్యం కొనసాగుతూ వచ్చింది. అయితే ఇటీవలి కాలంలో ఈ పరిస్థితి వేగంగా మారుతోంది, అమెరికా తన అత్యాధునిక ఆయుధ సంపదతో ఈ ప్రాంతంలో బలమైన శక్తిగా ఎదుగుతోంది. కేవలం భారతదేశమే కాకుండా, ఈ ప్రాంతంలోని ఇతర చిన్న దేశాలు కూడా ఇప్పుడు తమ రక్షణ అవసరాల కోసం వాషింగ్టన్ వైపు మొగ్గు చూపుతున్నాయి. అమెరికా తన విదేశాంగ విధానంలో భాగంగా దక్షిణాసియా దేశాలకు భారీ ఆఫర్లను ప్రకటిస్తోంది. అత్యాధునిక సాంకేతికతతో కూడిన యుద్ధ విమానాలు, క్షిపణి వ్యవస్థలను సరఫరా చేయడం ద్వారా ఈ దేశాలతో దీర్ఘకాలిక రక్షణ సంబంధాలను ఏర్పరచుకోవాలని అమెరికా భావిస్తోంది. ఈ వ్యూహాత్మక మార్పు వల్ల ఈ ప్రాంతంలో పాత మిత్రదేశాల ప్రభావం తగ్గి, అమెరికా ఒక ప్రధాన రక్షణ భాగస్వామిగా అవతరిస్తోంది.

**బంగ్లాదేశ్ రక్షణ రంగంలో నూతన ఒరవడి:** బంగ్లాదేశ్ తన సైనిక వ్యవస్థను ఆధునీకరించే క్రమంలో ఇప్పుడు చైనాకు బదులుగా అమెరికాను ఎంచుకుంటోంది. ముఖ్యంగా సూపర్ హార్నెట్ యుద్ధ విమానాలు, అపాచీ హెలికాప్టర్ల కొనుగోలు కోసం అమెరికా ప్రభుత్వం బంగ్లాదేశ్‌కు ఆకర్షణీయమైన ప్రతిపాదనలు చేసింది. గతంలో చైనా నిర్మిత ఆయుధాలపై ఆధారపడిన బంగ్లాదేశ్, ఇప్పుడు నాణ్యత మరియు సామర్థ్యం దృష్ట్యా అమెరికా సాంకేతికతకే ప్రాధాన్యత ఇస్తోంది. ఈ రక్షణ ఒప్పందాలు బంగ్లాదేశ్ సైనిక బలాన్ని పెంచడమే కాకుండా, ఆ దేశంపై అమెరికా దౌత్యపరమైన పట్టును పెంచుతున్నాయి. సముద్ర తీర భద్రత, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో సహకారం పేరుతో అమెరికా అక్కడ తన ఉనికిని చాటుకుంటోంది. బంగ్లాదేశ్‌లో మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా అమెరికా తన వ్యూహాలను అమలు చేస్తూ, ఆ దేశాన్ని తన పక్షాన నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తోంది.

**చైనా ప్రాబల్యానికి గట్టి అడ్డుకట్ట:** దక్షిణాసియాలో చైనా తన బెల్ట్ అండ్ రోడ్ వంటి ప్రాజెక్టుల ద్వారా దేశాలను తన అప్పుల ఊబిలోకి నెడుతుందనే ఆందోళన పెరిగింది. దీనిని అదుపు చేయడానికి అమెరికా తన ఆయుధ విక్రయాలను ఒక సాధనంగా వాడుకుంటోంది. చైనా తయారు చేసే ఆయుధాల కంటే అమెరికా ఆయుధాలు అత్యంత ఖచ్చితత్వాన్ని, మన్నికను కలిగి ఉండటంతో ప్రాంతీయ దేశాలు అమెరికా వైపు ఆకర్షించబడుతున్నాయి. ముఖ్యంగా హిందూ మహాసముద్ర ప్రాంతంలో చైనా నావికాదళ కదలికలను పసిగట్టడానికి అమెరికా సరఫరా చేసే క్షిపణి వ్యవస్థలు, నిఘా పరికరాలు ఈ దేశాలకు ఎంతో కీలకంగా మారాయి. చైనా ఆధిపత్యాన్ని సహించని దేశాలకు అమెరికా వెన్నుదన్నుగా నిలుస్తూ, ఈ ప్రాంతంలో ఒక రకమైన సమతుల్యతను తీసుకురావడానికి కృషి చేస్తోంది. దీనివల్ల చైనా దశాబ్దాలుగా నిర్మించుకున్న రక్షణ వ్యాపారం ఇప్పుడు సవాలును ఎదుర్కొంటోంది.

**సాంకేతికత – భవిష్యత్తు సవాళ్లు:** దక్షిణాసియా దేశాలు చైనా, రష్యా ఆయుధాలను వదిలి అమెరికా సాంకేతికతను ఎంచుకోవడానికి ప్రధాన కారణం వాటి పనితీరు. అమెరికా ఆయుధాలు యుద్ధ రంగంలో నిరూపితమైన సామర్థ్యాన్ని కలిగి ఉండటమే కాకుండా, శిక్షణ మరియు నిర్వహణలో అమెరికా అందించే సహకారం ఆయా దేశాలకు నమ్మకాన్ని కలిగిస్తోంది. డిజిటల్ యుగంలో అత్యాధునిక రాడార్ వ్యవస్థలు, సైబర్ రక్షణ వ్యవస్థల కోసం కూడా ఈ దేశాలు అమెరికాపైనే ఆధారపడుతున్నాయి. అయితే, అమె రికా ఆయుధాలను స్వీకరించడం వల్ల ఆయా దేశాల రక్షణ రహస్యాలు అమెరికాకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందనే చర్చ కూడా సాగు తోంది. అయినప్పటికీ, ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితుల్లో చైనా బెదిరింపుల కంటే అమెరికా భాగస్వామ్యమే మేలని ఈ దేశాలు భావిస్తున్నాయి. రాబోయే పదేళ్లలో దక్షిణాసియాలో రష్యా, చైనాల ఆయుధాల వాటా గణనీయంగా తగ్గి, అమెరికా అగ్రగామిగా నిలిచే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**భౌగోళిక రాజకీయాల్లో వ్యూహాత్మక మార్పులు:** భారత్, బంగ్లాదేశ్ వంటి దక్షిణాసియా దేశాలు అమెరికా ఆయుధాలను పెద్ద ఎత్తున స్వీకరించడం వల్ల ఈ ప్రాంతంలో భౌగోళిక రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోతున్నాయి. అమెరికా తన ఆయుధాలను విక్రయించడం ద్వారా కేవలం వ్యాపార ప్రయోజనాలనే కాకుండా, ఆయా దేశాల విదేశాంగ విధానాలపై కూడా తన పట్టును పెంచుకుంటోంది. రక్షణ ఒప్పందాల ద్వారా ఆయా దేశాలు అమెరికా వ్యూహాత్మక వలయంలోకి చేరుతున్నాయి. ఈ మార్పు వల్ల దక్షిణాసియాలో ఒక కొత్త శక్తి సమతుల్యత ఏర్పడుతోంది. గతంలో రష్యా లేదా చైనా వైపు మొగ్గు చూపిన దేశాలు ఇప్పుడు అమెరికా రక్షణ కవచం వైపు చూస్తున్నాయి. ఇది అంతర్జాతీయ వేదికపై అమెరికా తన ఆధిపత్యాన్ని తిరిగి చాటుకోవడానికి, ప్రత్యర్థి దేశాల ప్రభావాన్ని తగ్గించడానికి ఒక శక్తివంతమైన మార్గంగా ఉపయోగపడుతోంది.

**సరిహద్దు భద్రత –శాంతి పరిరక్షణ:** భారత్ తన స్వంత అవసరాలకు అనుగుణంగా అమెరికా, ఫ్రాన్స్‌లతో జరుపుతున్న ఈ భారీ రక్షణ ఒప్పందాలు సరిహద్దుల్లో శాంతిని కాపాడటానికి ఎంతో సహాయపడతాయి. ముఖ్యంగా 114 రాఫెల్ విమానాల వంటి శక్తివంతమైన ఆయుధాలు మన సైన్యానికి శత్రువులపై పైచేయిని అందిస్తాయి. ఆధునిక ఆయుధ సంపద కలిగి ఉండటం వల్ల పొరుగు దేశాల దురాక్రమణ చర్యలను సమర్థవంతంగా అడ్డుకోవచ్చు. శాంతిని కాపాడాలంటే యుద్ధానికి సిద్ధంగా ఉండాలనే సూత్రం ఇక్కడ ప్రతిబింబిస్తోంది. అమెరికా నుంచి పొందుతున్న నిఘా విమానాలు, క్షిపణి వ్యవస్థలు సరిహద్దు వెంబడి జరుగుతున్న కదలికలను ఎప్పటికప్పుడు పసిగట్టడానికి తోడ్పడతాయి. దీనివల్ల ఆకస్మిక దాడుల ముప్పు తగ్గుతుంది, ఈ ప్రాంతంలో స్థిరమైన భద్రతా వాతావరణం నెలకొంటుంది.

**రష్యాతో సంబంధాల నిర్వహణలో సవాళ్లు:** రష్యా నుంచి అమెరికా వైపు మళ్ళుతున్న క్రమంలో పాత మిత్రదేశమైన రష్యాతో బంధాన్ని తెంచుకోకుండా జాగ్రత్త పడటం భారత్‌కు ఒక పెద్ద సవాలుగా మారింది. దశాబ్దాలుగా రష్యా మనకు నమ్మకమైన భాగస్వామిగా ఉంది, కాబట్టి ఒక్కసారిగా ఆ దేశాన్ని దూరం చేసుకోవడం మన వ్యూహాత్మక ప్రయోజనాలకు విఘాతం కలిగించవచ్చు. అమెరికా ఒత్తిడి ఉన్నప్పటికీ, రష్యాతో దౌత్యపరమైన సమతుల్యతను కాపాడుకోవడం అత్యంత కీలకం. రష్యా ఆయుధాలపై మన సైన్యం ఇప్పటికీ గణనీయంగా ఆధారపడి ఉంది, వాటి నిర్వహణకు రష్యా సహకారం ఎంతో అవసరం. అందుకే భారత్ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి (అనే విధానాన్ని పాటిస్తూ, అటు అమెరికాతోనూ ఇటు రష్యాతోనూ సంబంధాలను సమన్వయం చేసుకుంటోంది. ఈ క్రమంలో తలెత్తే రాజకీయ ఇబ్బందులను అధిగమించడం భారత విదేశాంగ శాఖకు ఒక పరీక్ష వంటిది.

**సాంకేతిక బదిలీ – స్వయం సమృద్ధి:** అమెరికా ఆయుధాలు మన సైన్యానికి అపారమైన బలాన్ని ఇస్తున్నప్పటికీ, కేవలం కొనుగోళ్లకే పరిమితం కాకుండా సాంకేతిక పరిజ్ఞాన బదిలీపై భారత్ పట్టుబట్టడం ముఖ్యం. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా ఆయుధాలను ఇక్కడే తయారు చేయడం వల్ల భవిష్యత్తులో మనం ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. సొంతంగా ఆయుధాలను తయారు చేసుకునే సామర్థ్యం ఉంటేనే దేశ రక్షణ పరంగా నిజమైన భద్రత లభిస్తుంది. మొత్తానికి 114 రాఫెల్ విమానాల ఒప్పందం, అమెరికా వైపు మళ్ళుతున్న దక్షిణాసియా దేశాల ధోరణి రాబోయే కాలంలో ఈ ప్రాంతపు రక్షణ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చబోతున్నాయి. అమెరికా సాంకేతికత, భారతీయ మేధస్సు కలిస్తే ఈ ప్రాంతంలో చైనా ఆధిపత్యానికి గట్టి సమాధానం చెప్పవచ్చు. ఈ పరిణామాలు భవిష్యత్తులో భారత్‌ను ఒక ప్రపంచ రక్షణ తయారీ కేంద్రంగా మార్చే అవకాశం ఉంది.

మొత్తం మీద చెప్పాలంటే, ప్రస్తుత అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు – రక్షణ ఒప్పందాలు దక్షిణాసియాలో ఒక నూతన శకానికి నాంది పలుకుతున్నాయి. అమెరికా తన అత్యాధునిక సాంకేతికతతో ఈ ప్రాంతంలో తిరుగులేని శక్తిగా ఎదుగుతుండగా, భారత్ తన రక్షణ అవసరాల కోసం రష్యాపై ఉన్న ఆధారపడటాన్ని తగ్గించుకుంటూ అమెరికా, ఫ్రాన్స్ వంటి దేశాలతో వ్యూహాత్మక బంధాన్ని బలపరుచుకుంటోంది. 114 రాఫెల్ విమానాల ఒప్పందం కేవలం సైనిక బలాన్ని పెంచడమే కాకుండా, దేశీయంగా తయారీ రంగాన్ని శక్తివంతం చేస్తూ భారత్‌ను స్వయం సమృద్ధి దిశగా నడిపిస్తోంది. అదే సమయంలో పొరుగున ఉన్న బంగ్లాదేశ్ వంటి దేశాలు కూడా అమెరికా వైపు మొగ్గు చూపడం చైనా ప్రాబల్యానికి గట్టి అడ్డుకట్ట వేస్తోంది. మారుతున్న ఈ సమీకరణాల మధ్య రష్యాతో ఉన్న చారిత్రక సంబంధాలను కాపాడుకుంటూనే, తన జాతీయ ప్రయోజనాలే పరమావధిగా భారత్ అనుసరిస్తున్న ఈ విదేశాంగ విధానం భవిష్యత్తులో దేశాన్ని ప్రపంచ వేదికపై ఒక శక్తివంతమైన రక్షణ కేంద్రంగా నిలబెట్టనుంది.

# స్పీకర్ కుర్చీపై రాజకీయ తుఫాన్

తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి
9948439565

భారత ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థగా గుర్తింపు పొందింది. ఈ వ్యవస్థ బలంగా నిలబడటానికి రాజ్యాంగ పరిరక్షణలు, పార్లమెంటరీ సంప్రదాయాలు, మరియు పదవుల గౌరవం కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా లోక్‌సభ స్పీకర్ పదవి అత్యంత గౌరవనీయమైనది, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత కలిగినది. ఇటీవలి కాలంలో లోక్‌సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇవ్వడం దేశ రాజకీయాల్లో విశేష చర్చకు దారితీసింది. ఇది కేవలం ఒక వ్యక్తిపై రాజకీయ విభేదం మాత్రమేనా, లేక ప్రజాస్వామ్య వ్యవస్థలో తలెత్తుతున్న లోతైన సమస్యలకు సంకేతమా అన్న ప్రశ్న ఉదయిస్తోంది.

ప్రతిపక్ష కూటమి స్పీకర్ వ్యవహారశైలిపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. సభలో ప్రతిపక్ష సభ్యులకు తగినంత సమయం ఇవ్వడంలో అసమానతలు ఉన్నాయని, కీలక అంశాలపై చర్చకు అవకాశం కల్పించడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ప్రతిపక్ష నేతలకు మాట్లాడే అవకాశం తగ్గించడం, కొంతమంది సభ్యులను సస్పెండ్ చేయడం వంటి నిర్ణయాలు సభా నిష్పాక్షికతపై సందేహాలు కలిగించాయని వారు పేర్కొంటున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం పాత్ర ఎంతో కీలకం. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని ప్రశ్నించడం, ప్రత్యామ్నాయ దారులను సూచించడం, ప్రజల సమస్యలను సభ ముందు ఉంచడం ప్రతిపక్ష ధర్మం. అలాంటి పరిస్థితుల్లో వారి స్వరం నెమ్మదించబడుతోందనే భావన కలిగితే అది సహజంగానే ఆందోళనకు దారితీస్తుంది. ఇదే సమయంలో మరో వాదన కూడా వినిపిస్తోంది. స్పీకర్ పదవి రాజ్యాంగబద్ధమైనది, మరియు ఆ పదవిలో ఉన్నవారు సభ నియమావళి ప్రకారం వ్యవహరించాల్సిందే. సభలో క్రమశిక్షణను కాపాడటం, అనుచిత ప్రవర్తనను నిరోధించడం కూడా స్పీకర్ బాధ్యతలో భాగమే. కొన్నిసార్లు కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. అవి రాజకీయ కోణంలో చూడబడితే పక్షపాతం అనిపించవచ్చు, కానీ నియమాల పరంగా అవి అవసరమైన చర్యలుగా భావించవచ్చు. కాబట్టి ప్రతి చర్యను రాజకీయ దృష్టితో మాత్రమే అంచనా వేయడం సరైన విధానం కాదని కొందరు విశ్లేషకులు అభిప్రా యపడుతున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 94 ప్రకారం లోక్‌సభ స్పీకర్‌ను తొలగించడానికి స్పష్టమైన విధానంఉంది. మొత్తం సభ్యుల మెజారిటీ మద్దతు తోనే ఆ తీర్మానం ఆమోదించబడాలి. అంటే ఇది తేలికైన ప్రక్రియ కాదు. చరిత్ర పరంగా చూసినా స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం విజయవంతమైన సందర్భాలు చాలా అరుదు. అందువల్ల ప్రస్తుత పరిస్థితుల్లో ఈ తీర్మానం ఆమోదం పొందే అవకాశాలు సంఖ్యాబల పరంగా పరిమితంగానే కనిపిస్తు న్నాయి. అయినప్పటికీ, ఈ చర్యను పూర్తిగా రాజకీయ వ్యూహంగా కొట్టిపారే యడం కూడా తగదు. ఎందుకంటే అవిశ్వాస తీర్మానం అనేది ప్రజాస్వామ్యం లో ఉన్న ఒక రాజ్యాంగబద్ధ సాధనం. దాన్ని వినియోగించడం ద్వారా ప్రతిపక్షం తన అభ్యంతరాలను అధికారికంగా నమోదు చేస్తోంది. ఈ పరిణామం మనకు ఒక పెద్ద ప్రశ్నను గుర్తు చేస్తోంది: పార్లమెంటు వ్యవస్థ లో నిష్పక్షపాతత ఎంతవరకు నిలబెట్టబడుతోంది? స్పీకర్ పదవి పార్టీ రాజకీ యాలకు అతీతంగా ఉండాలని సంప్రదాయం చెబుతుంది. ఎన్నికైన తర్వాత స్పీకర్ తన పార్టీ అనుబంధతను పక్కనబెట్టి సభా ప్రయోజనాల కోసం మాత్ర మే పనిచేయాలి. ప్రజల నమ్మకం కూడా అదే ఆశిస్తోంది. సభలో జరిగే ప్రతి నిర్ణయం పారదర్శకంగా, సమానంగా ఉంటేనే ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం బలపడుతుంది.

అలాగే ప్రతిపక్షాల బాధ్యత కూడా తక్కువ కాదు. సభా నియమాలను గౌరవించడం, చర్చల్లో సౌమ్యంగా పాల్గొనడం, నిరసనలు వ్యక్తం చేసినా ప్రజాస్వామ్య పరిమితుల్లో ఉండటం అవసరం. పదేపదే సభలో ఆందోళనలు, నినాదాలు, అవరోధాలు సృష్టించడం వల్ల చర్చలు నిలిచిపోతాయి. దాంతో ప్రజా సమస్యలు పక్కన పడే ప్రమాదం ఉంది. ప్రజాస్వామ్యం అనేది కేవలం నిరసనల వేదిక మాత్రమే కాదు; అది వాదన, ప్రతివాదనల ద్వారా పరిష్కారాలను కనుగొనే వ్యవస్థ. ప్రస్తుత అవిశ్వాస తీర్మానం ఫలితం ఏదైనా కావచ్చు. అది ఆమోదం పొందకపోవచ్చు, లేదా చర్చల తర్వాత ఉపసంహరించబడవచ్చు. కానీ ఈ సంఘటన ఒక సందేశాన్ని ఇస్తోంది. పార్లమెంటు కార్యకలాపాలపై ప్రజల దృష్టి మరింత కేంద్రీకృతమవుతోంది. ప్రజలు తమ ప్రతినిధులు ఎలా ప్రవర్తిస్తున్నారో, సభలో ఎలా మాట్లాడుతున్నారో గమనిస్తున్నారు. అందువల్ల ప్రతి పదవిలో ఉన్నవారు మరింత బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది. మొత్తానికి, లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం భారత ప్రజాస్వామ్యానికి ఒక పరీక్ష వంటిది. ఇది వ్యక్తిగత విభేదాల కంటే పెద్ద విషయం. ఇది నిష్పక్షపాత పరిపాలన, సభా గౌరవం, ప్రతిపక్ష హక్కులు, మరియు రాజ్యాంగ పరిరక్షణల గురించి మాట్లాడుతోంది. ఈ సందర్భాన్ని రాజకీయ లాభనష్టాల కోణంలో మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేసే అవకాశంగా చూడాలి. ప్రభుత్వం, ప్రతిపక్షం, స్పీకర్  అందరూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా వ్యవహరిస్తేనే భారత ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ప్రజాస్వామ్య స్ఫూర్తి కేవలం చట్టాల్లో కాదు; అది మన వ్యవహారశైలిలో, పరస్పర గౌరవంలో, మరియు నిష్పక్షపాత ధోరణిలో ప్రతిఫలించాలి. ఈ సంఘటన ఆ దిశగా ఆత్మపరిశీలనకు దారితీయాలని ఆశించాలి.



# అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు సంఖ్య పెంపు ఎప్పుడు?

అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు సంఖ్య పెంపుకు ముందే పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ బిల్లు అమోధించి చట్ట సభల్లో  బీసీలకు రిజర్వేషన్ లు కల్పించాల్సిన సామజిక బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉంది. రాజకీయ పార్టీల గుర్తు లకు అతీతంగా జరిగిన సర్పంచ్ ఎన్నికలలో మా పార్టీ అధిక శాతం సర్పంచ్ స్థానాలను దక్కించుకుందంటే కాదు కాదు మా పార్టీ నే అధిక శాతం సర్పంచ్ స్థానాలనుకైవసం చేసుకుందని, పోటా పోటీగా ప్రచారం చేసుకున్న రాజకీయ పార్టీల నాయకులకు బీసీ రిజర్వేషన్ ల పెంపు పై ఎందుకు చిత్త శుద్ధి లేదనిబీసీశ్రేణులుఆయా పార్టీలనాయకులనుప్రశ్నిస్తున్నారు. బీసీ దళపతి, రాజ్య సభ సభ్యులు ఆర్కృష్ణయ్యగారిఆధ్వర్యంలోదాదాపు 50సంవత్సరాలుగా జరుగుతున్న బీసీ రిజర్వేషన్ సాధన  ఉద్యమం గ్రామీణ స్థాయి కి చేరడం వల్లే అధిక శాతం ఓట్లు మావి, సీట్లు అగ్రకులాల వారికా ఇక చెల్లదంటూ రాజకీయ పార్టీలు జనాభాదమాషానిస్పతినరిజర్వేషన్ లు కల్పించక పోయినా జనరల్ స్థానాలలో సైతం పోటీ చేసి సర్పంచ్ ఎన్నికలలో బీసీలు తమ సత్తా చాటారు. మున్సిపల్ ఎన్నికలలో ప్రముఖ రాజకీయ పార్టీలుజనరల్ స్థానాలలో కూడా బీసీలకు ఎక్కువ స్థానాలు  కల్పించాయని కొన్ని ప్రముఖ దినపత్రికలు ప్రచారం చేస్తున్న దాంట్లో నిజం లేదు.  మున్సిపల్, నగర పాలక సంస్థ ల ఎన్నికలలో సైతంజనరల్ స్థానాలలోబీసీలు పోటీ చేయడానికి ముందుకు రావడంతో మైనారిటీ ఓటర్లయినాఓసీలు ఓడిపోవడం ఖాయమని బరి లోకి దిగక పోవడం వల్లే  కాంగ్రెస్, బి ఆర్ ఎస్, బీజేపీ పార్టీలు తప్పని పరిస్థితులలో బీసీలకు  బి ఫామ్ లు ఇచ్చాయి తప్ప బీసీలపై వారికి  ఎలాంటి ప్రేమ లేదు..బీసీరిజర్వేషన్ లపై రాజకీయ పార్టీలఆది నాయకులకు నిజంగా చిత్తశుద్ధి ఉన్నుంటే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు చట్ట బద్ధత తో కూడిన 42శాతం రిజర్వేషన్ లు అమలు చేశాకే ఎన్నికలు నిర్వహిస్తామనిఇచ్చిన హామిని విస్మరించి న అధికార పార్టీ పై ఆయా రాజకీయపార్టీలు ఎందుకు ఉద్యమించలేదు?ఆయా పార్టీల జెండాలు వేరైనా బీసీలను రాజకీయంగా అణచి వేయడం లో వారి ఎజెండా ఒక్కటే కాబట్టి. స్థానిక సంస్థలలో బీసీల ఆధిక్యం ఉన్నా శాసనాలు చట్టసభలో తయారవుతాయి, అక్కడ బీసీల ఆధిపత్యం లేకపోవడం వల్ల బీసీలకు జరగాల్సిన నష్టం జరుతూనే ఉంటుంది. స్వంత్రం వచ్చిన నాటి నుండి మైనారిటీ ఓటర్లయిన బూస్వాములు, పెట్టుబడి దారులు చట్ట సభలలో పాగా వేసి మెజారిటీ ప్రజలయిన బీసీలకు విద్యా, ఉపాధి, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, రంగాలలో నేటి వరకు 10నుండి 14 శాతం దాటి అవకాశాలు కల్పించలేదు, పారిశ్రామిక రంగంలో 2 శాతం కూడ బీసీల భాగస్వామ్యం లేదు. వీటన్నింటికి చరమ గీతం పాడాలంటే స్థానిక సంస్థలలో చూపిన తెగువను వచ్చే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలలో కూడా బీసీలు అధిక శాతం  జనరల్ స్థానాలలో పాగా వేసి చట్ట సభలలో అడుగు పెడితే మెజారిటీ ప్రజల ఆకాంక్ష మేరకు చట్టాలను రూపొందించి రాజ్యాంగఫలాలను సంపూర్ణంగా అందించే అధికారం పొందడం పెద్ద కష్టమేమి కాదు,2029లో జరిగే ఎన్నికలనాటికీ అసెంబ్లీ, లోక్ సభలలో సీట్ల సంఖ్య ను పెంచే ఆలోచన లో ఉన్న కేంద్రం ప్రభుత్వంఅంత కంటే ముందు పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టి, అమోధించి బీసీలకు చట్ట సభలలో రిజర్వేషన్లు కల్పించేలా బీసీ సామాజిక వర్గానికి చెందిన, రాజ్యసభ, లోక్ సభ సభ్యులు, విపక్ష రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని బీసీ ఉద్యమ కారులు, మేధావులు, విద్యావంతులు అభిలాశిస్తున్నారు

బూర్గుపల్లి కృష్ణ యాదవ్
9866170384

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## స్టాక్ మార్కెట్ ఢమాల్

### ఏఐ భయంతో పతనం-భారీ నష్టాల్లో సూచీలు



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ అల్లకల్లోలంగా మారింది. గత మూడు రోజులుగా ఐటీ పతనంతో లక్షల కోట్ల సంపద ఆవిరైపోతుంది. శుక్రవారం కూడా అదే పరిస్థితి దాపురించింది. అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితులు, ఇంకోవైపు ఏఐ భయాలతో మార్కెట్ అతలాకుతలం అయింది. శుక్రవారం ఉదయం నష్టాలతో ప్రారంభమైన మార్కెట్.. భారీ నష్టాల్లోకి జారుకుంది.
వ్యాపార నమూనాకు ఏఐ -ఆధారిత ఆటోమేషన్ అంతరాయం కలిగిస్తుందనే భయాలు తీవ్రతరం కావడంతో ఫిబ్రవరి 13న ఐటీ ఇండెక్స్ వరుసగా మూడవ సెషన్‌లో 5 శాతం క్షీణించింది. ఫిబ్రవరి 12న సెక్టోరల్ ఇండెక్స్ 5.5 శాతం క్షీణించింది. ఇప్పటికే పెట్టుబడిదారుల లక్షల కోట్ల సంపద ఆవిరైపోయింది.
ప్రస్తుతం సెన్సెక్స్ 857 పాయింట్లు నష్టపోయి 82, 817 దగ్గర కొనసాగుతుండగా.. నిఫ్టీ 276 పాయింట్లు నష్టపోయి 25,530 దగ్గర కొనసాగుతోంది. నిఫ్టీలో ఇన్ఫోసిస్ , హిందాల్కో ఇండస్ట్రీస్, ఎటర్నల్ 4 శాతం వరకు క్షీణించి.. బజాజ్ ఫైనాన్స్, అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజ్ 1 శాతం వరకు లాభపడ్డాయి.
16 ప్రధాన రంగాలన్నీ క్షీణించాయి. మెటల్ ఇండెక్స్ 3 శాతం పడిపోయింది, త్రైమాసిక లాభంలో 45 శాతం తగ్గుదల నమోదు చేసిన హిండాల్కో 6 శాతం పడిపోయింది. అమ్మకాలు విస్తృత మార్కెట్లకు కూడా విస్తరించాయి, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 వరుసగా 2 శాతం మరియు 1.8 శాతం పడిపోయాయి.

## దుబాయ్ పర్యాటక రంగం 2025లో కొత్త రికార్డును సాధించింది



దుబాయ్ 2025 సంవత్సరంలో 19.59 మిలియన్ అంతర్జాతీయ పర్యాటకులను స్వాగతించి, గత సంవత్సరం 18.72 మిలియన్ నుండి 5% వృద్ధిని నమోదు చేసింది. ఈ ఏడాది, డిసెంబర్ నెలలో పర్యాటకుల సంఖ్య రెండు మిలియన్లను దాటింది, ఇది దుబాయ్ టూరిజం యొక్క విజయకేతనం గా నిలిచింది. ఇది మూడు వరుసగా సంవత్సరాలుగా పర్యాటకుల రికార్డ్-స్థాయి రేటింగ్ ను సాధించినట్లు డిటి ప్రకటించింది.
దుబాయ్ టూరిజం విభాగం, దేశీయ భాగస్వాములతో కలిసి, పర్యాటకులను ప్రేరేపించేందుకు కొత్త ఆలోచనలను పరిచయం చేస్తోంది. 2025లో మేన మరియు జిసిసి దేశాల నుండి పర్యాటకుల సంఖ్య 26% ఉండగా, పశ్చిమ యూరోప్లో అత్యధిక పర్యాటకులు ఉన్నారు. ఈ విజయం వివిధ దేశాల ప్రజలతో ఉన్న సంబంధాలు, మార్కెటింగ్ ప్రణాళికలు మరియు అనేక ప్రాధాన్యత గల సంఘటనలతో సాధించబడింది.
హోటల్ రంగంలో, దుబాయ్ నగరంలో 154,264 హోటల్ గదులు అందుబాటులో ఉన్నాయి. డిటి హోటల్ ఉత్సాహవంతుల కోసం ప్రారంభించిన అనేక కొత్త ప్రాజెక్టులు ఈ రంగంలో జోరు పెంచాయి. అలాగే, డిటి పర్యాటకులకు వేగవంతమైన చెక్-ఇన్ సేవలను అందించడానికి, నగరంలోని హోటల్స్‌లో ఒక టెక్నాలజీ ఆధారిత, కాంటాక్ట్‌లెస్ చెక్-ఇన్ విధానాన్ని ప్రారంభించింది.
2025 సంవత్సరంలో దుబాయ్ అనేక అంతర్జాతీయ గుర్తింపులను అందుకుంది. నగరం 'ప్రథమ సర్టిఫైడ్ ఆటిజం గమ్యస్థానం' గా గుర్తించబడింది. అంతేకాక, దుబాయ్ పర్యాటకులకు ప్రేరణ ఇచ్చే, 'దుబాయ్, రెడీ ఫర్ ఎ సర్ప్రైజ్?' అనే ప్రచారాన్ని ప్రముఖ ప్రముఖులతో ప్రారంభించింది. దుబాయ్, 2026లో ప్రారంభించే పెద్ద ప్రణాళికలతో, ఎల్లప్పుడూ ప్రపంచంలో ప్రథమ పర్యాటక గమ్యస్థానం గా నిలబడేందుకు కొత్త దిశలో కదులుతుంది.

## విదేశాంగ మంత్రిత్వ శాఖ డిజిటల్ ప్రణాళికలు డయస్పోరాకు భద్రత



13 ఫిబ్రవరి, న్యూఢిల్లీ -- విదేశాంగ మంత్రిత్వ శాఖ చేపట్టిన డిజిటల్ ప్రణాళికలు మరియు కేంద్రీకృత డేటాబేస్ భారత డయస్పోరాకు గుర్తింపు నిర్ధారణ మరియు భద్రతను పటిష్టపరిచాయి. వ్యవస్థల డిజిటలైజేషన్ ద్వారా పాస్‌పోర్ట్ సేవలు వేగవంతం, విశ్వసనీయంగా మారడంతో పాటు, విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు ఆపత్కాలంలో తమ సంబంధిత భారత దౌత్యమిషన్లతో త్వరగా సంప్రదించగలుగుతున్నారు. ఈ సమాచారాన్ని విదేశాంగ మంత్రిత్వ శాఖలోని కేంద్రీయ మంత్రిగా ఉన్న కీర్తి వర్ధన్ సింగ్ రాజ్యసభలో ప్రస్తావించారు.
12 ఫిబ్రవరి 2026 న రాజ్యసభలో భారతీయ సమాజం యొక్క సంక్షేమం, భద్రత, మరియు రక్షణపై జరిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన ఈ వివరాలను అందించారు. మంత్రివర్గ సభ్యులు సింగ్ చెప్పారు, "భారతీయ డయస్పోరా భద్రత మరియు సంక్షేమం భారత ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యతలో ఉంది. 'మదత్' పోర్టల్ మరియు 'సీపిగ్రామ్స్' వంటి డిజిటల్ చెలామణి వేదికల ద్వారా భారతీయులు తమ బాధలను నమోదు చేసుకోవచ్చు."
అతను ఇంకా చెప్పారు, "భారతీయ డయస్పోరా సభ్యుల న్యాయ పరిష్కారాలు, వైద్య సహాయం, బోర్డింగ్/లాడ్జింగ్ సహాయాలు వంటి కన్సులర్ సేవలను కూడా భారత దౌత్యమిషన్లు ప్రోత్సహిస్తున్నాయి. భారతీయ కమ్యూనిటీ వెల్ఫేర్ ఫండ్ (ఐసిడబ్ల్యుఎఫ్)ను విదేశాల్లో ఉన్న భారతీయుల సహాయానికి ఏర్పాటు చేసినాము."
ప్రవాసి భారతీయులు తమ పాస్‌పోర్ట్ సేవలను ఈ-వీసా, పాస్‌పోర్ట్ సేవా మొదలైన డిజిటల్ సిస్టమ్‌ల ద్వారా మరింత సులభతరం చేసుకోవచ్చు. "ఈ-సేవా" పిలువబడే ఇండియన్ కాన్సులర్ సర్వీసెస్ సిస్టమ్ ద్వారా భారతీయులు ఆన్‌లైన్ ద్వారా కన్సులర్ సేవలు పొందవచ్చు, దీని ద్వారా 117 భారత దౌత్యమిషన్లు ప్రపంచవ్యాప్తంగా ఆన్‌లైన్ సేవలను అందిస్తున్నారు.

## యువ క్యాన్సర్ యోధులకు అంకురా హాస్పిటల్ సన్మానం




హైదరాబాద్: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, మహిళలు మరియు పిల్లల కోసం హైదరాబాద్‌లోని అంకురా హాస్పిటల్ యువ క్యాన్సర్ బాధితుల కోసం ప్రత్యేక వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో క్యాన్సర్‌తో పోరాడి కోలుకున్న పిల్లలు, వారి తల్లిదండ్రులు మరియు వైద్యులు పాల్గొని, చిరునవ్వులు, ప్రోత్సాహం మరియు ఆశతో నిండిన క్షణాలను పంచుకున్నారు.
'యువ క్యాన్సర్ యోధుల ధైర్యాన్ని గౌరవించడంతో పాటు, సకాలంలో చికిత్స మరియు భావోద్వేగ మద్దతుతో కోలుకోవడం సాధ్యమని కుటుంబాలకు గుర్తు చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని ఆసుపత్రి ఆంకాలజీ మరియు హెమటాలజీ విభాగం తెలిపింది.
ప్రపంచ ఆరోగ్య అంచనాల ప్రకారం ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా సుమారు 4 లక్షల మంది పిల్లలు క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. అయితే ముందస్తు గుర్తింపు మరియు ఆధునిక వైద్య చికిత్సలతో బాల్య క్యాన్సర్ మనుగడ రేట్లు గణనీయంగా మెరుగుపడ్డాయని వైద్యులు తెలిపారు.
ఈ సందర్భంగా కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఆంకాలజిస్ట్ & హెమటాలజిస్ట్ డా. శ్రీకాంత్ మార్ధా మాట్లాడుతూ, "పిల్లలలో క్యాన్సర్ సవాలుతో కూడుకున్నదే అయినా, చాలా చిన్ననాటి క్యాన్సర్‌లను ముందుగానే గుర్తిస్తే పూర్తిగా చికిత్స చేయవచ్చు. నిరంతర జ్వరం, అసాధారణ వాపు, వివరించలేని గాయాలు, బరువు తగ్గడం లేదా దీర్ఘకాలిక అలసట వంటి లక్షణాలను తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకూడదు," అన్నారు.
వేడుకలో మ్యాజిక్ షోలు, స్టాండ్-అప్ కామెడీ, ఆటలు, కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించగా, పిల్లలకు బహుమతులు అందజేశారు. ఆసుపత్రి వాతావరణం ఆనందోత్సాహాలతో నిండిపోయింది. కోలుకోవడంలో మానసిక ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుందని చైల్డ్ అండ్ అడోలసెంట్ సైకియాట్రిస్ట్ డా. స్నేహ కులకర్ణి తెలిపారు. "తీవ్రమైన చికిత్సలు పిల్లలతో పాటు మొత్తం కుటుంబంపై భావోద్వేగ ప్రభావం చూపుతాయి. మానసిక సంరక్షణ వైద్యంలో అత్యవసర భాగం. సానుకూల వాతావరణం పిల్లల్లో ధైర్యాన్ని పెంపొందిస్తుంది," అన్నారు.
తల్లిదండ్రులు తమ అనుభవాలను పంచుకుంటూ అంకురా హాస్పిటల్ అందించిన మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశాన్ని వారు ఆశ మరియు సంఘీభావం నిండిన వేడుకగా అభివర్ణించారు.వైద్య చికిత్సతో పాటు భావోద్వేగ శ్రేయస్సు మరియు దీర్ఘకాలిక మద్దతుపై దృష్టి సారించే సమగ్ర క్యాన్సర్ సంరక్షణకు అంకురా హాస్పిటల్ నిరంతర నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తోంది.

## గౌర్మెట్ పాప్‌కార్న్‌కా సాధించిన ఐసిఏఆర్-ఐఐఎంఆర్ అవార్డు



భారతదేశంలోని అగ్రగామి పాప్ కార్న్ కంపెనీ గౌర్మెట్ పాప్‌కార్న్‌కా, దేశంలో పాప్ కార్న్ మొక్కజొన్న (మైజ్) సాగులో సాధించిన వినూత్న పరిశోధనలతో స్వీయ సమృద్ధి సాధించడంలో అత్యున్నత పురస్కారాన్ని అందుకుంది. ఈ కృషి ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడమే కాకుండా, దేశంలో పాప్ కార్న్ దిగుమతులపై ఆధారపడటం కూడా తగ్గించబడింది.
ఇటీవలి కాలంలో, పాప్ కార్న్ సాగులో శాస్త్రీయ పద్ధతులు, యాంత్రీకరణ మరియు రైతుల సమగ్ర భాగస్వామ్యం ద్వారా సాగు సామర్థ్యం పెరిగింది. దీని ఫలితంగా రైతుల ఆదాయం పెరిగింది మరియు మొక్కజొన్న ఉత్పత్తి నాణ్యతలో గణనీయమైన మెరుగుదల సాధించింది. దేశంలో పాప్ కార్న్ రంగం ప్రపంచ స్థాయిలో విస్తరించే దిశగా ముందుకు సాగింది.
భారతదేశంలోని పాప్ కార్న్ మొక్కజొన్న ఉత్పత్తి గొప్ప విస్తరణను పొందింది, దీనికి గౌర్మెట్ పాప్‌కార్న్‌కా కీలక పాత్ర పోషించింది. ఐసిఏఆర్-ఐఐఎంఆర్ సంస్థతో భాగస్వామ్యంతో, పాప్ కార్న్ వాల్యూ చైన్‌ను బలోపేతం చేయడం, రైతుల ఆదాయాలను పెంచడం మరియు అధిక నాణ్యత గల ఉత్పత్తులను ప్రోత్సహించడం ఈ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం.
ఈ అవార్డు ప్రదానం 2026లో ఐసిఏఆర్-ఐఐఎంఆర్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంలో జరిగింది. గౌర్మెట్ పాప్‌కార్న్‌కా సంస్థకు ఈ ప్రస్థానం విజయవంతంగా నిలబడింది, ఇది పాప్ కార్న్ రంగంలో దేశానికి అత్యున్నత స్థాయిని అందించడానికి చేస్తున్న కృషి యొక్క ఘనతకు గుర్తింపుగా నిలిచింది.

## 'శతక్' చిత్రానికి వ్యాఖ్యాతగా అజయ్ దేవగణ్



ముంబై 'శతక్: సంఘ్ కే 100 వర్ష్' చిత్ర నిర్మాతలు ఈ సినిమా యొక్క మోస్ట్ అవేటెడ్ ట్రైలర్‌ను విడుదల చేశారు. బాలీవుడ్ సూపర్ స్టార్ అజయ్ దేవగణ్ తన గంభీరమైన స్వరంతో ఈ ట్రైలర్‌కు వ్యాఖ్యానం అందించారు. ఆయన ఐకానిక్ వాయిస్ ఈ మొదటి గ్లింప్స్‌కు మరింత లోతును, భారీతనాన్ని మరియు భావోద్వేగాన్ని జోడించింది.త్యాగం, పట్టుదల మరియు 'దేశమే ప్రథమం' అనే విలువల నేపథ్యంలో సాగే ఈ ట్రైలర్, ఆర్.ఎస్.ఎస్ యొక్క వందేళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని ఆవిష్కరిస్తుంది. గురూజీ ఎం. ఎస్. గోల్వాల్కర్ గారి స్ఫూర్తిదాయక మాటల ఆధారంగా, చరిత్రలోని అజ్ఞాత అధ్యాయాలను డాక్యుమెంట్ చేయబడిన ఆధారాలతో, భగవా ధ్వజం యొక్క శక్తివంతమైన ప్రతిబింబాల ద్వారా ఈ చిత్రం చూపించనుంది.
ఈ చిత్రంతో తనకున్న అనుబంధం గురించి అజయ్ దేవగణ్ మాట్లాడుతూ, "ఆర్.ఎస్.ఎస్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నా హృదయపూర్వక అభినందనలు. ఒక శతాబ్దం అనేది కేవలం కాలక్రమంలో ఒక మైలురాయి మాత్రమే కాదు ఇది దేశ నిర్మాణం కోసం తరతరాలుగా అందించిన అంకితభావం, త్యాగం మరియు కృషికి నిదర్శనం. గత వందేళ్లలో సేవ, ఐక్యత మరియు సాంస్కృతిక గుర్తింపుపై సాగే చర్చల్లో సంఘ్ కీలక పాత్ర పోషించింది. 'శతక్' ఆ సుదీర్ఘ ప్రయాణాన్ని ప్రపంచానికి పరిచయం చేయబోతోంది.ఈ కథకు నా గళాన్ని అందించడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. ఇది కేవలం ఒక సంస్థ కథ మాత్రమే కాదు, ఒక గొప్ప సిద్ధాంతం యొక్క కథ ఎన్నో సవాళ్లను ఎదుర్కొని కాలపరీక్షకు నిలబడిన ఒక ఆలోచన. పట్టుదల, నమ్మకం మరియు సామూహిక లక్ష్యం గురించి చెప్పే ఈ కథకు నా వాయిస్ అందించడం నాకు ఒక గొప్ప అనుభూతిని ఇచ్చింది," అని అన్నారు.
పనోరమా అసోసియేషన్‌తో కలిసి, వీర్ కపూర్ నిర్మాణంలో, ఆశిష్ మాల్ దర్శకత్వంలో మరియు ఆశిష్ తివారీ సహ-నిర్మాతగా రూపొందిన 'శతక్' చిత్రం ఫిబ్రవరి 20, 2026న దేశవ్యాప్తంగా విడుదల కానుంది.

## మార్స్ పెట్ న్యూట్రిషన్‌లో మనీష్ స్యాగ్ నియామకం




మార్స్ ఇన్‌కార్పొరేటెడ్ సంస్థ తన భారత్ పెట్ న్యూట్రిషన్ విభాగానికి కొత్త మేనేజింగ్ డైరెక్టర్‌గా మనీష్ స్యాగ్‌ను నియమించినట్లు ప్రకటించింది. ఈ నియామకంతో మనీష్ భారత్‌లో పెట్ ఫుడ్ మార్కెట్ విస్తరణలో కీలక పాత్ర పోషించనున్నారు. ఆయన పాత మేనేజింగ్ డైరెక్టర్ సలిల్ మూర్తి గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్‌గా పదోన్నతి పొందారు. మనీష్ స్యాగ్ మునుపటి అనుభవాన్ని, ముఖ్యంగా హిందుస్తాన్ యూనిలీవర్ మరియు జీఎస్‌కే కన్స్యూమర్ హెల్త్‌కేర్ సంస్థలలోని సీనియర్ సేల్స్ నాయకత్వానికి చెందిన అనుభవాన్ని, మౌలిక అవగాహనతో ఉపయోగించి పెట్ ఫుడ్ రంగంలో వ్యాపార వృద్ధిని మరింత వేగవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మనీష్ పెట్స్‌కు నాణ్యమైన ఆహారం అందించడమే కాకుండా, మార్కెట్లో పెంచుకునే బ్రాండ్ల బలాన్ని ఉపయోగించి తన సంస్థ యొక్క వృద్ధిని నిరంతరంగా కొనసాగించే దిశగా పథకాలు రూపొందించారు. 2002లో ప్రారంభమైన పెడిగ్రీ బ్రాండ్ ద్వారా మార్స్ పెట్ న్యూట్రిషన్ భారత్‌లో తన కార్యకలాపాలను ప్రారంభించి, ఇప్పటి వరకు లక్షలాది పెంపుడు జంతువులకు సేవలందిస్తోంది.

## సిద్ధి వినాయక బజాజ్ చేతక్ సి25 విడుదల



సిద్ధి వినాయక బజాజ్, ప్రముఖ ఆటోమోటివ్ కంపెనీ, తమ కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ చేతక్ సి25 ను హైదరాబాద్‌లోని సైనిక్ పురి, నాగారం షోరూమ్‌లలో విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో గౌరవనీయ ముఖ్య అతిథిగా సైనిక్ పురి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. సందీప్ కుమార్ పాల్గొన్నారు. ఈ కొత్త మోడల్, ఎలక్ట్రిక్ మొబిలిటీలో విప్లవాత్మక మార్పును సూచిస్తూ, ఆధునిక సాంకేతికతతో రూపొందించబడినదిగా చెప్పవచ్చు. దీని లోట్స్ మెటల్ బాడీ, 113 కిమీ రేంజ్, మరియు పట్టణ ప్రయాణానికి అనువైన డిజైన్‌ను కలిగి ఉంది. ₹87,100 (ఎక్స్-షోరూమ్) ధరతో, ఇప్పుడు ఈ మోడల్ సిద్ధి వినాయక బజాజ్ షోరూమ్‌లలో అందుబాటులో ఉంది.

## కేరళ టూరిజం 'ట్రావెల్ నౌ, పోస్ట్ లేటర్' క్యాంపెయిన్ ప్రారంభం



కేరళ టూరిజం తన 'ట్రావెల్ నౌ, పోస్ట్ లేటర్' క్యాంపెయిన్ ప్రారంభించింది, ఇది బుద్ధిపూర్వక ప్రయాణం ను ప్రోత్సహిస్తూ, ప్రయాణికులను తమ అనుభవాలను ఆన్‌లైన్ లో పంచుకోవడానికి ముందు స్వయంగా అనుభవించడానికి ప్రేరేపిస్తుంది. ఈ క్యాంపెయిన్ కేరళ టూరిజం అధికారిక డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై, ముఖ్యంగా https://travelnowpostlater.com/ మైక్రోసైట్ ద్వారా నడపబడుతుంది. ఈ క్యాంపెయిన్ ద్వారా కేరళ టూరిజం ప్రపంచవ్యాప్తంగా ప్రయాణికుల దృష్టి సారిస్తూ, కళ మరియు సంస్కృతి ద్వారా సంస్కృతిక ప్రయాణాన్ని ప్రోత్సహిస్తోంది.కేరళ టూరిజం వేసవి సెలవుల కోసం భారత్ లో అన్ని ప్రధాన నగరాల్లో రోడ్‌షోలు నిర్వహించనుంది. ఈ కార్యక్రమం భాగంగా కోచి-ముజిరిస్ బియెనాలే, నిశాగంధి డాన్స్ ఫెస్టివల్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు, అలాగే కొత్త గమ్యస్థానాలు, అడ్వెంచర్, వెల్‌నెస్, ఆరోగ్య ప్రయాణాలపై దృష్టి సారించడం కేరళ టూరిజం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్యాంపెయిన్‌లో కేరళ పర్యాటకులకు అందించబడే అనేక అనుభవాలు, వైవిధ్యమైన హౌస్‌బోట్స్, ఆధ్యాత్మిక మరియు అడ్వెంచర్ ఆఫర్లను ప్రదర్శించేందుకు ప్రత్యేకంగా మైక్రోసైట్ రూపొందించబడింది.

## బాచుపల్లిలో ఫాస్ట్ ఈవి ఛార్జింగ్ కేంద్రం ప్రారంభం



థండర్‌ప్లస్ సంస్థ బాచుపల్లిలో ఒక కొత్త ఫాస్ట్ ఈవి ఛార్జింగ్ కేంద్రాన్ని ప్రారంభించింది. ఉపయోగించని ఎలక్ట్రిక్ వాహనాల ప్రయాణ మార్గాలను ప్రోత్సహించేందుకు ఈ ఛార్జింగ్ స్టేషన్ నిర్మించబడింది. ఈ కేంద్రం మహీంద్రా మను అనే ఐటీ వేత్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడింది. ఇది వాడకంలో లేని భూమిని సుసంపన్నమైన ఈవి ఛార్జింగ్ స్టేషన్‌గా మార్చారు. 60 కిలోవాట్ ఫాస్ట్ ఛార్జర్‌తో 2 వీలర్, 4 వీలర్, మరియు లైట్ కమర్షియల్ వాహనాలను ఛార్జ్ చేయవచ్చు. ఈ కేంద్రం రోజువారీ ప్రయాణికులు మరియు ఫ్లీట్ ఆపరేటర్లకు సులభమైన అనుభవాన్ని అందిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా స్థానిక వ్యాపారవేత్తలు, భూమి యజమానులు ఈవి రంగంలో భాగస్వాములుగా మారే అవకాశాలు పొందవచ్చు. థండర్‌ప్లస్ సంస్థ రాబోయే 6 నెలల్లో 100 ఛార్జింగ్ కేంద్రాలను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది, ఇది దేశవ్యాప్తంగా శుభ్రమైన ప్రయాణ వాతావరణాన్ని ఏర్పరచడానికి సహాయపడుతుంది.

## సంజయ్ అగర్వాల్ ఏయు బ్యాంక్ ఎండీ & సీఈఓగా పునర్నియమితులు



ఆర్.బి.ఐ. ఆమోదంతో, ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సిఇఒగా సంజయ్ అగర్వాల్ గారు మూడు సంవత్సరాల పాటు పునర్నియమితులయ్యారు. 2008లో ఏయు ఫైనాన్షియర్స్ సంస్థలో ప్రారంభమైన ఆయన ప్రయాణం, 2017లో ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌గా మారినప్పుడు మరింత శక్తివంతమైంది. ఈ పునర్నియామకం, బ్యాంక్ యూనివర్సల్ బ్యాంక్‌గా మారేందుకు సిద్ధపడుతున్న సమయంలో అతివిశేషంగా ఉంది. ఆయన నాయకత్వంలో బ్యాంక్ అధిక స్థాయిలో పెరిగింది, బలమైన పాలన, ఆర్థిక శక్తి, సాంకేతిక పరిజ్ఞానం, మరియు రిటైల్ విభాగం అభివృద్ధి చెందా"రాబోయే మూడు సంవత్సరాల్లో, బ్యాంక్‌ను మరింత బలపరచడం, ఏఐ ఆధారిత రూపాంతరాలను వేగవంతం చేయడం, విస్తరించడం మా ప్రాధాన్యత," అని సంజయ్ అగర్వాల్ అన్నారు.

## యునైటెడ్ బ్రూవరీస్ 'ప్రాజెక్ట్ జల శక్తి'ని ప్రారంభం



హైనెకెన్ కంపెనీలో భాగమైన యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో తమ ప్రతిష్ఠాత్మక సిఎస్ఆర్ కార్యక్రమం 'ప్రాజెక్ట్ జల శక్తి' ని ప్రారంభించింది. 'భారత్ కేర్స్' భాగస్వామ్యంతో అమలు చేస్తున్న ఈ ప్రాజెక్ట్ సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, భూగర్భ జలాలను పెంపొందించడం మరియు జీవనోపాధిని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ చొరవలో భాగంగా, రైతులు మరియు స్థానిక ప్రజలకు మద్దతుగా పునరుత్పాదక ఇంధనంతో నడిచే రెండు 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్' ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం మల్కాపూర్, కొత్లాపూర్, గుంటపల్లి, గోపులాపురం, హరిదాస్‌పూర్ మరియు మాలెపల్లి గ్రామ పంచాయతీలను కవర్ చేస్తుంది. ఈ సిఓఇ ల ద్వారా, యుబిఎల్ మరియు భారత్ కేర్స్ సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తూ రైతులకు అండగా నిలుస్తాయి. పంట ఉత్పాదకతను పెంచడానికి నేల మరియు నీటి సంరక్షణపై శిక్షణ అందిస్తాయి. ఈ కేంద్రాలలో ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు ఉన్నాయి, ఇవి నిజ-సమయ వాతావరణ సమాచారాన్ని అందిస్తాయి. అలాగే, సమాచారంతో కూడిన సమర్థవంతమైన వ్యవసాయం కోసం మట్టి పరీక్షా ప్రయోగశాలలు కూడా ఇందులో ఉన్నాయి.ఈ కార్యక్రమం గురించి యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ గరిమా సింగ్ మాట్లాడుతూ: "'ప్రాజెక్ట్ జల శక్తి' అనేది మేము పనిచేసే కమ్యూనిటీలలో సుస్థిర వ్యవసాయం మరియు జల సంరక్షణ పట్ల మా దీర్ఘకాలిక కృషిని ప్రతిబింబిస్తుంది. రైతుల నైపుణ్యాభివృద్ధి, నీటి సంరక్షణ మౌలిక సదుపాయాలు, ఆగ్రోఫారెస్ట్రీ (వ్యవసాయ అటవీకరణ) మరియు 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏకీకృతం చేయడం ద్వారా స్థానిక పర్యావరణ వ్యవస్థలను పునరుద్ధరిస్తూనే, దృఢమైన జీవనోపాధిని నిర్మించడానికి మేము కృషి చేస్తున్నాము.

## కోటక్ యీల్డ్ & గ్రోత్ ఫండ్ మొదటి క్లోజ్

కోటక్ ఆల్టర్నేట్ అసెట్ మేనేజర్స్ లిమిటెడ్ ("కోటక్ ఆల్ట్స్") 2026 ఫిబ్రవరి 12న "కోటక్ యీల్డ్ & గ్రోత్ ఫండ్" యొక్క మొదటి క్లోజ్‌ను ప్రకటించింది.
ఈ ఫండ్ భారతీయ మార్కెట్ నుండి ₹3,900 కోట్ల (సుమారు 430 మిలియన్ డాలర్లు) నిధులు సేకరించింది, ఇది దేశీయ ప్రైవేట్ క్రెడిట్ ఫండ్‌కు వచ్చిన అతి పెద్ద మొదటి క్లోజ్. ఈ ఫండ్ కుటుంబ కార్యాలయాలు, అతి సంపన్న వ్యక్తులు మరియు ప్రముఖ భారతీయ బీమా సంస్థల నుండి బలమైన స్పందనను పొందింది. ఈ ఫండ్ ఆపరేషన్లు మరియు వృద్ధి అవకాశాలను సమర్థవంతంగా బలపరిచే వ్యూహం ఆధారంగా, సరళమైన సంపత్తులు మరియు సమర్థనీయమైన వ్యాపారాలతో, మరింత భద్రత కలిగిన రాబడులను అందించడం లక్ష్యంగా ఉంది.

## విరూపాక్షా ఆర్గానిక్స్ ₹740 కోట్లు ఐపిఓకి సెబీ ఆమోదం"

హైదరాబాద్‌కు చెందిన విరూపాక్షా ఆర్గానిక్స్ లిమిటెడ్, ఔషధ రసాయన పదార్థాల మరియు మధ్య ఉత్పత్తుల తయారీకి ప్రత్యేకంగా పరిశోధన మరియు అభివృద్ధిని ప్రాధాన్యం ఇచ్చే భారతీయ ఔషధ సంస్థ, ₹740 కోట్ల ప్రాథమిక ప్రజా ఆఫర్ కోసం సెబీ ఆమోదాన్ని పొందింది. ఈ ఐపిఓలో మొత్తం ₹740 కోట్ల శాస్త్రీయ ఇష్యూ ప్రస్తావన ఉంది, ఇందులో ₹360 కోట్లను సామర్థ్య విస్తరణ కోసం, ₹195 కోట్లను అప్పు చెల్లింపుల కోసం, మరియు మిగిలిన మొత్తం సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించుకోవాలని సంస్థ ప్రణాళిక చేసింది. కంపెనీ ఇప్పటికే 54 ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోతో 100కుపైగా దేశాలకు సేవలు అందిస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరంలో ₹811 కోట్ల ఆదాయం మరియు ₹78 కోట్ల లాభంతో ఇది కార్యకలాపాలను నిర్వహిస్తోంది. యాక్సిస్ క్యాపిటల్ మరియు ఎస్ బి ఐ క్యాపిటల్ మార్కెట్స్ ఈ ఆఫర్‌కు ప్రధాన నిర్వహకులు.

## నేఫ్రోకేర్ హెల్త్ సర్వీసెస్ ఆర్థిక ఫలితాలు

నేఫ్రోకేర్ హెల్త్ సర్వీసెస్ లిమిటెడ్, ఆసియాలో అత్యధిక డయాలిసిస్ సేవలు అందించే సంస్థ, 2025 డిసెంబర్ 31తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఈ కాలంలో సంస్థ ఆదాయం 31.7% పెరిగి ₹259.7 కోట్లుగా నమోదైంది. చికిత్సల పరిమాణం 17.7% వృద్ధి చూపించి, అంతర్జాతీయ మార్కెట్లలో క్షేత్రవృద్ధి కూడా కనిపించింది. సంస్థ సామర్థ్యం, ప్రయోజనాలు, మరియు రోస్ (ప్రీ-టాక్స్) లో ప్రగతిని చూపింది. మేనేజింగ్ డైరెక్టర్ విక్రమ్ విప్పాల మాట్లాడుతూ, సంస్థ ప్రపంచవ్యాప్తంగా డయాలిసిస్ సేవల శ్రేణిని పెంచడానికి దృఢమైన కట్టుబాటు ఉన్నట్లు తెలిపారు.

## టాటా కాపిటల్ "సవాల్ కొరో, ఫిర్ లోన్ లో" ఆహ్వాన కార్యక్రమం




టాటా కాపిటల్, టాటా గ్రూప్ యొక్క ప్రధాన ఆర్థిక సేవలు సంస్థ, "సవాల్ కొరో, ఫిర్ లోన్ లో" అనే దేశవ్యాప్త ప్రజా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం, భారతదేశంలో క్రెడిట్ ప్రవేశం పెరిగిన నేపథ్యం లో, తీసుకునే అప్పుల గురించి సమగ్ర అవగాహన కలిగి నిర్ణయాలు తీసుకోవడానికి ప్రోత్సహిస్తోంది. ఈ కార్యక్రమం వినియోగదారులకు సులభమైన, తక్కువ పత్రాల ప్రక్రియల ద్వారా అందుబాటులో ఉన్న క్రెడిట్‌పై అప్రమత్తత కల్పిస్తుంది. టాటా కాపిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ సుభార్వల్ మాట్లాడుతూ, "సమగ్ర అవగాహనతో తీసుకునే అప్పులు భారతదేశ అభివృద్ధి కథలో ముఖ్యమైన అంశంగా ఉంటాయి. ఈ కార్యక్రమం ప్రజల దృష్టిని మరింత సుస్థిరమైన, బాధ్యతాయుతమైన ఆర్థిక వ్యవస్థ వైపున లాగడానికి ప్రయత్నిస్తుంది."

## బెర్గర్ పెయింట్స్ ఇండియా లిమిటెడ్ క్యూ3 ఫలితాలు

బెర్గర్ పెయింట్స్ ఇండియా లిమిటెడ్ 2025 డిసెంబర్ 31తో ముగిసిన త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ఈ త్రైమాసికంలో సంస్థకు ఆదాయం రూ. 2,984 కోట్లుగా నమోదు అయింది, ఇది గత సంవత్సరం పోల్చితే 0.3% స్వల్ప వృద్ధి చూపించింది. అయితే, ఇబిఐటిడిఎ మరియు నికర లాభం కొంత తగ్గి, 0.2% మరియు 8.3% క్షీణతను నమోదు చేశాయి. 9 నెలల కాలంలో ఆదాయం రూ. 9,012 కోట్లుగా నమోదై 1.9% వృద్ధి చూపింది, అయితే ఇబిఐటిడిఎ 5.4% తగ్గింది. సంస్థ వృద్ధిని కొనసాగించడానికి వాటర్‌ప్రూఫింగ్, నిర్మాణ రసాయనాలు, వుడ్ కోటింగ్స్ వంటి విభాగాలపై దృష్టి సారిస్తోంది. అభిజిత్ రాయ్, మేనేజింగ్ డైరెక్టర్ & సిఇఒ, ముందుకు మెరుగైన ఫలితాలను సాధించడానికి సంస్థ నెట్‌వర్క్ విస్తరణ, ఆవిష్కరణలు మరియు ఇఎస్జి ఎక్సలెన్స్‌పై దృష్టి పెట్టాలని తెలిపారు.

## కాప్స్టన్ సర్వీసెస్ లిమిటెడ్ ఆర్థిక ఫలితాలు

కాప్స్టన్ సర్వీసెస్ లిమిటెడ్, మానవ శక్తి పరిష్కారాలు సేవల అందించే సంస్థ, 2025 డిసెంబర్ 31తో ముగిసిన క్యూ3 మరియు తొమ్మిది నెలల ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. క్యూ3లో కంపెనీ ఆదాయం ₹212.85 కోట్లుగా నమోదై 16.46% వృద్ధి పొందింది. ఇబిఐటిడిఎ ₹11.42 కోట్లుగా 36.77% పెరిగింది మరియు పిఎటి ₹7.43 కోట్లుగా 64.02% పెరిగింది. 9 నెలల ఫలితాలలో, ఆదాయం ₹615.42 కోట్లుగా 21.92% వృద్ధి సాధించింది, ఇబిఐటిడిఎ ₹31.71 కోట్లుగా 41% పెరిగింది, మరియు పిఎటి ₹20.61 కోట్లుగా 74.96% వృద్ధి చూపించింది. కంపెనీ, కొత్తగా "కాప్స్టన్ హోమ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్" అనే పూర్తిగా స్వంతం సబ్‌సిడరీని ప్రారంభించింది, ఇది బి2సి హోమ్ సర్వీసెస్ మార్కెట్‌లో ప్రవేశం చూపిస్తోంది.

## సామ్‌సంగ్ గెలాక్సీ అన్‌ప్యాక్డ్ ఫిబ్రవరి 25 న

సామ్‌సంగ్ తన కొత్త గెలాక్సీ ఎస్ సిరీస్‌ను 2026 ఫిబ్రవరి 25న "గెలాక్సీ అన్‌ప్యాక్డ్" ఈవెంట్‌లో విడుదల చేయనుంది. ఈ కార్యక్రమం సాన్ ఫ్రాన్సిస్కోలో జరుగనున్న ఈవెంట్‌ను, సామ్‌సంగ్ వెబ్‌సైట్, సామ్‌సంగ్ న్యూస్‌రూమ్ ఇండియా, మరియు యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. కొత్త స్మార్ట్‌ఫోన్‌లలో ఏఐ ని అనుసంధానించి, మీ రోజువారీ పనులను మరింత సులభతరం చేయాలని ఉద్దేశించబడిన ఈ స్మార్ట్‌ఫోన్‌లు, వ్యక్తిగతంగా అనుకూలీకరించబడిన ఇంటెలిజెన్స్‌ను అందిస్తాయని సామ్‌సంగ్ ప్రకటించింది. గెలాక్సీ అన్‌ప్యాక్డ్ ప్రారంభానికి ముందుగా, ప్రత్యేక టీజర్‌లు, ట్రైలర్‌లు మరియు అప్‌డేట్స్ కోసం samsung.com/unpackedలో రిజిస్టర్ చేసుకోండి.

## ఎంజి మేజర్: భారతదేశంలో మొదటి డి+ ఎస్‌యూవీ




జెఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా తాజాగా ఎంజి మేజర్ ను ప్రవేశపెట్టింది, ఇది భారతదేశంలో మొదటి డిం సెగ్మెంట్ ఎస్‌యూవీ. ఈ కొత్త ఎస్యూవి అత్యంత పెద్ద పరిమాణం (5046మిమీ పొడవు, 2016మిమీ వెడల్పు, 1870మిమీ ఎత్తు) కలిగి, శక్తివంతమైన 2.0-లీటర్ ట్విన్-టర్బో డీజల్ ఇంజన్, 215.5 పి.ఎస్. శక్తి మరియు 478.5 ఎన్‌ఎమ్ టార్కుతో సాంకేతికంగా ప్రగతిశీలమైన 8-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్‌ను కలిగి ఉంది. ఈ మోడల్, 4డబ్ల్యూ.డి. వ్యవస్థతో కూడిన 10 ఆఫ్-రోడ్ మోడ్‌లు, ఫ్రంట్, రియర్, మరియు సెంట్రల్ డిఫరెన్షియల్ లాక్‌లు, 219 మిమీ గ్రౌండ్ క్లియరెన్స్, 810 మిమీ వాటర్ వడింగ్ సామర్థ్యంతో అత్యంత క్లిష్టమైన భూమి మీద కూడా ప్రయాణించే సామర్థ్యాన్ని అందిస్తుంది. ఎంజి మేజర్, భారతదేశంలో మరిన్ని స్థాయిలను చేరే ఎస్‌యూవీ గా గుర్తింపు పొందేందుకు సిద్ధంగా ఉంది, దీనిలో పెన్యూ వసతులు, అడ్వాన్స్ సేఫ్టీ ఫీచర్లు, మరియు ప్రీమియం డిజైన్ ఉన్నాయి. ఈ ఎస్యూవి కోసం ముందస్తు బుకింగ్ 41,000 రూపాయలతో ప్రారంభమవుతోంది.



# సేవాతీర్థ్ ఆరంభం

**ప్రారంభించిన ప్రధాని నరేంద్రమోడీ - నాటి నుంచి వలసవాద చిహ్నాల తొలగింపునకు చర్యలు**

**- స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా కొత్త భవనంలోకి పీఎంఓ**

**సముదాయంలో క్యాబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి కార్యాలయాలు**

**మహిళలు, యువత కోసం పలు కీలక నిర్ణయాల న ఫైళ్లపై ప్రధాని సంతకాలు**

న్యూఢిల్లీ : దేశ పరిపాలన కార్యక్రమాలకు కేంద్రంగా మారనున్న సేవాతీర్థ్ భవన సముదాయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. దీంతో పాటు పలు కీలక మంత్రిత్వ శాఖలకు సంబంధించిన కర్తవ్య భవన్ 1, 2 లను ప్రధాని మోదీ అధికారికంగా ప్రారంభించారు. ఈ సముదాయంలో పీఎంవో కార్యాలయం సహా క్యాబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి కార్యాలయం పనిచేయనున్నాయి.

**పలు కీలక నిర్ణయాలకు సంబంధించిన ఫైళ్లపై సంతకాలు**

సేవాతీర్థ భవనంపై పౌరులందరూ దేవుడితో సమానమనే అర్థ వచ్చేలా నాగరికో దేవ భవ వాఖ్యాన్ని అని చెక్కారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీతో పాటు కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహల్ లాల్, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం మహిళలు, యువత కోసం తీసుకున్న పలు కీలక నిర్ణయాలకు సంబంధించిన ఫైళ్లపై సంతకాలు చేశారు. ముఖ్యంగా లక్‌పతి దీదీ పథకంలో లబ్ధిదారుల సంఖ్యను ఆరు కోట్లకు పెంచడమే లక్ష్యంగా పీఎం రహత్ పథకంపై సంతకం చేశారు. దీంతో పాటు వ్యవసాయ మౌలిక సదుపాయల నిధిని రూ. 2లక్షల కోట్లకు పెంచే ఫైల్‌పై కూడా సంతకం చేశారు.

**స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా కొత్త భవనంలోకి పీఎంఓ కార్యాలయం**

ఇప్పటి వరకూ కీలక నిర్ణయాలకు వేదికగా ఉన్న సౌత్‌బ్లాక్ నుంచి ప్రధాని కార్యాలయం సేవాతీర్థ్‌కు మారింది. దీంతో పాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న ఇతర కార్యాలయాలను ఇక్కడికి మార్చారు. కాగా, స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా పీఎంఓ కార్యాలయం కొత్త భవనంలోకి మారడం విశేషం. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రూ.100 ప్రత్యేక నాణెన్ని విడుదల చేశారు ప్రధానమంత్రి మోదీ. 2014లో ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి వలసవాద చిహ్నాలను తొలగింపునకు చర్యలు తీసుకుంటుందని అధికారులు వెల్లడించారు.

**సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా ఆధునిక భవనాలు**

ప్రస్తుతం ఉన్న పలు మంత్రిత్వ శాఖల భవనాలు, కార్యాలయాలు పాతవి కావడంతో రోజువారీ కార్యకలాపాలకు ఇబ్బందిగా మారుతోంది. ఈక్రమంలోనే సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా అత్యాధునిక వసతులతో కొత్త భవనాల నిర్మాణాన్ని చేపట్టారు. భవన సముదాయంలోని కర్తవ్య భవన్-1, 2లలో ఆర్థిక, రక్షణ, వైద్య, ఆరోగ్య, న్యాయ సహా పలు కీలక మంత్రిత్వశాఖలు కార్యకలాపాలు సాగించనున్నాయి. అత్యాధునిక సౌకర్యాలు, పటిష్ఠ భద్రత, పర్యవరణహితంగా అన్ని శాఖలను ఏకీకృతం చేస్తూ ఈ పరిపాలన భవనాల సముదాయాన్ని కేంద్రం నిర్మించింది. "ఈ ప్రారంభోత్సవం భారతదేశ పరిపాలనా పాలన నిర్మాణంలో ఒక మైలురాయిని సూచిస్తుంది. ఆధునిక, సమర్థవంతమైన, అందుబాటులో ఉండే పౌర-కేంద్రీకృత పాలనా వ్యవస్థను నిర్మించాలనే ప్రధానమంత్రి నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది" అనిౡామీ గురువారం ఒక ప్రకటన తెలిపింది.

**వలసవాదానికి చిహ్నాలుగా ఉన్న పేర్లను తొలగింపు**

ఇప్పటికే ప్రధానమంత్రి కార్యాలయాన్ని (ౡామీ) సేవాతీర్థ్‌గా మార్చింది. అటు రాజ్‌భవన్ పేరుతో కొనసాగుతోన్న గవర్నర్ల అధికారిక నివాసాలను లోక్‌భవన్‌గా మార్చాలని కేంద్రం ప్రభుత్వం సూచించింది. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల గవర్నర్లు తమ బంగ్లాలను లోక్‌భవన్‌గా మార్చారు. వలసవాదానికి చిహ్నాలుగా ఉన్న పేర్లను తొలగించి ప్రజాస్వామ్య పంథాలో పేర్లను పెడుతున్నట్టు అధికారులు చెబుతున్నారు. అంతకుముందు రాష్ట్రపతి భవన్ నుంచి ఇండియా గేట్ వరకు విస్తరించిన రాజ్‌పథ్ పేరును కర్తవ్యపథ్‌గా మార్చింది కేంద్ర. మొదటగా బ్రిటిష్ పాలనలో రాజ్‌పథ్‌ను కింగ్స్‌వే అని పిలిచేవారు. రేస్ కోర్స్ రోడ్‌ను కూడా లోక్‌కల్యాణ్ మార్గ్‌గా మార్చారు. అయితే, వలసవాద ఆలోచన తీరును ప్రతిబింబించే గుర్తులను చెరిపివేయాల్సిన అవసరం ఉందని ప్రధాని, ఈ నిర్ణయం తీసుకున్నారు.

# దేశవిభజనకు కాంగ్రెస్ ప్లాన్

**'అధికారం కోసం రాహుల్ ఈపని చేస్తున్నారా?' విపక్షనేతపై బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే తీవ్ర ఆరోపణలు**

**రాహుల్‌ను తుక్డే తుక్డే గ్యాంగ్‌కు నాయకుడిగా అభివర్ణించిన ఎంపీ**



న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే తీవ్ర విమర్శలు చేశారు. అధికారం కోసం దేశ విభజనకు రాహుల్ ప్లాన్ చేస్తున్నారా? అని ప్రశ్నించారు. అలాగే లోక్‌సభలో విపక్షనేతను తుక్డే-తుక్డే గ్యాంగ్ నాయకుడిగా అభివర్ణించారు. రాహుల్‌పై ఇటీవల తాను చేసిన అనైతిక ప్రవర్తన ఆరోపణలను పునరుద్ఘాటించారు. ఈ మేరకు ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు."సోరోస్, ఫోర్డ్ ఫౌండేషన్, తుక్డే-తుక్డే గ్యాంగ్ నాయకుడు రాహుల్ గాంధీపై నా ఆరోపణలు ఇవి. వాటిపై చర్చించడానికి నేను లోక్‌సభ స్పీకర్ అనుమతి కోరాను. అధికారం కోసం లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశ విభజనకు ప్లాన్ చేస్తున్నారా?" అని నిశికాంత్ దూబే పోస్టు పెట్టారు. అలాగే ఈ పోస్టుకు లోక్‌సభ స్పీకర్‌కు రాహుల్‌ను ఉద్దేశించి తాను రాసిన లేఖను అటాచ్ చేశారు.

**రాహుల్‌పై ప్రభుత్వం తీర్మానం తీసుకురాదు: కిరణ్ రిజిజు**

ప్రచురితం కాని ఆర్మీ మాజీ చీఫ్ ఎంఎం నరవణె రాసిన పుస్తకంలోని అంశాలను సభలో ప్రస్తావించడం, ప్రధాని మోదీపై నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రివిలేజ్ నోటీసును తీసుకు రావాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పక్కనపెట్టిందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా సభలో 'సబ్‌స్టాంటివ్ మోషన్'ను ప్రవేశపెట్టిన నేపథ్యంలో కేంద్ర సర్కార్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు విలేకరులతో మాట్లాడారు.

"రాహుల్ గాంధీ నిబంధనలను ఉల్లంఘించి ఇంకా ప్రచురితం కాని పుస్తకంలోని అంశాలను సభలో ప్రస్తావించారు. ఆయన తన బడ్జెట్ ప్రసంగంలో 'దేశం అమ్ముడుపోయింది', ప్రధానమంత్రిపై అభ్యంతకర భాషను వాడారు. అందుకు మేము రాహుల్‌పై ప్రివిలేజ్ మోషన్‌ను తీసుకురావాలనుకున్నాం. అయితే ప్రైవేట్ సభ్యుడు నిశికాంత్ దూబే రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా సభలో 'సబ్‌స్టాంటివ్ మోషన్'ను ప్రవేశపెట్టారు. కాబట్టి ప్రస్తుతానికి రాహుల్‌కు వ్యతిరేకంగా ప్రభుత్వం ఏ తీర్మానాన్ని ప్రవేశపెట్టదు""నిశికాంత్ దూబే ప్రవేశపెట్టిన సబ్‌స్టాంటివ్ తీర్మానాన్ని స్పీకర్ ఆమోదించిన తర్వాత, ఈ అంశాన్ని ప్రివిలేజ్ కమిటీ, ఎథిక్స్ కమిటీకి పంపాలా? లేదా సభలో నేరుగా చర్చ జరపాలా? అనే విషయాన్ని నిర్ణయించడానికి ప్రభుత్వం స్పీకర్‌ను సంప్రదిస్తుంది. సభలో ఏ ఎంపీ అయినా తీర్మానాన్ని ప్రవేశపెట్టవచ్చు." అని కిరణ్ రిజిజు స్పష్టం చేశారు.

**స్పీకర్‌కు లేఖ రాసిన బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే**

కాగా, బడ్జెట్‌పై చర్చ సందర్భంగా లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీపై విరుచుకుపడ్డారు. దేశాన్ని అమెరికాకు అమ్మేశారని విమర్శించారు. ఆ తర్వాత బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే రాహుల్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. రాహుల్ అనైతిక ప్రవర్తనపై దర్యాప్తు చేయడానికి ఒక ప్రత్యేక పార్లమెంటరీ విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. దేశాన్ని అస్థిరపరిచాలనుకునే ముఠాలో రాహుల్ ప్రధాన భాగమయ్యారని పేర్కొన్నారు. గాంధీ ఫోర్డ్ ఫౌండేషన్‌లో చురుకైన సభ్యుడని, ఆ సంస్థ చాలా అపఖ్యాతి పాలైన సంస్థ అని విమర్శించారు. గాంధీ విలాసవంతమైన విదేశీ ప్రయాణాలన్నింటికీ ఆ సంస్థే నిధులు సమకూరుస్తుందని ఆరోపించారు.

**దేశాన్ని రాహుల్ తప్పుదారి పట్టిస్తున్నారు : నిశికాంత్ దూబే**

అలాగే ప్రముఖ వార్తా సంస్థ ఏఎన్ఐతో మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీపై నిశికాంత్ దూబే మండిపడ్డారు. రాహుల్ గాంధీ దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. ఆయనపై లోక్‌సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టానని తెలిపారు. రాహుల్ ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని స్పీకర్‌ను కోరానన్నారు.

"రాహుల్ గాంధీ దేశానికి హాని కలిగించాలని చూస్తున్న జార్జ్ సోరోస్ వంటి విదేశీ శక్తుల సహాయంతో భారత్‌ను ఎలా తప్పుదారి పట్టిస్తున్నారో వివరిస్తూ నేను లోక్‌సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాను. నేను ప్రతిపాదించిన తీర్మానంలో రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, జీవితంలో ఎప్పుడూ ఎన్నికల్లో పోటీ చేయడానికి వీల్లేకుండా వేటువేయాలని స్పీకర్‌ను కోరాను"

# ఎవరైనా డబ్బు ఇస్తే తీసుకోండి

**కానీ ఓటు మాత్రం మాకే వేయండి - సేలం సభలో విజయ్ ఘాటు వ్యాఖ్యలు**

**- మహిళల భద్రత, శాంతిభద్రతలపై డీఎంకే ప్రభుత్వానికి సవాల్ - టీవీకే అధికారంలోకి వస్తుందని స్పష్టీకరణ**



చెన్నై : టీవీకే పార్టీ అధినేత విజయ్ మరోసారి అధికార పార్టీ డీఎంకేపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సేలంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో మాట్లాడిన ఆయన, రాష్ట్రంలోని టీవీకే పార్టీనే ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న డీఎంకే ప్రభుత్వం పూర్తిగా అదుపు తప్పిందని ఆరోపించారు. మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం విఫలమైందని, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని విజయ్ మండిపడ్డారు. డీజీపీ నియామకం కూడా సరిగా చేయలేని పరిస్థితి ఉందని విమర్శించారు.

**ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న స్టాలిన్!**

ఐదేళ్లు అధికారంలో ఉన్న తర్వాత ప్రజలను మీ కలలు చెప్పండని అడగడం ఏమిటని డీఎంకేపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సానిటరీ వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది సహా అనేక వర్గాలు నిరసనలు చేస్తున్నప్పుడు ప్రభుత్వం ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎలా చెబుతుందని ప్రశ్నించారు. ప్రజల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం ప్రజావ్యతిరేకమని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు.

**టీవీకే ప్రజల బలం మీదే ముందుకు సాగుతుందంటూ!**

టీవీకే పార్టీ 100 శాతం స్వచ్ఛమైన శక్తి అని, అధికారంలోకి వచ్చి మంచి పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. అధికార యంత్రాంగం సహకారంతో పారదర్శక పాలన అందిస్తానని స్పష్టం చేశారు. "మాకు దోచుకునే అనుభవం లేదు" అంటూ ప్రత్యర్థుల విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. డీఎంకే, ఏఐఏడీఎంకే లాంటి పార్టీలు మిత్రపక్షాలపై ఆధారపడుతున్నాయని, కానీ టీవీకే ప్రజల బలం మీదే ముందుకు సాగుతుందని తెలిపారు. తాము ఎవరిపైనా వ్యక్తిగత విద్వేషం పెట్టుకోమని, ప్రజల కోసమే రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు.

**తమిళనాడులో అధికార మార్పు ఖాయం**

ఓటర్లను ఉద్దేశించి మాట్లాడిన విజయ్, "ఎవరైనా డబ్బు ఇస్తే తీసుకోండి, అది మీదే, కానీ ఓటు మాత్రం టీవీకే గుర్తు విజల్కే వేయండి" అంటూ పిలుపునిచ్చారు. ఇకపై తమిళనాడులో డబ్బుకు ఓట్లు కొనడం జరగదని ధీమా వ్యక్తం చేశారు. "ఫ్యాన్స్, ప్రజల కోసం రాజకీయాల్లోకి రావడం తప్పేనా?" అని ప్రశ్నించిన ఆయన, తనపై వచ్చే విమర్శలను తిప్పికొట్టారు. తమిళనాడు తన తల్లి భూమి, ఎనిమిది కోట్ల ప్రజలు తన కుటుంబమని భావోద్వేగంగా పేర్కొన్నారు. సేలం సభతో టీవీకే శక్తి ప్రజలకు తెలిసిందని, త్వరలోనే అధికార మార్పు ఖాయమని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

**స్టాలిన్ను ప్రశ్నించిన విజయ్**

మరోవైపు, కళైంజర్ మహిళా హక్కుల పథకం హక్కుల పథకం కింద ముందస్తు జమతోపాటు స్టాలిన్ రూ.2,000 వేసవి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటనపై విజయ్ స్పందించరు. మహిళల్లో తన పార్టీకి పెరుగుతున్న మద్దతు కారణంగానే స్టాలిన్ ఆ నిర్ణయం తీసుకున్నారని వ్యాఖ్యానించారు. సాధారణంగా ప్రతి నెల 15వ తేదీన జమ అయ్యే గ్రాంట్‌ను 13వ తేదీన ఎందుకు ప్రకటించి జమ చేస్తారని, అకస్మాత్తుగా సమ్మర్ స్పెషల్ ప్యాకేజీ ఎందుకు ప్రవేశపెట్టారని అడిగారు."కొత్త సమ్మర్ ప్రత్యేక ప్యాకేజీ రూ. 2000 అని అకస్మాత్తుగా ఎలా ప్రకటిం చారు? ఈ సంవత్సరం మాత్రమే వేసవి వస్తుందా ఏమిటి? సాధారణంగా ప్రతి నెల 15వ తేదీన జమ అయ్యే మహి ళల హక్కుల మొత్తాన్ని, ఈరోజు ప్రత్యే కంగా 13వ తేదీన ఎందుకు జమ చేసి ప్రకటిస్తున్నారు?" అని ఆయన ప్రశ్నించారు. ఆ ప్రకటన వెనుక అసలు కారణం తన పార్టీకి పెరుగుతున్న ప్రజా స్పందన, ముఖ్యంగా మహిళల్లో ఉన్న ఆదరణ అని విజయ్ ఆరోపించారు.

టీవీకేలో మహిళల్లో ఉన్న మద్దతు డీఎంకేలో భయాన్ని సృష్టించాయని విజయ్ పేర్కొన్నారు. "విజిల్ గుర్తుకు మహిళలు పెద్ద ఎత్తున చప్పట్లు కొట్టడం వల్ల భయం కలిగినట్లు ఉంది. వారిలో భయాన్ని నింపడమే మన గొప్ప విజయం. అంతేనా? బలవంతం వల్ల వారిని మంచి చేసేలా చేసే శక్తిమంతమైన రాజకీయ శక్తి కూడా మనమే. అంతేనా?" అని ఆయన ప్రశ్నించారు. డీఎంకేకు టీవీకే ప్రధాన ప్రత్యర్థిగా అవతరించిందని, ప్రభుత్వాన్ని చర్య తీసుకునేలా బలవంతం చేయగల ప్రజాశక్తి తన పార్టీ అని చెప్పారు.

# బంగ్లా ఎన్నికల్లో తారిఖ్ రహ్మాన్ కూటమి జోరు

**211 స్థానాల్లో ఘన విజయం - బీఎన్‌పీకి అధినేతకు ప్రధాని మోడీ అభినందనలు-**

**ఈ గెలుపు బంగ్లాదేశ్ ప్రజల విశ్వాసాన్ని నిరూపించిందన్న మోదీ - 'భారత్, బంగ్లా మధ్య సంబంధాలు బలోపేతం**



ఢాకా: బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్న వేళ బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ (బీఎన్‌పీ) కూటమి భారీ ఆధిక్యంతో ముందంజలో నిలిచింది. ఇప్పటివరకు వెలువడిన అనధికారిక ఫలితాల ప్రకారం బీఎన్‌పీ నేతృత్వంలోని కూటమి 211 నియోజకవర్గాల్లో విజయం సాధిస్తూ ప్రభుత్వం ఏర్పాటు దిశగా దూసుకెళ్తోంది. మెజారిటీకి అవసరమైన సగం మార్క్‌ను దాటే స్థాయిలో సీట్లు సాధించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.అదే సమయంలో మొత్తం 299 పార్లమెంటు స్థానాలకు జరిగిన పోలింగ్‌లో మిత్రపక్షాలతో కలిపి 211 స్థానాల్లో విజయం సాధించినట్లు పార్టీ ప్రకటించింది. ఈ క్రమంలో బీఎన్‌పీ ఛైర్‌పర్సన్ ఖాలిదా జియా కుమారుడైన తారిఖ్ రహ్మాన్ నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్నట్లు వెల్లడించింది. ఇక, జమాత్-ఎ-ఇస్లామీ పార్టీ 70 స్థానాల్లో విజయం సాధించింది.అయితే ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఓట్ల లెక్కింపు కొనసాగుతుండగా, అధికారిక ఫలితాలను బంగ్లాదేశ్ ఎన్నికల కమిషన్ త్వరలో ప్రకటించనుంది. ఈసారి ఎన్నికల్లో బీఎన్‌పీ ఛైర్మన్ తారిఖ్ రహ్మాన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మాజీ ప్రధాని ఖాలిదా జియా కుమారుడైన ఆయన పోటీ చేసిన స్థానాల్లో ఘన విజయం సాధించినట్లు అనధికారిక సమాచారం. ముఖ్యంగా బోగురా-6 (సదర్) నియోజకవర్గంలో ఆయన సమీప ప్రత్యర్థిపై భారీ మెజారిటీతో గెలుపొందినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. మొత్తం 151 పోలింగ్ కేంద్రాల్లో 150 కేంద్రాల లెక్కింపు పూర్తయ్యాకే విజయం ఖాయమైంది.

**సంబరాలు వద్దంటూ సూచన :** అయితే ఈ విజయోత్సవాల మధ్య బీఎన్‌పీ శ్రేణుల్లో సంతాప వాతావరణం నెలకొంది. ఎన్నికలకు ముందు ఖాలిదా జియా మరణించడంతో తారిఖ్ రహ్మాన్ పార్టీ కార్యకర్తలకు సంబరాలు నిర్వహించవద్దని సూచించారు. శుక్రవారం జుమ్మా నమాజ్ అనంతరం ఖాలిదా జియా ఆత్మశాంతి కోసం ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు. దీంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు గౌరవ సూచకంగా వేడుకలను వాయిదా వేశారు.

**చరిత్రలోనే కీలక మలుపుగా :** ఈ ఎన్నికలు బంగ్లాదేశ్ రాజకీయ చరిత్రలో కీలక మలుపుగా భావిస్తున్నారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఖాలిదా జియా -- షేక్ హసీనా మధ్య రాజకీయ పోటీకి ఇది ముగింపు పలికే ఎన్నికలుగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఖాలిదా జియా మరణం, మరోవైపు షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీపై నిషేధం ఉండటం ఈ ఎన్నికలకు ప్రత్యేక ప్రాధాన్యం తెచ్చింది. దీంతో దేశం కొత్త రాజకీయ అధ్యాయంలోకి అడుగుపెడుతోందన్న భావన వ్యక్తమవుతోంది.ఇక ఈ ఎన్నికలతో పాటు సంస్కరణలపై ప్రజాభిప్రాయ సేకరణ కూడా నిర్వహించడం విశేషం. మహమ్మద్ యూనస్ ప్రభుత్వం రూపొందించిన నేషనల్ చార్టర్ 2025 పేరిట 84 అంశాలతో కూడిన సంస్కరణల ప్యాకేజీపై ప్రజల అభిప్రాయాన్ని కోరారు. పాలన, ఆర్థిక వ్యవస్థ, ప్రజాస్వామ్య బలోపేతం వంటి రంగాల్లో మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా ఈ ప్రతిపాదనలు రూపొందించినట్లు ప్రభుత్వం తెలిపింది. మొత్తంగా చూస్తే, బీఎన్‌పీ కూటమి స్పష్టమైన ఆధిక్యంతో ముందుకు సాగుతుండటంతో బంగ్లాదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడటం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. అధికారిక ఫలితాల ప్రకటన తర్వాత దేశ రాజకీయ భవిష్యత్తు మరింత స్పష్టతకు రానుంది. బంగ్లాదేశ్ ప్రజల తీర్పు కొత్త మార్పులకు దారితీస్తుందా అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికల తీర్పును గుర్తించినందుకు భారత ప్రధాని మోదీకి పిఎన్ పి శుక్రవారం కృతజ్ఞతలు తెలిపింది. ఈ విజయంతో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, 2026 ఎన్నికలకు చీఫ్ కోఆర్డినేటర్ నజ్రుల్ ఇస్లాం ఖాన్ మీడియాతో మాట్లాడారు."మా నాయకుడు తారిక్ రెహ్మాన్ను అభినందించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. మా పార్టీ తరపున కూడా ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. మా నాయకుడు తారిక్ నాయకత్వంలో, బంగ్లా- భారత్ దేశ ప్రజల మధ్య సంబంధాలు బలోపేతం అవుతాయని మేం విశ్వసిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు.

**పిఎన్ పి కి అభినందనలు తెలిపిన మోదీ :** ఇదిలా ఉండగా, బంగ్లాదేశ్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన బంగ్లా నేషనలిస్టు పార్టీ-( కి భారత ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. నిర్ణయాత్మక విజయం సాధించిన బీఎన్పీ నేత తారిఖ్ రహ్మాన్‌కు ఆయన అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్లో ఆయన పోస్ట్ చేశారు. బంగ్లాదేశ్ ప్రజల విశ్వాసాన్ని ఈ విజయం నిరూపించిందన్నారు. ఇరుదేశాల ఉమ్మడి అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు రెహ్మాన్‌తో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నట్లు మోదీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య, ప్రగతిశీల, సమ్మిళిత బంగ్లాదేశ్‌కు భారత్ మద్దతుగా ఉంటుందని ఆయన వెల్లడించారు. బహుముఖ సంబంధాల బలోపేతం కోసం ఇరుదేశాలు కృషి చేయాలని ప్రధాని పిలుపునిచ్చారు.

తారిఖ్ రెహ్మాన్ విజయంపై స్పందించిన కాంగ్రెస్ : మరోవైపు, బంగ్లా పార్లమెంటరీ ఎన్నికల్లో విజయం సాధించినందుకు బిఎన్ పి ని కాంగ్రెస్ అభినందించింది. బంగ్లాదేశ్ ప్రాంత స్థిరత్వం, శాంతి కోసం భారత మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అన్నారు. 2024 చెలరేగిన హింసాత్మక ఘటనల అనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ విజయం సాధించిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్లో పోస్ట్ చేశారు. "బంగ్లాదేశ్‌లో పార్లమెంటరీ ఎన్నికల్లో విజయం సాధించినందుకు భారత జాతీయ కాంగ్రెస్ తరపున, తారిఖ్ రహ్మాన్, దీచ్పా పార్టీని నేను అభినందిస్తున్నాను." అని ఖర్గే రాసుకొచ్చారు.

**సిఎన్ పి విజయంపై స్పందించిన పాక్ :** అదే విధంగా, బంగ్లా సార్వత్రిక ఎన్నికల్లో అద్భుతమైన విజయాన్ని సాధించిన తారిఖ్ రెహ్మాన్కు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అభినందనలు తెలిపారు. "బంగ్లాదేశ్‌లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీఎన్పీ పార్టీని విజయం వైపు నడిపించినందుకు తారిఖ్ రెహ్మాన్కు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నా. ఎన్నికలను విజయానికి సహకరించిన బంగ్లాదేశ్ ప్రజలను కూడా నేను అభినందిస్తున్నాను. మా చారిత్రాత్మక, బహుముఖ ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి, శాంతి, స్థిరత్వం, అభివృద్ధి అనే ఉమ్మడి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి మేం సిద్ధంగా ఉన్నాం. కొత్త నాయకత్వంతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నాం" అని ఆయన ఎక్స్లో రాసుకొచ్చారు.




# పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా

**మార్చి 9న మళ్లీ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం**



న్యూఢిల్లీ : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి దశ శుక్రవారంతో ముగిసింది. మూడు వారాల విరామం తర్వాత మళ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 9న ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్డెట్‌ను ప్రవేశపెట్టారు. అనంతరం బడ్జెట్‌పై రాజ్య సభ, లోక్‌సభలో వాడీవేడీగా చర్చలు జరిగాయి. భారత్- యూఎస్ ట్రేడ్ డీల్, ప్రచురితం కాని ఆర్మీ మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణె రాసిన పుస్తకంలోని అంశాలను లోక్‌సభలో రాహుల్ గాంధీ ప్రస్తా వించడం వంటి విషయాలు దిగువ సభను కుదిపేశాయి. రాజ్యసభ శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎగువ సభలో జీరో, క్వశ్చన్ అవర్ నడిచాయి. ఆ తర్వాత రాజ్యసభ మార్చి 9కి వాయిదా పడింది. అలాగే లోక్‌సభ 11 గంటలకు ప్రారంభం కాగానే ఎప్‌స్టీన్ ఫైల్స్ అంశం లోక్‌సభను కుదిపేసింది. ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరీ రాజీనామా చేయాలని విపక్ష సభ్యులు సభలో నినాదాలు చేశారు. ఈ క్రమంలో లోక్‌సభలో గందరగోళం నెలకొంది. దీంతో సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. ఆ తర్వాత దిగువ సభ కూడా మార్చి 9కి వాయిదా పడింది.

**కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరీ రాజీనామాకు డిమాండ్ :** అలాగే పార్లమెంటు భవన సముదాయంలోని మకర్‌ద్వార్ వెలుపల కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు విపక్ష పార్టీ ఎంపీలు. ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న హర్దీప్ సింగ్ పూరీ తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శన సమయంలో విపక్ష ఎంపీలు పూరీకి వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. జనవరి 28న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. సమావేశాల ప్రారంభమైన రోజే (జనవరి 28న) పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. అలాగే జనవరి 29న ఆర్థిక సర్వేను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అయితే ఈ సమావేశాలు ప్రారంభం నుంచి వాడీవేడీగా జరిగాయి. జనవరి 28న ప్రారంభమైన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి దశ శుక్రవారంతో ముగియగా, రెండో దశ మార్చి 9న ప్రారంభం కానుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో దశ ఏప్రిల్ 2తో ముగియనుంది.

**వాడీవేడీగా చర్చలు :** ఆర్మీ మాజీ చీఫ్ ఎంఎం నరవణె రాసిన పుస్తకం లోక్‌సభను కుదిపేసింది. ఈ బుక్‌ను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభకు తీసుకొచ్చి అందులోని అంశాలను ప్రస్తావించారు. ఈ పుస్తకాన్ని ప్రధాని మోదీకి అందిస్తానంటూ రాహుల్ పేర్కొనడం సభలో గందరగోళం నెలకొంది. ప్రచురితం కాని పుస్తకంలోని అంశాలను సభలో ఎలా ప్రస్తావిస్తారని రాహుల్‌పై బీజేపీ మండిపడింది. రాహుల్ తీరును తప్పుపట్టింది.

**కుదిపేసిన ట్రేడ్ డీల్ :** అలాగే భారత్- అమెరికా ట్రేడ్ డీల్ అంశం కూడా పార్లమెంట్‌ను కుదిపేసింది. ముఖ్యంలో లోక్‌సభలో రాహుల్ గాంధీ ఈ అంశాన్ని లేవనెత్తారు. ఈ డీల్ ద్వారా ప్రధాని మోదీ దేశాన్ని అమ్మేశారని ఆరోపించారు. అలాగే మోదీ అమెరికాకు సరెండర్ అయిపోయారని విమర్శించారు. ఈ వాణిజ్య ఒప్పందం వల్ల భారతీయ రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆక్షేపించారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ గురించి కూడా ప్రస్తావించారు.

**రాహుల్‌పై విరుచుకుపడ్డ బీజేపీ నాయకులు :** అయితే రాహుల్ వ్యాఖ్యలకు బీజేపీ నేతలు కౌంటర్ వేశారు. దేశాన్ని అమ్మింది కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీయే సర్కారే తప్పిస్తే మోదీ కాదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) వంటివాటికి పేదల, రైతుల ప్రయోజనాలను అమ్మేసింది కూడా హస్తం పార్టీయేనని ఆరోపించారు. దేశాన్ని అమ్మడానికి, కొనడానికి ఎవరూ సాహసం చేయలేరని, అలాంటివారు ఇంతవరకు పుట్టలేదన్నారు. మరోవైపు, దేశం అభివృద్ధిపథంలో ఉండడాన్ని కాంగ్రెస్ ఓర్చుకోలేకపోతోందని అందువల్లే ఆ పార్టీ నేతలు ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. అలాగే దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్న రాహుల్‌పై 'సబ్‌స్టాంటివ్ మోషన్'ను ప్రవేశపెట్టానని బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే పేర్కొన్నారు.

# అమెరికా విడుదల చేసిన ఇండియా మ్యాప్ తొలగింపు

**పాకిస్థాన్ విజ్ఞప్తితో మ్యాప్ తొలగించిన అమెరికా**

**ఇటీవల భారత్‌తో డీల్ సందర్భంగా విడుదల చేసిన మ్యాప్**



న్యూఢిల్లీ : ఇటీవల భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం జరిగింది. ఇరు దేశాలు ముసాయిదా విడుదల చేశాయి. ఈ సందర్భంగా అమెరికా.. ఇండియా మ్యాప్‌ను విడుదల చేసింది. జమ్మూకాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమేనని తేల్చి చెప్పింది. అలా భారత్ మ్యాప్ విడుదల చేసిందో లేదో దాయాది దేశం పాకిస్థాన్ గగ్గోలు పెట్టింది. వెంటనే అమెరికా నాయకత్వంతో సంప్రదింపులు జరిపి మ్యాప్‌ను తొలగింపజేసింది. అమెరికా.. ఇండియా మ్యాప్‌ను తొలగించినట్లుగా పాకిస్థాన్ ప్రకటించింది. దిద్దుబాటును స్వాగతిస్తున్నట్లు వెల్లడించింది.దమీడియా సమావేశంలో పాకిస్థాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి తాహిర్ అంద్రాబి మాట్లాడుతూ.. ఇస్లామాబాద్.. అమెరికా అధికారులను సంప్రదించి మ్యాప్‌ను తొలగించమని కోరిందని.. ఇది కాశ్మీర్‌పై దీర్ఘకాల వైఖరికి ఇబ్బందిని కలిగించిందని చెప్పారు. చట్టవిరుద్ధమని భావించిన అమెరికా వెంటనే మ్యాప్ తొలగించినట్లుగా పేర్కొన్నారు.

# 25 శాతం టోల్ ఫీజుల తగ్గింపు..!

**ఫిబ్రవరి 15 నుండి ఎక్స్‌ప్రెస్‌వేలపై తక్కువ రుసుము**



న్యూఢిల్లీ : నగరాల మధ్య ప్రయాణించేటప్పుడు సమయాన్ని మాత్రమే కాకుండా ఇంధనం, డబ్బును కూడా ఆదా చేయడానికి దేశవ్యాప్తంగా ఎక్స్‌ప్రెస్‌వేల నెట్‌వర్క్‌ను నిర్మిస్తున్నారు. అయితే ఎక్స్‌ప్రెస్‌వే వినియోగదారులను ఇబ్బంది పెట్టే ఒక విషయం టోల్ పన్ను. ఈ రోడ్లు సాధారణంగా ఒకే దూరానికి హైవే టోల్‌ల కంటే 25 శాతం ఎక్కువ వసూలు చేస్తాయి. అయితే ప్రభుత్వం నిబంధనలలో మార్పును ప్రకటించింది. ఫిబ్రవరి 15 నుండి ఎక్స్‌ప్రెస్‌వేలు తక్కువ రుసుమును వసూలు చేస్తాయి. పాక్షికంగా పనిచేసే జాతీయ ఎక్స్‌ప్రెస్‌వేల వినియోగదారులకు టోల్ ఛార్జీలను తగ్గించడానికి ప్రభుత్వం జాతీయ రహదారి టోల్ నిబంధనలను సవరించింది. సవరించిన నియమాలు ఫిబ్రవరి 15 నుండి అమల్లోకి వస్తాయని రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ తెలిపింది. జాతీయ రహదారి రుసుము నియమాలు, 2008కి సవరణలను ప్రభుత్వం నోటిఫై చేసిందని ప్రకటనలో తెలిపింది.

# విజయ్ ర్యాలీలో మరో విషాదం..

**కరూర్ ఘటన తర్వాత మళ్ళీ సేలంలో..**



చెన్నై: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తమిళగ వెట్రి కళగం అధినేత, నటుడు విజయ్ సేలంలో నిర్వహిస్తున్న ర్యాలీలో మరోసారి విషాదం చోటుచేసుకుంది. ఈ ర్యాలీలో పాల్గొన్న ఒక వ్యక్తి గుండెపోటుతో లేదా తొక్కిసలాట వంటి పరిస్థితుల కారణంగా మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. విజయ్‌ను చూసేందుకు భారీగా తరలివచ్చిన అభిమానుల రద్దీ, వేడి వాతావరణం కారణంగా ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. సాలెం ర్యాలీలో మృతి చెందిన వ్యక్తి మరణానికి డిహైడ్రేషన్ (నిర్జలీకరణం) కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. మృతుడు ఇటీవల ఆంజియోగ్రామ్ (గుండె చికిత్స) చేయించుకున్నట్లు సమాచారం. ఎండ తీవ్రత, జనసందోహం మధ్య శారీరక శ్రమ తట్టుకోలేక ఆయన మరణించినట్లు తెలుస్తోంది. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.గతంలో కూడా విజయ్ నిర్వహించిన కరూర్ ర్యాలీలో సుమారు 41 మంది మృతి చెందిన ఘటన మరువక ముందే, ఇప్పుడు సేలం ర్యాలీలో మరో ప్రాణం పోవడం ఆ పార్టీ శ్రేణుల్లో తీవ్ర ఆందోళన నింపింది.




# నేషనల్ ట్రావెల్ మార్ట్

**ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో కొత్త అధ్యయనానికి నాంది**

**● టూర్ ఆపరేటర్లే ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి బ్రాండ్ అంబాసిడర్లు అని మంత్రి దుర్గేష్ వెల్లడి**

**● గడిచిన 18 నెలల్లో రూ.20,088 కోట్ల పెట్టుబడులు, 1.22 లక్షల ఉద్యోగాల సృష్టి ● 'స్వర్ణాంధ్ర విజన్ 2047' దిశగా పర్యాటక రంగం పరుగులు పెడుతోందని మంత్రి దుర్గేష్ వెల్లడి**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి 'నేషనల్ ట్రావెల్ మార్ట్' కేవలం ఒక సమావేశం కాదు.. ఇది ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో ఒక సరికొత్త అధ్యయనానికి నాంది అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఫిబ్రవరి 13, 14 తేదీల్లో విశాఖలో నిర్వహిస్తున్న ఈ మెగా టూరిజం మార్ట్‌లో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ యొక్క తీరప్రాంతం, గిరిజన ప్రాంతాలు, వారసత్వ ప్రదేశాలు మరియు ఎకో-అడ్వెంచర్ టూరిజంను ప్రదర్శించడం, దేశీయ పర్యాటకాన్ని పెంచడమే లక్ష్యంతో టూర్ ఆపరేటర్లు, హోటల్ గ్రూప్ లు, ట్రావెల్ నిపుణులతో నిర్వహించిన సమావేశంలో పర్యాటక రంగం అభివృద్ధిలో టూర్ ఆపరేటర్ల ప్రాముఖ్యతను వివరిస్తూ టూర్ ఆపరేటర్లే మా బ్రాండ్ అంబాసిడర్లు అన్న మంత్రి దుర్గేష్ వ్యాఖ్యలతో హర్షధ్వానాలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కేవలం ఆధ్యాత్మిక వారసత్వానికే కాకుండా, పరివర్తన మరియు ఆవిష్కరణలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోందని అన్నారు. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య పుట్టిన ఈ నేల పట్ల రాష్ట్రం గర్వపడుతోందని తెలిపారు. ఛత్తీస్‌గఢ్ సంస్కృతిని, రామాయణ కాలం నాటి దండకారణ్య విశేషాలను ప్రస్తావిస్తూ, పొరుగు రాష్ట్రాలతో సమన్వయానికి ప్రాధాన్యతనిచ్చారు. కేంద్రం సహకారంతో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పర్యాటక రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు. నూతన పర్యాటక పాలసీ 2024-29,పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా, సబ్సిడీలు, ఎస్జీఎస్టీ రీయింబర్స్‌మెంట్, స్టాంపు డ్యూటీ మినహాయింపులతో ఇన్వెస్టర్లకు పెద్దపీట వేస్తున్నామన్నారు. కేవలం 18 నెలల్లో రూ.20,088 కోట్ల విలువైన 117 ప్రాజెక్టులకు ఒప్పందాలు జరిగాయని, దీని ద్వారా 1,22,637 ఉద్యోగాల సృష్టికి మార్గం సుగమమైందని వెల్లడించారు. తద్వారా హోటల్స్, రిసార్ట్స్, థీమాటిక్ పార్క్ లు తదితరాలు పెద్దఎత్తున ఏర్పాటు చేయడానికి పెట్టుబడిదారులు ముందుకు వచ్చారన్నారు. కేవలం 'ఈజ్ ఆఫ్ డూయింగ్' మాత్రమే కాకుండా, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్' ద్వారా సింగిల్ విండో విధానంలో అనుమతులు జారీ చేస్తున్నామని స్పష్టం చేశారు. సరళీకృత విధానాలు, సింగిల్ విండో క్లియరెన్స్, ఇన్వెస్టర్ ఫెసిలిటేషన్ సెల్స్, రియల్-టైమ్ ట్రాకింగ్, పారదర్శకమైన భూ కేటాయింపులు నిర్ణీత కాలపరిమితిలో అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు.

టూర్ ఆపరేటర్లు - మా స్టోరీ టెల్లర్స్:మంత్రి దుర్గేష్

ఆంధ్రప్రదేశ్ అందాలను దేశ విదేశాల పర్యాటకులకు పరిచయం చేసే కథకులు, ప్రచారకర్తలు, నిర్వాహకులు టూర్ ఆపరేటర్లు అని మంత్రి దుర్గేష్ కొనియాడారు.. "ప్రభుత్వం పునాది వేస్తే, టూర్ ఆపరేటర్లు దానికి ప్రాణం పోస్తారు. మీరు కేవలం వ్యాపారవేత్తలు కాదు, మా రాష్ట్ర అందాలను ప్రపంచానికి వినిపించే స్టోరీ టెల్లర్స్" అని మంత్రి దుర్గేష్ కొనియాడారు. టూర్ ఆపరేటర్లే ప్రభుత్వానికి, మార్కెట్ డిమాండ్‌కు మధ్య వారధి అని, వారే మా అసలైన రాయబారులని పేర్కొన్నారు.ప్రభుత్వం కొత్త సర్క్యూట్‌లను, క్రూయిజ్‌లను లేదా హోమ్‌స్టే నమూనాలను ప్రవేశపెట్టినప్పుడు వాటిని మెరుగుపరిచి, ప్రమోట్ చేసినప్పుడే అవి విజయవంతమవుతాయన్నారు. ప్రభుత్వ విజన్‌ను పర్యాటక ప్యాకేజీలుగా, మధుర జ్ఞాపకాలుగా మార్చే శక్తి టూర్ ఆపరేటర్లకు ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు టూర్ ఆపరేటర్లు చేతులు కలిపినప్పుడే పర్యాటకం వర్ధిల్లుతుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శించాలని కోరారు.తద్వారా ఇన్ బౌండ్ టూరిజంను పెంచాలని సూచించారు. సృజనాత్మకత, సంస్కృతి, సామాజిక ప్రభావాల అద్భుత కలయికతో టూర్ ఆపరేటర్లు, ఇన్వెస్టర్లు మరియు భాగస్వాములు అందరం కలిసి ఆంధ్రప్రదేశ్‌ను భారత్‌లోనే అత్యంత శక్తివంతమైన పర్యాటక కేంద్రంగా (భారతదేశపు ఎక్స్‌పీరియన్స్ క్యాపిటల్) తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు.

భవిష్యత్తు ప్రణాళికలు:

విశాఖ నుండి అరకు వరకు త్వరలో కారవాన్ టూరిజం ప్రారంభిస్తామని, గ్రామీణ సంస్కృతిని పరిచయం చేసేలా హోమ్‌స్టేలు, బెడ్ అండ్ బ్రేక్ ఫాస్ట్ పాలసీ, టెంట్ సిటీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. త్వరలో రాబోయే మైస్, ఫిల్మ్ టూరిజం పాలసీలు అసెట్-లైట్ మోడల్ పెట్టుబడులకు ఊతమిస్తాయని భావిస్తున్నామన్నారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి కుంభమేళా తరహాలో టెంట్ సిటీలను సిద్ధం చేస్తామన్నారు. రాష్ట్రం కేవలం టెంపుల్ టూరిజానికే పరిమితం కాకుండా ఎకో, అడ్వెంచర్, క్రూయిజ్, రివర్, అగ్రి, హెరిటేజ్, మెడికల్ మరియు వెల్ నెస్ టూరిజంకు పెద్దపీట వేస్తోందని వివరించారు. మన రాష్ట్రం పర్యాటక రంగంలో ఒక 'స్టార్టప్' లాంటిది. ఇక్కడ వేగం, కొత్త ఆలోచనలు, అద్భుతమైన వృద్ధికి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు.

డిజిటల్ విప్లవం - పర్యాటక భాగస్వామ్యుల కోసం ఏపీటీపీ ప్రారంభం:

పర్యాటక భాగస్వాముల కోసం ఆంధ్రప్రదేశ్ ట్రావెల్ పార్ట్ నర్ రిజిస్ట్రేషన్ అనే డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను మంత్రి దుర్గేష్ ప్రారంభించారు. ఇది పారదర్శకతను పెంచడమే కాకుండా,పర్యాటక శాఖతో నేరుగా సమన్వయం, డేటా అనలిటిక్స్ మరియు అంతర్జాతీయ వేదికలపై ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంటుందని ఆకాంక్షించారు. అలాగే 100కు పైగా 'అనుభవ కేంద్రాల' ద్వారా 20,000 మంది కళాకారులకు ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. 20 కొత్త ఎక్స్ పీరియన్స్ సెంటర్లను వృద్ధి చేస్తున్నామన్నారు.తద్వారా పర్యాటకులకు లీనమయ్యేలా, అత్యంత ప్రామాణికమైన, ప్రత్యక్ష సాంస్కృతిక అనుభూతులు అందిస్తామని పేర్కొన్నారు.

వికసిత్ భారత్ 2047 మాదిరి ఏపీలో స్వర్ణాంధ్ర విజన్ 2047 దిశగా కృషి:మంత్రి దుర్గేష్

తమ టూరిజం పాలసీ స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాన్ని చేరేలా రూపొందించామని మంత్రి దుర్గేష్ వివరించారు. పర్యాటక రంగంలో పెద్దఎత్తున ఉద్యోగాల కల్పన చేయడం, ఎకానమీ పురోగతికి తోడ్పాటు అందించడమే తమ ధ్యేయమన్నారు. సీఎం చంద్రబాబునాయుడు అన్నట్లు భవిష్యత్ లో ఒకే ఒక ఇజం ఉంటుంది అదే టూరిజం అని మంత్రి దుర్గేష్ ఉద్ఘాటించారు.దీంతో సభలో చప్పట్లు మారుమ్రోగాయి. పర్యాటక శాఖ ఉన్నతాధికారులు, అధికారులు ఇన్వెస్టర్లకు సరైన మార్గదర్శకత్వం అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పర్యాటక రంగానికి సంబంధించిన అన్ని అంశాలను పబ్లిక్ డొమైన్ లో ఉంచామన్నారు. స్నేహపూర్వక పర్యాటక పాలసీ ద్వారా ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం ఇప్పుడే పుంజుకుంటోందన్నారు. ఈ ప్రయాణంలో టూర్ ఆపరేటర్లు భాగస్వాములు కావాలని కోరుతున్నానని అన్నారు. మన భాగస్వామ్యం ద్వారానే ఆంధ్రప్రదేశ్‌లోని మారుమూల అందాలను కూడా పర్యాటక మ్యాప్‌లోకి తీసుకురాగలమని భావిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా అరకు కాఫీని ప్రమోట్ చేస్తున్నామన్నారు. అరకు రుచిని చూడాలని కోరారు. పర్యాటకుడు ఒకరోజు పర్యాటక ప్రాంతానికి వస్తే కనీసం 3-5 రోజులు ఉండేలా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. భిన్నత్వంలో ఏకత్వం తమ అభిమతం అన్నారు. ఏపీ కేవలం తాము మాత్రమే బాగుపడాలని కోరుకోవడం లేదని అందరూ బాగుపడాలని తమ ఉద్దేశమన్నారు. ఈ సందర్భంగా సర్వేజనా సుఖినోభవంతు, సకలజానాభివృద్ధే తమ లక్ష్యం, వసుధకై కుటుంబంగా ప్రపంచం ఉండాలన్న వ్యాఖ్యలు ఆసక్తిని కలిగించాయి. ఆంధ్రప్రదేశ్ 'అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఒక నూతన మైలురాయి అని వక్తలు పేర్కొన్నారు.

# నేడే రాష్ట్ర బడ్జెట్

**● ఆర్థిక సవాళ్ళ మధ్య నేడు శాసన సభ కు 2026-27 రాష్ట్ర బడ్జెట్**

**● గత ఏడాది కంటే 5 నుంచి 10 శాతం మధ్య పెరగనున్న బడ్జెట్**

**● రూ. 3.38 లక్షల కోట్ల నుంచి రూ. 3.48 లక్షల కోట్ల మధ్యే ఉండనున్నబడ్జెట్**

**● సంక్షేమం, అభివృద్ధి పనులకు పెద్ద పీట వేసే అవకాశం ● జనవరి నెలాఖరు వరకు రూ. 1,40,540 కోట్లు రాష్ట్ర రెవెన్యూ రాబడి ● 10 శాతానికి మించి రాని రాబడులు**




రాష్ట్రం పునరుద్ధరణ నుంచి ప్రగతి వైపు అడుగులు వేస్తున్న ఆర్థికంగా ఇంకా సుస్థిరం కావాల్సి ఉంది. పాత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక సంక్షోభాల నుంచి బయటపడి ఊపిరి పీల్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్న సమయంలోనే ప్రభుత్వం మూడో బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. శనివారం (నేడు) ప్రస్నోత్తరాలు, సున్య ఘట్టం ముగిసాక ఉదయం 11 గంటలకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 2026-27 వార్షిక బడ్జెట్ ను శాసన సభకు సమర్పించనున్నారు. బడ్జెట్ రూ. 3 లక్షల, 38 కోట్ల నుంచి 3 లక్షల 48 కోట్ల మధ్య ఉండనున్నట్లు సమాచారం.

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : అసెంబ్లీలో నేడు ప్రవేశపెట్టబోయే వార్షిక బడ్జెట్ కసరత్తు కొలిక్కి వచ్చింది. ఆర్థిక శాఖ అధికారులు దీనికి తుది రూపం ఇచ్చారు. . ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రేపు సమర్పించబోయే బడ్జెట్ స్వరూపం ఇంతకు ముందుతో పోలిస్తే పెద్దగా మారే అవకాశాలు కనిపించడం లేదు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 3,22,359.33 కోట్ల అంచనాలతో బడ్జెట్ సమర్పించారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఇది 3 లక్షల 35 కోట్ల నుంచి 3 లక్షల 48 కోట్ల మధ్య ఉండొచ్చని అంచనాలు ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 3,22,350 కోట్లకు బడ్జెట్ సమర్పించిన ఇంత వరకు ఖర్చు 2 లక్షల,40 కోట్ల వరకే ఉందని ఆర్థిక శాఖ వర్గాల అంచనా. జనవరి నెలాఖరు వరకు ఏపీ రెవెన్యూ రాబడి లక్ష 40,540 కోట్లుగా ఉందని ఆర్థిక శాఖ అధికారులు అధికారికంగా వెల్లడించారు. ఇందుకు బహిరంగ మార్కెట్ రుణాలు కలిపి ప్రస్తుతం ఖర్చులు కొలికొస్తాయి. 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తం మీద ఖర్చు సవరించిన అంచనాల ప్రకారం రూ. 2,40,500 కోట్లుగా బడ్జెట్ లెక్కలు పేర్కొంటున్నాయి. నేటి బడ్జెట్ లో అసలు వాస్తవంగా ఎంత ఖర్చు పెట్టారనే లెక్కలు తేలుతాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కిందటి ఆర్థిక సంవత్సరం తరహాలోనే ఉంది. రాబడులు 10 శాతానికి మించి పెరిగే అవకాశాలు కనిపించడం లేదు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి అంచనాల ఆధారంగా బహిరంగ మార్కెట్ రుణాలకు మరికొంత ఆస్కారం ఉండొచ్చు. సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పథకాలు దాదాపు పాత ఆర్థిక సంవత్సరం తరహాలోనే కొనసాగే ఆస్కారం కనిపిస్తోంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను చూస్తే కిందటి ఆర్థిక సంవత్సరం బడ్జెట్ స్వరూపంతో పోలిస్తే 5 నుంచి 10 శాతం మధ్య పెరుగుదలకు ఆస్కారం ఉంటుందనేది అంచనా. సూపర్ సిక్స్ పథకాల అమలుకు ప్రభుత్వం బడ్జెట్ లో తొలి ప్రాధాన్యం ఇవ్వనుంది. ఈ పథకాల కోసం ఏడాదికి 33 వేల కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారు. దీంతో పాటు సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయం, ఆరోగ్యం, గ్రామాల అభివృద్ధి, విద్యకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. జీతాలు, పెన్షన్ల చెల్లింపులకు రాష్ట్ర సొంత రాబడి సరిపోతోంది. ఇవి కాక అప్పుల అసలు, వడ్డీలు కలిపి చెల్లించేందుకు ఏడాది మొత్తానికి ఎంత లేదన్నా సుమారు 60 వేల కోట్ల వరకు ఖర్చు అవుతోంది. ఇతర రెవెన్యూ వ్యయాలు పెరిగిపోతున్నాయి. రెవెన్యూ రాబడి లోపు రెవెన్యూ ఖర్చును పరిమితం చేసే పరిస్థితులు అనేక ఏళ్లుగా కనుమరుగయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ రెవెన్యూ లోటు అంచనాలకు మించి ఉన్నాయని తాజా కాగ్ లెక్కలు విశదీకరిస్తున్నాయి. బడ్జెట్ కసరత్తుకు ముందు ఆర్థిక శాఖ బడ్జెట్ మార్గదర్శకాలు విడుదల చేసింది. ప్రతి ప్రభుత్వ శాఖ నుంచి ఆయా ప్రధాన హెడ్ల పరంగా ఎంత బడ్జెట్ అవసరమో ఆ ప్రతిపాదనలు స్వీకరించింది. ఆయా ప్రభుత్వ శాఖలు తమ అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులకు ప్రతిపాదనలు సమర్పించారు. అంతకు ముందు సంవత్సరం ఎంత బడ్జెట్ ఇచ్చారు? ఆయా శాఖలు ఎంత మేరకు ఖర్చు చేశాయి? ఏ ఏ విభాగాల్లో ఎక్కువ ఖర్చు అయింది? ఎక్కడ తక్కువ ఖర్చు అయింది అనే అంశాల ప్రాతిపదికన అయింది, ఎక్కడ తక్కువ ఖర్చు అయింది అనే అంశాల ప్రాతిపదికన కొత్త బడ్జెట్ రూపొందుతుంది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్ని ప్రభుత్వ శాఖల మంత్రులు, కార్యదర్శులతో ఇప్పటికే సమీక్షలు పూర్తి చేశారు. వారి అవసరాలు, ప్రభుత్వ ఆర్థిక పరిస్థితుల మధ్య సమన్వయం సాధించే దిశగా బడ్జెట్ అడుగులు పడేలా ప్రయత్నిస్తున్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు కలిపి వచ్చే ఆర్థిక సంవత్సరంలో దాదాపు 5 లక్షల కోట్లు అవసరమని తమ ప్రతిపాదనలు సమర్పించాయి. అనవసర ఖర్చులు తగ్గించి బడ్జెట్ అంకెలు రూపుదిద్దుకుంటున్నాయి.

# హెరిటేజ్ మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్న వైసీపీ

**● హెరిటేజ్ ఇప్పటి వరకు ఏ ప్రభుత్వానికి,దేవాలయానికి నెయ్యి సరఫరా చేయలేదు.**

**● తప్పుడు కథనాలు ప్రచురిస్తున్న దిన పత్రిక ● స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ పి.కుటుంబరావు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : హెరిటేజ్ ఫుడ్స్‌పై వైసీపీ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అబద్ధాలు, కల్పిత కథలతో కూడినవేనని స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ పి. కుటుంబరావు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఒక పత్రికలో ప్రచురించిన కథనం పూర్తిగా ఫిక్షన్ రైటింగ్ తప్ప వాస్తవాలు ఏమీ లేవని విమర్శించారు. ప్రజలు చదివేది నిజమా కాదా అన్న కనీస బాధ్యత లేకుండా వార్తలు వండివార్చడం బాధాకరమన్నారు.. హెరిటేజ్ సంస్థ తన చరిత్రలో ఎప్పుడూ ఏ ప్రభుత్వానికి, ఏ దేవాలయానికి లేదా ఏ ఇతర కంపెనీకి నెయ్యిని సప్లై చేయలేదు. హెరిటేజ్ కేవలం తన సొంత బ్రాండ్ పేరుతో నేరుగా మార్కెట్లో వినియోగదారులకు మాత్రమే నెయ్యిని అమ్ముతుంది. లేని సప్లైని ఉన్నట్టుగా చూపించడం సాక్షి పత్రిక విజ్ఞతకే వదిలేస్తున్నాం. హెరిటేజ్ వెబ్‌సైట్ నుండి ఒక ఫోటోను తీసుకుని, అందులో ఒక కాలమ్‌ను ఉద్దేశపూర్వకంగా తొలగించి (ఎడిట్ చేసి) సాక్షి ప్రచురించింది. ఇందాపూర్ డైరీ అనేది హెరిటేజ్ సంస్థకు కేవలం ఒక 'కో-మాన్యుఫ్యాక్చరింగ్' లొకేషన్ మాత్రమే. అక్కడ కేవలం స్కిమ్డ్ మిల్క్ పౌడర్, చీజ్, పన్నీర్ వంటివి మాత్రమే తయారవుతాయి. అక్కడ నెయ్యి తయారీ అసలు జరగదు. ఈ నిజాన్ని దాచిపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. హెరిటేజ్‌కు 22 యూనిట్లు ఉన్నాయని సాక్షి రాసింది, కానీ వాస్తవానికి ఉన్నవి 15 సొంత యూనిట్లు మాత్రమే. ఇవన్నీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, హర్యానా, మహారాష్ట్ర, తమిళనాడులో విస్తరించి ఉన్నాయి. వీటి వివరాలన్నీ సంస్థ వెబ్‌సైట్‌లో అత్యంత పారదర్శకంగా ఉన్నాయి. ఇందాపూర్ డైరీ (సోనాయ) అనేది దేశంలోనే అతిపెద్ద డైరీలలో ఒకటి. ఆసియాలోనే అతిపెద్ద స్ప్రే డ్రయర్ ప్లాంట్ వీరి సొంతం. బ్రిటానియా, హిందుస్థాన్ యూనిలివర్, పతంజలి వంటి అంతర్జాతీయ కంపెనీలే వీరి కస్టమర్లు. ఇలాంటి దిగ్గజ సంస్థను తక్కువ చేసి చూపుతూ సిండికేట్ ఆరోపణలు చేయడం హాస్యాస్పదం.

నెయ్యి ధరల విశ్లేషణ :ద్రవ్యోల్బణం కారణంగా దేశవ్యాప్తంగా నెయ్యి ధరలు పెరిగాయనే కనీస జ్ఞానం సాక్షి పత్రికకు లేదు. 2014-19 మధ్య: మార్కెట్ ధర ?260 - ?400 లోపు ఉంది. 2020-22 మధ్య: ధర ?600 - ?650కి పెరిగింది. 2026 (ప్రస్తుతం): ?600 నుండి ?750 వరకు ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గణాంకాల ప్రకారమే ధరలు పెరుగుతుంటే, అప్పట్లో తక్కువ ధరకు ఇచ్చిన పాత రేట్లను ఇప్పుడు ఎక్కువ ధరకు కోట్ చేస్తున్నారని చెప్పడం కేవలం రాజకీయ కుట్ర. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2020-22 మధ్య కాలంలో దేశంలో నెయ్యి ధర ?600 నుండి ?650 మధ్య ఉంది. కానీ కొన్ని సంస్థలు (ఏఆర్ డైరీ వంటివి) కేవలం ?360కే టీటీడీకి సరఫరా చేశాయంటే, అది ఎంత నాణ్యత లేని 'సింతటిక్ నెయ్యి' అయి ఉంటుందో ప్రజలే ఆలోచించాలి. తక్కువ ధరకే ఇస్తున్నారంటే అది గొప్పతనం కాదు, భక్తుల నమ్మకంతో ఆడుకోవడమే. 10 ఏళ్ల క్రితం ?300 ఉన్న వస్తువు ఈరోజు కూడా అదే ధరకు ఎలా వస్తుంది? పదేళ్లలో టూత్ బ్రష్ నుంచి వాడే సబ్బు వరకు అన్నిటి ధరలు పెరిగాయి. నెయ్యి ధర కూడా 2026 నాటికి ?750కి చేరింది. ఇందాపూర్ డైరీ అప్పట్లో ?300కి ఇచ్చి, ఇప్పుడు ?658 కోట్ చేసిందంటే అది పెరిగిన ఉత్పత్తి ఖర్చుల వల్లే. దీనిని దోపిడీగా చిత్రీకరించడం అజ్ఞానమే.

సాక్షి ఓనర్ జగన్ మోహన్ రెడ్డి గారి సొంత సంస్థ భారతీ సిమెంట్ 2014లో బస్తా ?250కి అమ్మితే, ఈరోజు ?430కి ఎందుకు అమ్ముతున్నారు? మీ ఖర్చులు పెరిగినప్పుడు రేటు పెంచడం తప్పు కానప్పుడు, డైరీ రంగంలో రేట్లు పెరగడం తప్పు ఎలా అవుతుంది? హెరిటేజ్ సంస్థకు టీటీడీకి నెయ్యి సరఫరా చేసే అలవాటే లేదు. అలాంటప్పుడు సిండికేట్ ఎందుకు ఫామ్ చేస్తుంది? నిజానికి 2019-24 మధ్య సిమెంట్ ధరలను కార్టెల్‌గా మార్చి దోచుకున్నది ఎవరో అందరికీ తెలుసు. నష్టాల్లో ఉన్న సాక్షి పత్రికకు ప్రభుత్వ ప్రకటనల ద్వారా ప్రజా ధనాన్ని మళ్లించి ?600 కోట్లకు పైగా ఎలా దోచుకున్నారో బ్యాలెన్స్ షీట్లు చూస్తే అర్థమవుతుంది. దేశంలో సాక్షి కంటే 5 రెట్లు పెద్దవైన దైనిక్ జాగరణ్, దైనిక్ భాస్కర్ వంటి పత్రికల మార్కెట్ క్యాప్ ?1500 కోట్లే ఉంటే, 2008లోనే సాక్షికి ?3500 కోట్ల వాల్యుయేషన్ ఎలా వచ్చింది? ఇది క్విడ్ ప్రో కో కాదా? మనీ లాండరింగ్, షెల్ కంపెనీల ద్వారా వ్యాపారాలు చేసేవారికి, నిజాయితీగా వ్యాపారం చేసే హెరిటేజ్ వంటి లిస్టెడ్ కంపెనీల విలువ తెలియదు.

# హస్తం పార్టీ హవా

**● ఐదు కార్పొరేషన్లు కైవసం ● 90 మున్సిపాలిటీలకు పైగా విజయం ● బీజేపీ ఖాతాలో చేరిన కరీంనగర్ కార్పొరేషన్**

**● అదే కోవలో నిజామాబాద్ కార్పొరేషన్ ● 30 మున్సిపాలిటీలలో హంగ్ ? ● పదిహేను సీట్లకే పరిమితమైన బీఆర్ఎస్**





తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మొత్తం 116 మున్సిపాలిటీలలోని 2,582 వార్డుల్లో ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో 1,347 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో 64 మున్సిపాలిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. ఇక బీఆర్ఎస్ 717 వార్న్?ల్లో గెలుపొందింది. దాంతో 13 మున్సిపాలిటీలను ఆ పార్టీ దక్కించుకుంది. బీజేపీ 261 వార్డుల్లో గెలుపొందారు. స్వాతంత్ర అభ్యర్థులు.. 256 వార్డుల్లో విజయం సాధించారు.

38 మున్సిపాలిటీల్లో మాత్రం ఏ పార్టీకి పూర్తి స్థాయి మెజార్టీ రాలేదు. దీంతో హంగ్ ఏర్పడింది. మహబూబ్నగర్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకోంది. అలాగే జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మద్దతుదారులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని సత్తా చాటింది. ఏడు మున్సిపల్ కార్పొరేషన్ లలో ఐదింటిని అధికార పార్టీ కైవసం చేసుకోగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాషాయ పార్టీ ఖాతాలో చేరింది. నిజామాబాద్ సైతం బిజెపి గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక 116 మున్సిపాలిటీలకు గాను 90 మున్సిపాలిటీలకు పైగా అధికార కాంగ్రెస్ పార్టీ గెలుపొందగా కొత్తగూడెం మున్సిపాలిటీలో సిపిఐ గెలుపొందింది. రెండుసార్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ కేవలం 15 సీట్లకే పరిమితమై 30 స్థానాలు హంగ్ దిశగా ఫలితాలు వచ్చాయి. హంగ్ వచ్చిన మున్సిపాలిటీలలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికకు మరో రెండు రోజులు అవకాశం ఉండడంతో అధికార ప్రతిపక్ష పార్టీలు క్యాంపు రాజకీయాలకు తెరలేపాయి. గ్రేటర్ హైదరాబాద్ చుట్టుపక్కల గల మున్సిపాలిటీలలో ఎక్కువగా హంగ్ రావడం ఫలితాలు రావడంతో హుటా హుటిన పార్టీ తరపున గెలుపొందిన కౌన్సిలర్లతోపాటు స్వతంత్ర అభ్యర్థులుగా గెలుపొందిన వారిని క్యాంపులకు తరలించారు. ఏ మున్సిపాలిటీలో ఏ పార్టీ విజయం : మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి తెలంగాణ వ్యాప్తంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం కొనసాగుతోంది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుతోంది. మొత్తం 116 మున్సిపాలిటీల్లో ప్రధాన పోరు అధికార కాంగ్రెస్.. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీల మధ్య నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుతోంది. ఉమ్మడి జిల్లాల వారీగా మున్సిపాలిటీల్లో ఏ పార్టీ ఘన విజయం సాధించిందంటే వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

**ఉమ్మడి నల్లగొండ జిల్లా:** ఈ జిల్లాలో మొత్తం 17 మున్సిపాలిటీలు ఉన్నాయి. ఆయా మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక వార్డులను గెలుచుకొంది. తిరుమలగిరిలో మాత్రం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో సత్తా చాటారు. దీంతో తిరుమలగిరి మున్సిపాలిటీని బీఆర్ఎస్ పార్టీ ఖాతాలో పడింది.

ఆలేరు (12) : కాంగ్రెస్,భువనగిరి (35) : కాంగ్రెస్,చౌటుప్పల్ (20) : కాంగ్రెస్ మోత్కూరు (12) : కాంగ్రెస్,పోచంపల్లి (13) : కాంగ్రెస్,యాదగిరిగుట్ట (12) : కాంగ్రెస్,హుజూర్నగర్ (28) : కాంగ్రెస్,కోదాడ (35) : కాంగ్రెస్,నేరేడుచర్ల (15): కాంగ్రెస్,సూర్యాపేట (48) : కాంగ్రెస్,తిరుమలగిరి (15) : బీఆర్ఎస్,చండూర్ (10) : కాంగ్రెస్,చిట్యాల (12) : కాంగ్రెస్,దేవరకొండ (20) : కాంగ్రెస్,హాలియా (12) : కాంగ్రెస్,మిర్యాలగూడ (48): కాంగ్రెస్,నందికొండ (12): కాంగ్రెస్

**ఉమ్మడి మెదక్ జిల్లా:** బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట ఈ జిల్లా. ఈ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇచ్చింది. దీంతో పలు మునిసిపాలిటీలను బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది.

చేర్యాల (12): బీఆర్ఎస్,దుబ్బాక (20) : బీఆర్ఎస్,గజ్వేల్ (20) : బీఆర్ఎస్, హుస్నాబాద్ (20): కాంగ్రెస్,అందోలు - జోగిపేట (20) : కాంగ్రెస్,గడ్డపోతారం (18) : బీఆర్ఎస్,గుమ్మడిదల (22) : బీఆర్ఎస్,ఇంద్రేశం (18) : బీఆర్ఎస్, ఇస్నాపూర్ (26) : బీఆర్ఎస్,జిన్నారం (20) : బీఆర్ఎస్,కోహిర్ (16) : కాంగ్రెస్ నారాయణ్ఖేడ్ (15) : కాంగ్రెస్ ,సదాశివపేట్ (26) : కాంగ్రెస్ ,సంగారెడ్డి (38) : కాంగ్రెస్ ,జహీరాబాద్ (37) : బీఆర్ఎస్ ,మెదక్ (32) : కాంగ్రెస్ ,నర్సాపూర్ (15) : కాంగ్రెస్ ,రామాయంపేట (12) : కాంగ్రెస్ ,తూప్రాన్ (16) : కాంగ్రెస్

**ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా:** భూత్పూర్ (10) : కాంగ్రెస్,దేవరకద్ర (12) : కాంగ్రెస్ ,కోస్గి (16) : కాంగ్రెస్ ,మద్దూరు (16) : కాంగ్రెస్ ,మక్తల్ (16) : కాంగ్రెస్ నారాయణపేట (24),అలంపూర్ (10): హంగ్ (కాంగ్రెస్ 5, బీఆర్ఎస్ 5 గెలుచుకుంది).గద్వాల్ (37) : కాంగ్రెస్,అయిజ (20): బీఆర్ఎస్,వడ్డేపల్లి (10): ఇతరులు 8 వార్డుల్లో గెలుపొందారు. కాంగ్రెస్ (1), బీఆర్ఎస్ (1) గెలుచుకుంది. అమరచింత (10) :కాంగ్రెస్ 3, బీఆర్ఎస్ 3, బీజేపీ 3, ఇతరులు 1 (హంగ్) ఆత్మకూరు (10) : కాంగ్రెస్, కొత్తకోట (15) : కాంగ్రెస్,పెబ్బేరు (12) : కాంగ్రెస్ వనపర్తి (33) : కాంగ్రెస్,కల్వకుర్తి (22) : కాంగ్రెస్,కొల్లాపూర్ (19) : కాంగ్రెస్ నాగర్కర్నూలు (24): కాంగ్రెస్,షాద్నగర్ (28) : కాంగ్రెస్,కొడంగల్ (12) : కాంగ్రెస్ ఆమనగల్ (15) : కాంగ్రెస్

**ఉమ్మడి వరంగల్ జిల్లా:** జనగామ (30): బీఆర్ఎస్,స్టేషన్ ఘన్పూర్ (18): కాంగ్రెస్ నర్సంపేట (30) : కాంగ్రెస్,వర్ధన్నపేట (12) : కాంగ్రెస్,హనుమకొండ: కాంగ్రెస్ పరకాల (22) : కాంగ్రెస్,డోర్నకల్ (15) : కాంగ్రెస్,కేసముద్రం (16) : హంగ్ (కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 8).మహబూబాబాద్ (36),మరిపెడ (15) : కాంగ్రెస్, తొర్రూర్ (16): బీఆర్ఎస్,భూపాలపల్లి (30) : కాంగ్రెస్,ములుగు (20): కాంగ్రెస్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా :** చొప్పదండి (14) : కాంగ్రెస్,హుజూరాబాద్ (30) : కాంగ్రెస్,జమ్మికుంట (30): బీఆర్ఎస్,ధర్మపురి (15) : కాంగ్రెస్,జగిత్యాల (50): కాంగ్రెస్,కోరుట్ల (33) : కాంగ్రెస్,మెట్పల్లి (26) : కాంగ్రెస్,రాయికల్ (12) : కాంగ్రెస్,సిరిసిల్ల (39): బీఆర్ఎస్,వేములవాడ (28): కాంగ్రెస్,మంథని (13) : కాంగ్రెస్,పెద్దపల్లి (36) : కాంగ్రెస్,సుల్తానాబాద్ (15) : కాంగ్రెస్.

**ఉమ్మడి ఖమ్మం జిల్లా :** ఏదులాపురం (32),కల్లూరు (20),మధిర (22),సత్తుపల్లి (23),వైరా (20),అశ్వారావుపేట (22),ఇల్లెందు (24),ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా: ఆదిలాబాద్ (49),భైంసా (26),ఖానాపూర్ (12),నిర్మల్ (42),ఆసిఫాబాద్ (20) కాగజ్ నగర్ (30),బెల్లంపల్లి (34),చెన్నూరు (18),క్యాతనపల్లి (22),లక్షెట్టిపేట (15).

**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా:** చేవెళ్ల (18),ఇబ్రహీంపట్నం (24),మొయినాబాద్ (26) శంకర్పల్లి (15),పరిగి (18),తాండూర్ (36),వికారాబాద్ (34),అలియాబాద్ (20) మూడుచింతలపల్లి (24),ఎల్లంపేట (24).

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా:** ఆర్మూరు (36),భీమ్గల్ (12),బోధన్ (38),బాన్సువాడ (19),బిచ్కుంద (12),కామారెడ్డి (49),ఎల్లారెడ్డి (12)

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా నల్గొండలో క్లీన్ స్వీప్

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోంది. ఇప్పటికే అన్ని జిల్లాల్లోనూ అత్యధిక స్థానాలను కాంగ్రెస్ సొంతం చేసుకుంది. ఇక, నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. అన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకుంది. 6 స్థానాలను క్లీన్ స్వీప్ చేసింది.

కవిత మద్దతుతో సత్తాచాటిన ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా: తెలంగాణలో 116 మున్సిపల్, 7 కార్పొరేషన్ల ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా సాగుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు నువ్వా.. నేనా అంటూ ముందంజలో సాగుతున్నారు. అయితే జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీలో మాత్రం ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సత్తా చాటింది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతు తెలిపిన ఫార్వర్డ్ బ్లాక్.. 10 వార్డులకు గానూ ఏకంగా 8 వార్డులు కైవసం చేసుకుంది. దీంతో మున్సిపాలిటీ ఫార్వర్డ్ బ్లాక్ సొంతమైంది. మరో రెండు స్థానాలను కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కో స్థానం చొప్పున గెలుచుకున్నాయి.

తెలంగాణ మున్సిపల్ కౌంటింగ్: వరంగల్, నిజామాబాద్లలో క్యాంప్ పాలిటిక్స్ హీట్!

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాల వేళ రాజకీయ వాతావరణం వేడెక్కింది. ముఖ్యంగా వరంగల్ ఉమ్మడి జిల్లా, నిజామాబాద్ కేంద్రంగా సాగుతున్న క్యాంప్ రాజకీయాలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుండగానే, అభ్యర్థులు చేజారిపోకుండా ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం నేతలు వ్యూహ ప్రతివ్యూహాల్లో మునిగిపోయాయి. ఫలితాలు వెలువడక ముందే అభ్యర్థులను రహస్య ప్రాంతాలకు తరలిస్తూ రిసార్ట్ పాలిటిక్స్కు తెరలేపారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా.. రాత్రికి రాత్రే క్యాంపులకు తరలింపు..

వరంగల్ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. మేజర్ మున్సిపాలిటీలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ఇరు పార్టీల ముఖ్య నేతలు రంగంలోకి దిగారు. ఇందులో భాగంగా వర్ధన్నపేట, మహబూబాబాద్, జనగామ మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి సారించారు. గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థులను రాత్రికి రాత్రే ప్రత్యేక వాహనాల్లో రహస్య ప్రాంతాలకు తరలించారు. అభ్యర్థులు నేరుగా కౌంటింగ్ కేంద్రాలకు రాకుండా, వారి తరఫున నమ్మకమైన ఏజెంట్లను మాత్రమే పంపారు. ఫలితాలు వచ్చిన వెంటనే అభ్యర్థులను తమ అదుపులో ఉంచుకునేందుకు ఈ ఏర్పాటు చేశారు.

నిజామాబాద్ కార్పొరేషన్.. 'మ్యాజిక్ ఫిగర్' కోసం హైడ్రామా..

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇక్కడ ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోతే బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు కింగ్ మేకర్లుగా మారే అవకాశం ఉంది. నిజామాబాద్లోని 60 డివిజన్లలో 58 చోట్ల పోటీ చేసిన బీఆర్ఎస్, తమ అభ్యర్థులను ముందు జాగ్రత్తగా ప్రత్యేక బస్సులో హైదరాబాద్ క్యాంపునకు తరలించింది. ఇతర పార్టీల ప్రలోభాలకు గురికాకుండా ఉండటమే వీరి ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది. కేవలం 21 స్థానాల్లో పోటీ చేసినప్పటికీ, హంగ్ ఏర్పడితే ఎంఐఎం మద్దతు కీలకం కానుంది.

కాంగ్రెస్ పార్టీ అలర్ట్': రిసార్టుల బుకింగ్

అధికార కాంగ్రెస్ పార్టీ కూడా ఏమాత్రం తగ్గడం లేదు. తమ అభ్యర్థులను కాపాడుకునేందుకు భారీ ఏర్పాట్లు చేసింది. నగర శివారులోని పలు రిసార్టులలో ఏకంగా 350 గదులను కాంగ్రెస్ నేతలు బుక్ చేశారు (గురువారం) రాత్రి, (శుక్రవారం) ఉదయం విడతల వారీగా అభ్యర్థులను క్యాంపులకు తరలించారు. ఇతర పార్టీలు 'ఆకర్ష్' మంత్రం వేయకుండా హస్తం నేతలు గట్టి నిఘా ఉంచారు. మున్సిపల్ చైర్మన్, మేయర్ పీఠాలను దక్కించుకోవడానికి అవసరమైన 'మ్యాజిక్ ఫిగర్' రాకపోతే, స్వతంత్రులు, ఇతర పార్టీల అభ్యర్థుల మద్దతు తప్పనిసరి కానుంది. ఈ తరుణంలో అభ్యర్థులు చేజారకుండా ఆయా పార్టీలు ఈ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నాయి.

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ముందు ఇండిపెండెంట్ 'డిమాండ్'

తెలంగాణలోని జనగామ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సెంటర్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఫలితాలు సమానంగా రావడంతో స్వతంత్ర అభ్యర్థి మారబోయిన పాండు మద్దతు కోసం బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్ర పోటీ నడుస్తోంది. ఇరు పార్టీల నాయకులు స్వతంత్ర అభ్యర్థి పాండును తమ వైపు తీసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తోపులాటలు జరిగాయి. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితి దిగజారకుండా ఇరు పక్షాలను చెదరగొట్టారు. దీంతో అక్కడ పరిస్థితి సద్దుమణిగింది. అయితే స్వతంత్ర అభ్యర్థి చేసిన డిమాండ్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తనకు ఛైర్మన్ పదవి ఇస్తేనే ఏ పార్టీకైనా మద్దతిస్తానంటూ పాండు స్పష్టం చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థి డిమాండ్పై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటాయో చూడాలి.

# హృదయాలను కలిపే ప్రేమికుల రోజు




**వరల్డ్ వైడ్‌గా ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే వాలెంటెన్స్ డే రానే వచ్చేసింది.. గులాబీ పూలతో, ప్రత్యేకమైన గిఫ్టులతో, ప్రేమ కురిపించే శుభాకాంక్షలతో ఈరోజు ప్రేమికులంతా ఎంతో ఆనందంగా ఉంటారు. అయితే, ఈ రోజు కేవలం ఒక వేడుక మాత్రమే కాదని చరిత్ర చెబుతోంది.. దీని వెనక గొప్ప త్యాగంతో పాటు సుదీర్ఘ చరిత్ర దాగి ఉందని మీ అందరికీ తెలుసా? అసలు ఈ వాలెంటెన్స్ డే ఎలా మొదలైంది? ఫిబ్రవరి 14వ తేదీన ఉన్న అసలైన ప్రాముఖ్యత ఏంటి? అనే అంశాలను మనం పూర్తిగా తెలుసుకుందాం.**

వాలెంటైన్స్ దేకు సంబంధించిన మూలాలు క్రీస్తు శకం మూడో శతాబ్దపు రోమన్ సామ్రాజ్యం నుంచి ఉన్నాయి. అప్పట్లో రోమన్ సామ్రాజ్యాన్ని రెండవ క్లాడియస్ పరిపాలించేవాడు. అయితే ఈ రాజు ఒక వింత నిబంధన అమలు చేస్తూ వచ్చేవాడు. ఈ రోమన్ రాజు వివాహం చేసుకున్న పురుషుల కంటే.. ఒంటరిగా ఉన్న యువకులే యుద్ధంలో సమర్థవంతంగా పోరాడుతారని ఎక్కువగా నమ్మేవారు. అందుకే తన రాజ్యంలో ఉన్న యువకులంతా ఎవరూ పెళ్లి చేసుకోకూడదని రాజు ఆజ్ఞ జారీ చేస్తాడు..

కానీ ఆ సమయంలో సెయింట్ వాలెంటైన్ అనే ఒక క్రైస్తవ పాస్టర్ ఆ రాజు కళ్ళు కప్పి.. ప్రేమకు వయస్సుతో సంబంధం లేదని.. వివాహం ఒక పవిత్ర బంధం అని భావించి.. ఆయన ఆరాధ్యంలో ఉన్న రాజుకు తెలియకుండా ప్రేమికులకు రహస్యంగా వివాహాలు జరిపించేవారు.. ఆ వాలెంటైన్ చేస్తున్న పనులను క్లాడియస్ చక్రవర్తి గుర్తించారు. ఆయనను బంధించి మరణశిక్ష విధిస్తాడు. అయితే ఆ పాస్టర్ జైల్లో ఉన్న సమయంలో అక్కడే ఉన్న జైలర్ కుమార్తె తో స్నేహం పెంచుకుంటారు. అయితే, ఆమెకు కంటిచూపు ఉండదు.. ఆ పాస్టర్ తన శక్తిని ఉపయోగించి ఆమెకు కంటి చూపు తెప్పిస్తారని చరిత్ర కారులు చెబుతున్నారు.

ఆ పాస్టర్ను ఉరి తీసే ముందు.. ఆమెకు ఒక లేఖను రాస్తూ.. దాని కింద ఫ్రమ్ యువర్ వాలెంటైన్ అని సంతకం చేశారు. అది ఫిబ్రవరి 14వ తేదీ రోజే జరిగింది.. క్రీస్తు శకం 496 లో గెలాసియస్ ఈరోజును అధికారికంగా.. సెయింట్ వాలెంటైన్స్ డేగా ప్రకటించారు. ప్రాచీన రోమన్లు ఎంతో ప్రత్యేకంగా జరుపుకునే లౌపర్కాలియా పండగను క్రమంగా క్రైస్తవ మతంలోకి మార్చి.. వాలెంటెన్స్ డేగా నామకరణం చేశారు. 14వ శతాబ్ద సమయంలో బ్రిటన్‌తో పాటు ఫ్రాన్స్ దేశాలకు సంబంధించిన కవులు వాలెంటెన్స్ డే పై రచనలు చేసి.. ప్రపంచవ్యాప్తంగా తెలిసేలా చేశారు. దీంతో అప్పటినుంచి ప్రతి ఏడాది ఫిబ్రవరి 14వ తేదీన వ్యాలెంటెన్స్ డే జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.



### ఈ దేశాల్లో ప్రేమికుల రోజుపై నిషేధం

వాలెంటైన్స్ డేకి రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది. కానీ కొన్ని దేశాలు ప్రేమికుల రోజుని వ్యతిరేకిస్తున్నాయి. పాకిస్తాన్‌లో వాలెంటైన్స్ డైపై నిషేధం ఉంది. ప్రేమికుల రోజు ఇస్లాంకు వ్యతిరేకం అని సౌదీ అరేబియా కూడా దీన్ని నిషేధించింది. ముస్లిం జనాభా ఎక్కువగా ఉండే ఇండోనేషియాలోనూ దీనిపై వ్యతిరేకత పెరుగుతోంది. భారతదేశంలోనూ ప్రేమికుల రోజున జంటగా



కనిపిస్తే పెళ్లిళ్లు చేస్తామని కొన్ని సంస్థలు హెచ్చరిస్తున్నాయి. వాలెంటైన్స్ డేతో విచ్చలవిడి శృంగారం, మద్యపానం పెరుగుతుందని వాళ్లు చెప్తున్నారు.

### ప్రపంచం మన సంప్రదాయాలను ఎలా ప్రభావితం చేసింది

లో అనుసరించే కొన్ని సంప్రదాయాలు ఇతర దేశాల నుండి వచ్చాయి. ఉదాహరణకు, రహస్య ఆరాధకుడు నుండి వాలెంటైన్స్ డే కార్డులను పంపే ఆచారం య-ునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉద్భవించింది. విక్టోరియన్ శకంలో (1800లు), చాలా మంది ఆంగ్లేయులు తాము మార్చుకునే కార్డులపై తమ పేర్లను సంతకం చేయడం దురదృష్టమని నమ్మేవారు. దీని కారణంగా, ఎవరితోనూ సంతకం చేయకుండా వాలెంటైన్స్ డే శుభాకాంక్షలు పంచుకోవడం సర్వసాధారణమైంది.

ఫిన్లాండ్, ఎస్టోనియా మరియు మెక్సికోల సమ్మిళిత సంప్రదాయాల కారణంగా వాలెంటైన్స్ డే సంప్రదాయాలలో స్నేహితులు మరియు కుటుంబ సభ్యులను చేర్చడం ప్రజాదరణ పొందింది. ఎస్టోనియా సెలవుదినాన్ని సోబ్రాపావ్ అని పిలుస్తారు, ఇది స్నేహానికి అంకితమైన పండుగ. సోబ్రాపావ్ సమయంలో , ఒంటరి వ్యక్తులు, జంటలు మరియు కుటుంబాలు తమ జీవితాల్లోని అద్భుతమైన వ్యక్తులను జరుపుకుంటారు. ఫిన్లాండ్ మరియు మెక్సికో వాలెంటైన్స్ డే నాడు స్నేహితులు, కుటుంబం మరియు ప్రేమ సంబంధాలను జరుపుకుంటాయి. వారు ప్రేమ సంబంధాలను కూడా గౌరవిస్తారు.

### ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంప్రదాయాలు

ప్రపంచవ్యాప్తంగా ప్రేమికుల దినోత్సవాన్ని జరుపుకోవడానికి రెండు చేతులు గుండె ఆకారంలో భూమిని పట్టుకున్నాయి.

అమెరికాలో వాలెంటైన్స్ డే జరుపుకునే విధానం చాలా మంది అమెరికన్లకు తెలుసు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్కృతులు వారి స్వంత కార్యక్రమాలను సృష్టించుకున్నాయి. క్రింద ఉన్న విభాగాలు నాలుగు ప్రధాన ఖండాలను అలాగే ప్రతి దానిలోని కొన్ని దేశాలను కవర్ చేస్తాయి. ఈ దేశాలు సాంప్రదాయ ప్రేమికుల దినోత్సవాన్ని సాంస్కృతికంగా విభిన్న మార్గాల్లో జరుపుకుంటాయి. కొన్ని దేశాలు ఫిబ్రవరి 14 కాని తేదీన ప్రేమ దినోత్సవాన్ని జరుపుకుంటాయి

### వేర్వేరు రోజులలో ఎందుకు జరుపుకోవాలి?

ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హృదయాన్ని పైకి ఎత్తుకుని చేతులు పట్టుకున్న పురుషుడు మరియు ప్రవివిధ వాలెంటైన్స్ డే వేడుకల గురించి తెలుసుకున్నప్పుడు, ప్రేమకు సంబంధించిన సెలవులు ఒకే రోజున ఎందుకు జరుపుకోలేదో తెలుసుకోవడానికి చాలా మందికి ఆసక్తి ఉంటుంది.కొన్నిసార్లు, ఇతర సంస్కృతులు ప్రత్యేకమైన క్యాలెండర్‌లను అనుసరిస్తున్నందున వేర్వేరు సెలవుల షెడ్యూల్‌లు ఉంటాయి. ఉదాహరణకు, చైనాలో కిక్సి పండుగ సాధారణంగా ఆగస్టులో వస్తుంది, ఎందుకంటే అనేక చైనీస్ సెలవులు చంద్ర క్యాలెండర్‌ను అనుసరిస్తాయి. ఈ క్యాలెండర్ చంద్రుని చక్రాలు మరియు ఆకాశంలో చంద్రుడు కనిపించే విధానం ఆధారంగా రూపొందించబడింది.

ఇతర సమయాల్లో, ప్రేమను గౌరవించే సెలవులు సెయింట్ వాలెంటైన్ కాకుండా ఇతర పవిత్ర వ్యక్తుల జీవితాలు మరియు కథలను అనుసరిస్తాయి. స్లోవేనియా సెయింట్ గ్రెగొరీ దినోత్సవాన్ని ప్రేమగా జరుపుకుంటుంది. వారికి, సెయింట్ వాలెంటైన్ ప్రేమ కంటే వ్యవసాయంలో ముఖ్యమైన వ్యక్తి.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్కృతులు ఇతర సంస్కృతుల నుండి స్వీకరించిన సెలవులకు ఒక ప్రత్యేకమైన రూపాన్ని ఇస్తాయి. జరుపుకోవాలనుకునే వ్యక్తుల కోసం ఈ సెలవుదినాన్ని ప్రత్యేకంగా చేయడానికి ఇది జరుగుతుంది.

కాబట్టి, ఈ వేడుకల శీర్షిక ఏదైనా, ఏ రోజున వచ్చినా, వాటి లోతైన అర్థం అలాగే ఉంటుంది. తమకు అత్యంత ప్రియమైన వ్యక్తుల పట్ల ప్రజలు కృతజ్ఞత వ్యక్తం చేయగలిగేలా వీటిని పక్కన పెట్టారు. మీ అందరికీ ప్రేమతో నిండిన వేడుక కావాలని కోరుకుంటున్నాము!

**.వెంకటేశ్వరదాస్, కల్చరల్ రిపోర్టర్ – విశాఖపట్నం, 99892 65111**

## బహుమతుల కంటే



ప్రేమికుల రోజు వచ్చేసింది. ఈ క్రమంలో తమ ప్రేయసి లేదా భాగస్వామిని ఎలా ఇంప్రెస్ చేయాలా అని అంతా ఆలోచిస్తుంటారు. అయితే ప్రస్తుతం ఖరీదైన బహుమతుల కంటే ట్రావెలింగ్ కే యువత ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. ప్రముఖ ట్రావెల్ ప్లాట్‌ఫారమ్ నిర్వహించిన సర్వే ప్రకారం.. దాదాపు 86 శాతం మంది ఇండియన్స్ తమ భాగస్వామితో కలిసి ట్రిప్ ప్లాన్ చేయడాన్ని అత్యంత సెక్సీ అండ్ రొమాంటిక్ జెస్టర్‌గా భావిస్తున్నారట.

**సర్వేలోని ముఖ్యాంశాలు:**

86 శాతం మంది భారతీయులు వాలెంటైన్స్ డే సందర్భంగా ప్రయాణాలకు మొగ్గు చూపుతున్నారు. ఇది బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని వారు నమ్ముతున్నారు. బిజీ లైఫ్ స్టైల్ వల్ల దొరకని క్వాలిటీ టైమ్ ను ట్రిప్స్ ద్వారా పొందవచ్చని మెజారిటీ జంటలు అభిప్రాయపడుతున్నాయి. ఒకప్పుడు కేవలం డిన్నర్ డేట్స్ లేదా మూవీస్ కే పరిమితమైన రొమాన్స్, ఇప్పుడు అడ్వెంచర్ ట్రిప్స్, బీచ్ రిసార్ట్స్ వైపు మళ్లింది.ఈ సర్వే ప్రకారం ప్రయాణాలు చేయడం వల్ల భాగస్వాముల మధ్య కమ్యూనికేషన్ పెరుగుతుంది. కొత్త ప్రదేశాలను అన్వేషించే క్రమంలో ఒకరి గురించి ఒకరు కొత్త విషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది. అందుకే ఫిజికల్ గిఫ్ట్స్ కంటే ట్రావెల్ ఎక్స్‌పీరియన్స్ కే జనం జై కొడుతున్నారు.

ప్రేమికుల రోజున కేవలం వస్తువులు ఇవ్వడం కంటే మధురమైన జ్ఞాపకాలను మిగిల్చే ట్రిప్ ప్లాన్ చేయడం గొప్ప విషయం అని సర్వేలో పాల్గొన్న పలువురు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం గోవా, రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్, కేరళ బ్యాక్ వాటర్స్ వంటి ప్రదేశాలకు భారతీయులు క్యూ కడుతున్నారు. అలాగే అంతర్జాతీయంగా మాల్దీవులు, థాయ్‌లాండ్ వంటి దేశాలకు డిమాండ్ పెరిగింది. కాబట్టి ఈ వాలెంటైన్స్ డేకి మీరు కూడా మీ పార్ట్‌నర్‌ను సర్ప్రైజ్ చేయాలనుకుంటే.. ఓ మంచి ట్రిప్ ప్లాన్ చేసేయండి మరి!

## వివిధ దేశాలలో ప్రేమికుల రోజు

ప్రపంచవ్యాప్తంగా ప్రేమికుల రోజు (వాలెంటైన్స్ డే) వేడుకలు కేవలం ఫిబ్రవరి 14కే పరిమితం కాకుండా, వివిధ దేశాల్లో రకరకాల ఆచారాలతో జరుపుకుంటారు. ఆసక్తికరమైన కొన్ని దేశాల సంప్రదాయాలు ఇక్కడ ఉన్నాయి:

**జపాన్ మరియు దక్షిణ కొరియా**: ఇక్కడ మహిళలు పురుషులకు చాక్లెట్లు బహుమతిగా ఇస్తారు. సరిగ్గా ఒక నెలతర్వాత, అంటే మార్చి14న వైట్ డే జరుపుకుంటారు, అప్పుడు పురుషులు మహిళలకు తిరిగి బహుమతులు ఇస్తారు.

**బ్రెజిల్:** ఇక్కడ ఫిబ్రవరి 14న కాకుండా, జూన్ 12న డియా డోస్ నామోరా డోస్ పేరుతో ప్రేమికుల రోజును జరుపుకుంటారు. ఇది పెళ్లిళ్లకు ప్రతినిధిగా భావించే సెయింట్ ఆంథోనీ వేడుకకు ముందు రోజు వస్తుంది.

**ఫిలిప్పీన్స్:** ఈ దేశంలో ప్రేమికుల రోజున వందలాది జంటలు ఒకేసారి పెళ్లి చేసుకునే సమూహ వివాహాలు చాలా ప్రసిద్ధి.

**ఫిన్లాండ్ మరియు ఎస్టోనియా:** ఇక్కడ ఈ రోజును కేవలం ప్రేమికులకే కాకుండా, స్నేహితుల కోసం ఫ్రెండ్ షిప్ డే గా జరుపుకుంటారు.

**డెన్మార్క్:** ఇక్కడ పురుషులు తమ ప్రేయసులకు గాకెబ్రేవ్ అనే పేరు లేని జోక్ లెటర్లను పంపిస్తారు. ఒకవేళ అమ్మాయి ఆ పంపిన వ్యక్తి ఎవరో గుర్తుపడితే, ఆమెకు ఆ ఏడాది ఈస్టర్ గుడ్డు బహుమతిగా లభిస్తుంది.



**వేల్స్ :** వీరు ఫిబ్రవరి 14కు బదులుగా జనవరి 25న సెయింట్ డ్విన్వెన్ డే జరుపుకుంటారు. ఇక్కడ ప్రేమికులు ఒకరికొకరు అందంగా చెక్కిన చెక్క చెంచాలను బహుమతిగా ఇచ్చుకుంటారు.

**అర్జెంటీనా :** ఇక్కడ జూలైలో ఒక వారం పాటు స్వీట్నెస్ వీక్ జరుపుకుంటారు, ఈ సమయంలో చాక్లెట్లు మరియు స్వీట్లు పంచుకుంటారు.

**పెరూ:** సాధారణంగా గులాబీలు ఇచ్చే సంప్రదాయానికి భిన్నంగా, పెరూలో ఆర్కిడ్ పూలను ప్రేమకు చిహ్నంగా ఇస్తారు.

## తక్కువ బడ్జెట్‌తో ఈ దేశాలకు వెళ్లండి.

అందమైన ప్రకృతి, సంస్కృతిని ప్రతిబింబించే ప్రదేశాలతో కూడిన దేశం. ప్రేమికులు బడ్జెట్‌లో వాలెంటైన్స్ డే కోసం . తక్కువ బడ్జెట్‌లో, బాలి, ఇండోనేషియా వీధి ఆహారాన్ని, ఉత్కంఠభరితమైన సహజ దృశ్యాలను అందిస్తుంది. ప్రేమికులు తక్కువ బడ్జెట్‌తో ఇండోనేషియాను సందర్శించవచ్చు. ప్రేమికులందరూ వాలెంటైన్స్‌డేను ప్రత్యేకంగా జరుపుకోవాలని కోరుకుంటారు. వారు ఏదైనా అందమైన ప్రదేశాన్ని సందర్శించాలని ప్లాన్ చేస్తారు. అయితే అక్కడికి ఇక్కడకు ఎందుకు వెళ్లాలి.. తక్కువ బడ్జెట్‌లో ఫారిన్ ట్రిప్‌కు వెళ్లొచ్చు. మీరు ఫారెన్ టూర్ వెళ్లేందుకు ప్లాన్ చేస్తున్నారా? అలాంటి బడ్జెట్ ఫ్రీ లోకేషన్స్ కొన్ని ఉన్నాయి. వాటి గురించి ఇక్కడ తెలుసుకుందాం..

**థాయ్‌లాండ్ ..** అందమైన బీచ్‌లతో ప్రత్యేక ఆకర్షణ కలిగి ప్రదేశం. అంతే కాదు ఇక్కడ రాత్రి పూట అద్భుతంగా ఉంటుంది. స్ట్రీట్ ఫుడ్ రుచి చూస్తే ఆ మజానే వేరు. ఈ వాలెంటైన్స్ డే సందర్భంగా మీరు థాయ్‌లాండ్‌లో మీ భాగస్వామితో హాయిగా గడిపేయొచ్చు.

**శ్రీలంక..** ప్రేమికుల రోజు కోసం బడ్జెట్‌లో ప్రేమికులు సందర్శించగల మరొక ప్రదేశం శ్రీలంక. అనురాధపుర, సిగిరియాలలో శ్రీలంక సాంప్రదాయ వైభవాన్ని చూడవచ్చు.

**నేపాల్..** నేపాల్ బడ్జెట్ స్నేహపూర్వక నగరం. ఇక్కడ ప్రేమికులు తక్కువ బడ్జెట్‌లో ఇక్కడ సందర్శించడానికి ప్లాన్ చేసుకోవచ్చు. ఖాట్మండులో అందమైన ట్రెక్కింగ్ అనుభూతిని పొందవచ్చు. అద్భుతమైన రెస్టారెంట్లు కూడా ఇక్కడ ఉన్నాయి.



**ఇండోనేషియా..** తక్కువ బడ్జెట్‌లో, బాలి, ఇండోనేషియా వీధి ఆహారాన్ని, ఉత్కంఠభరితమైన సహజ దృశ్యాలను అందిస్తుంది. ప్రేమికులు తక్కువ బడ్జెట్‌తో ఇండోనేషియాను సందర్శించవచ్చు.

**వియత్నాం..** ప్రేమికులు సమయాన్ని గడపడానికి వియత్నాం పచ్చటి వాతావరణంతో ఎంతో ఉత్తమమైన ప్రదేశం. హనోయి వీధి, హాల్ ఆన్ స్మారక చిహ్నం ఆకట్టుకునేలా ఉన్నాయి. ప్రేమికులు తక్కువ బడ్జెట్‌తో ఇక్కడ సందర్శించవచ్చు.

**మలేషియా..**ప్రేమికులు మలేషియాకు 50000 మాత్రమే. ఖర్చు రావచ్చు, పోవచ్చు. ఇక్కడ కౌలాలంపూర్ వీధుల్లో విహరిస్తూ ఆనందంగా గడపవచ్చు. ఛార్జ్ టౌన్ అనే యునెస్కోని కూడా సందర్శించవచ్చు

**భూటాన్ ..**అందమైన ప్రకృతి, సంస్కృతిని ప్రతిబింబించే ప్రదేశాలతో కూడిన దేశం. ప్రేమికులు బడ్జెట్‌లో వాలెంటైన్స్ డే కోసం ఇక్కడకు వస్తారు.

# సూర్య స్పోర్ట్స్

# రాజస్థాన్ రాయల్స్ కొత్త కెప్టెన్

### ఆల్ రౌండర్ రియాన్ పరాగ్ కే మొగ్గుచూపింది

### పరాగ్ 84 ఐపీఎల్ మ్యాచ్ ల్లో 141.84 స్ట్రైక్ రేట్‌తో 1,566 పరుగులు




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 కు రాజస్థాన్ రాయల్స్ కొత్త కెప్టెన్‌ను ప్రకటించింది. ఐపీఎల్ తొలి ఎడిషన్‌లో టైటిల్ గెలుచుకున్న జట్టు, అనుభవజ్ఞులైన ఆటగాళ్ళు యశస్వి జైస్వాల్, రవీంద్ర జడేజా కంటే ఆల్ రౌండర్ రియాన్ పరాగ్ కే మొగ్గుచూపింది. ఫ్రాంచైజీ పరాగ్‌ను రెగ్యులర్ కెప్టెన్‌గా నియమించింది. ప్రస్తుతం చెన్నై సూపర్ కింగ్స్ లో భాగమైన సంజు సామ్సన్ స్థానంలో కెప్టెన్ గా బాధ్యతలు చేపట్టనున్నాడు. గత సంవత్సరం సంజు సామ్సన్ గాయపడినప్పుడు అస్సాంకు చెందిన రియాన్ పరాగ్ కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించాడు. ఇప్పుడు సంజు సామ్సన్ చెన్నై సూపర్ కింగ్స్ కి మారాడు. రవీంద్ర జడేజా, సామ్ కుర్రాన్ రాజస్థాన్ రాయల్స్‌లో చేరారు.

24 ఏళ్ల పరాగ్ గత సంవత్సరం రాజస్థాన్ రాయల్స్ జట్టుకు ఎనిమిది మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ మ్యాచ్‌లలో రాజస్థాన్ కేవలం రెండు మ్యాచ్‌లలో మాత్రమే గెలిచింది. ఆ మ్యాచ్‌లలో పరాగ్ 38.57 సగటుతో పరుగులు చేశాడు. ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=)పై అతను కెరీర్‌లో అత్యుత్తమ 95 పరుగులు చేశాడు.

పరాగ్ కెప్టెన్సీలో, రాజస్థాన్ ఎనిమిది మ్యాచ్‌ల్లో కేవలం రెండింటిలో మాత్రమే గెలిచింది. రాజస్థాన్ రాయల్స్ జట్టు కెప్టెన్, కోచ్ ఇద్దరినీ మార్చింది. రాహుల్ ద్రవిడ్ స్థానంలో కుమార్ సంగక్కర కోచ్‌గా నియమితులయ్యారు. గత సంవత్సరం, రాజస్థాన్ రాయల్స్ 14 మ్యాచ్‌ల్లో కేవలం నాలుగు మ్యాచ్‌ల్లో గెలిచి పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో నిలిచింది. రియాన్ పరాగ్ 2019లో ఐపీఎల్‌లోకి అడుగుపెట్టాడు. ఏడు సీజన్లుగా రాజస్థాన్ రాయల్స్‌లో భాగంగా ఉన్నాడు. రాజస్థాన్ 17 సంవత్సరాలుగా ఐపీఎల్ టైటిల్‌ను గెలవలేదు. ఫ్రాంచైజీ చివరిసారిగా 2008లో తన మొదటి సీజన్‌లో ట్రోఫీని దక్కించుకుంది.హో

పరాగ్ 84 ఐపీఎల్ మ్యాచ్‌ల్లో 141.84 స్ట్రైక్ రేట్‌తో 1,566 పరుగులు చేశాడు, అందులో ఏడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అద్భుతమైన ప్రదర్శన 2024లో చేశాడు. 149.21 స్ట్రైక్ రేట్‌తో 573 పరుగులు చేశాడు. అయితే, గత సీజన్‌లో అతని స్ట్రైక్ రేట్ 166.52కి పెరిగింది. ఐపీఎల్ 2025లో, రియాన్ 14 మ్యాచ్‌లు ఆడి 393 పరుగులు చేశాడు, అందులో ఒక హాఫ్ సెంచరీ కూడా ఉంది. రాజస్థాన్ రాయల్స్ ప్రధాన కోచ్ కుమార్ సంగక్కర కూడా పరాగ్‌ను ప్రశంసిస్తూ, అతన్ని అద్భుతమైన ఆటగాడిగా అభివర్ణించాడు.

# నేను మారిపోయా : ఇషాన్ కిషన్




పొట్టి ప్రపంచకప్‌లో భాగంగా 15న కొలంబోలోని ప్రేమదాస స్టేడియం వేదికగా భారత్ , పాక్ మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో అందరి చూపు విచిత్రమైన యాక్షన్‌తో బౌలింగ్ చేస్తున్న ఉస్మాన్ తారిక్‌పైనే ఉంది. అయితే అతడిని ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని టీమ్‌ఇండియా బ్యాటర్ ఇషాన్ కిషన్ అన్నాడు. నమీబియాతో మ్యాచ్ అనంతరం అతడు విలేకర్లతో మాట్లాడాడు. 'మేం ఇప్పటికే అతడి (ఉస్మాన్ తారిక్) బౌలింగ్‌ను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాం. మేం బంతిని చూస్తూ.. మా సహజసిద్ధమైన ఆటను ఆడాల్సిన సమయం వచ్చింది. మేం స్కోర్‌బోర్డ్ మీద మంచి టోటల్ ఉంచాలనుకుంటున్నాం. కొన్ని వీడియోలు చూడటంతో అతడి బౌలింగ్ మీద మాకో అవగాహన వచ్చింది' అని ఇషాన్ కిషన్ అన్నాడు.

**'మాలో ఆత్మవిశ్వాసం పెరిగింది'**

న్యూజిలాండ్ సిరీస్ నుంచి తాము ఎంతో నేర్చుకున్నామని, ఆ ప్రదర్శన తమలో ఆత్మవిశ్వాసం నింపిందని ఇషాన్ కిషన్ అన్నాడు. 'పరుగులు సాధించడం బ్యాటర్లకు మంచి విషయం. గత సిరీస్ నుంచి మేం బాగా ఆడుతున్నాం. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచుల నుంచి మేం చాలా నేర్చుకున్నాం. ఆ సిరీస్‌తో మాలో ఆత్మవిశ్వాసం పెరిగింది' అని ఇషాన్ కిషన్ వివరించాడు.

**'నా ఆట మీద ఎక్కువగా దృష్టి పెడుతున్నాను!'**

గతంలో తాను జోక్స్‌తో ఎక్కువ కాలక్షేపం చేసేవాడినని.. ప్రస్తుతం తాను క్రికెట్‌కే ఎక్కువ సమయం కేటాయిస్తున్నానని ఇషాన్ కిషన్ అన్నాడు. 'నిజం చెప్పాలంటే నేను ఇప్పుడు మారిపోయిన మనిషినని అనుకుంటున్నాను. ఎందుకంటే నాకు జోకులంటే చాలా ఇష్టం. గతంలో నేను 24ఇ7 జోక్స్‌తో కాలక్షేపం చేసేవాడిని. కానీ ఇప్పుడు ఆ సమయాన్ని రెండు, మూడు గంటలకు తగ్గించాను. ప్రస్తుతం బ్యాటింగ్, నా వికెట్ కీపింగ్ మీదే ఎక్కువ దృష్టి పెడుతున్నాను. ఇది జట్టుకు, అలాగే నాకూ ప్రయోజనకరం. క్రికెట్ తర్వాతే ఏదైనా' అని కిషన్ పేర్కొన్నాడు.

# భారత్‌ను ఊరిస్తున్న 'వరల్డ్ కప్ సెంటిమెంట్'

### భారత్ కు జింబాబ్వే విక్టరీ సెంటిమెంట్- సీన్ రిపీట్ అవుతుందా?




క్రికెట్ ప్రపంచంలో సెంటిమెంట్లు అనేవి ఒక్కోసారి ఊహించని విధంగా నిజమవుతుంటాయి. ముఖ్యంగా వరల్డ్ కప్ లాంటి మెగా టోర్నీలు జరుగుతున్నప్పుడు కొన్ని వింతైన పోలికలు భలే ఆసక్తిని కలిగిస్తాయి. ఇప్పుడు జరుగుతున్న 2026 టీ20 వరల్డ్ కప్‌లో కూడా సరిగ్గా అలాంటి సీనే ఒకటి కనిపిస్తోంది. ఒక చిన్న జట్టు ఏకంగా వరల్డ్ ఛాంపియన్లనే మట్టికరిపించి అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే ఈ ఓటమి ఆస్ట్రేలియాకు తగిలిన షాక్ మాత్రమే కాదు, దీని వెనుక టీమ్‌ఇండియాకు కలిసొచ్చే ఒక చరిత్ర దాగి ఉంది. ఆ సెంటిమెంట్ ఏంటి? ఓ వర్గం భారత్ ఫ్యాన్స్ ఎరుకు అంతగా ఖుషీ అవుతున్నారో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

**ఆసీస్‌కు భారీ షాక్**

కొలంబో వేదికగా జరిగిన గ్రూప్ బి మ్యాచ్‌లో జింబాబ్వే జట్టు అద్భుతమే చేసింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగుల స్కోరు సాధించింది. అనంతరం 170 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాను జింబాబ్వే బౌలర్లు ముప్పుతిప్పలు పెట్టారు. బ్లెస్సింగ్ ముజార్బాని 4 వికెట్లతో చెలరేగి ఆసీస్ బ్యాటింగ్ ఆర్డర్ను దెబ్బ కొట్టాడు. దీంతో ఆస్ట్రేలియా 19.3 ఓవర్లలోనే 146 పరుగులకే ఆలౌటై , 23 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. ఈ గెలుపుతో టీమ్‌ఇండియా ఫ్యాన్స్‌లో కొత్త జోష్ నింపింది.

**జింబాబ్వే షాక్ ఇవ్వడం మొదటిసారి కాదు**

వరల్డ్ కప్ వేదికలపై ఆస్ట్రేలియాను జింబాబ్వే ఓడించడం ఇదేమీ మొదటిసారి కాదు. గతంలోనూ పలుమార్లు ఈ పసికూన జట్టు కంగారూలకు షాక్ ఇచ్చింది. 1983 వన్డే వరల్డ్ కప్‌లో ట్రెంట్ బ్రిడ్జ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో జింబాబ్వే 13 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించింది.

ఆ తర్వాత 2007 టీ20 వరల్డ్ కప్‌లో కేప్టౌన్ వేదికగా 5 వికెట్ల తేడాతో మరోసారి విజయం సాధించింది. ఇక 2014, 2022 వన్డే ఫార్మాట్లలో కూడా ఆసీస్‌పై జింబాబ్వే విజయాలు నమోదు చేసింది. ఇప్పుడు 2026 టీ20 వరల్డ్ కప్‌లో కొలంబో మైదానంలో 23 పరుగుల తేడాతో గెలిచి తన రికార్డును మరింత మెరుగుపరుచుకుంది.

**1983 మ్యాజిక్- ఆసీస్ ఓటమి- భారత్ విక్టరీ**

జింబాబ్వే ఆస్ట్రేలియాను ఓడించినప్పుడల్లా భారత్‌కు అదృష్టం వరిస్తుందనే సెంటిమెంట్‌కు 1983లో పునాది పడింది. ఆ ఏడాది జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో జింబాబ్వే జట్టు ఆస్ట్రేలియాను ఓడించి పెను సంచలనం సృష్టించింది. ఇక్కడ వింత ఏంటంటే, అదే టోర్నీలో అప్పటివరకు పెద్దగా అంచనాలు లేని కపిల్ దేవ్ నాయకత్వంలోని టీమ్‌ఇండియా అద్భుతంగా ఆడి ఫైనల్ చేరింది. అక్కడ బలమైన వెస్టిండీస్ జట్టును ఓడించి మొదటిసారి ప్రపంచ కప్‌ను ముద్దాడింది. ఆస్ట్రేలియా ఓటమి భారత్ విజయానికి నాంది పలకడం అప్పట్లో అందరినీ ఆశ్చర్యపరిచింది.

**2007లో రిపీట్ అయిన సీన్!**

సరిగ్గా ఇలాంటి సెంటిమెంట్ 2007లో జరిగిన టీ20 వరల్డ్ కప్‌లోనూ జరిగింది. ఆ టోర్నీలో కూడా జింబాబ్వే జట్టు ఆస్ట్రేలియాను ఓడించింది. అయితే ఈ టోర్నీలోనూ భారత్ ఛాంపియన్గా నిలిచింది. 2007 ఫైనల్‌లో పాకిస్థాన్‌ను ఓడించి ఎంఎస్ ధోనీ సారథ్యంలో భారత్ టీ20 ఫార్మాట్‌లో మొదటి విశ్వవిజేతగా నిలిచింది. అలా మరోసారి జింబాబ్వే గెలుపు, ఆస్ట్రేలియా ఓటమి సెంటిమెంటుకు మరికొంత బలాన్ని ఇచ్చింది.

**2026లో హ్యాట్రిక్ కొట్టేనా?**

ఇప్పుడు 2026లో మళ్లీ అదే సీన్ రిపీట్ అవ్వడంతో ఫ్యాన్స్ హ్యాట్రిక్ ఖాయమని ఫిక్స్ అయిపోతున్నారు. ప్రస్తుతం టీమ్‌ఇండియా ఎంతో పటిష్ఠంగా కనిపిస్తోంది. ఇప్పటికే గ్రూప్ స్టేజ్‌లో ఆడిన రెండు మ్యాచుల్లోనూ అమెరికా, నమీబియాలపై ఘనవిజయాలు సాధించి అగ్రస్థానంలో కొనసాగుతోంది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో జట్టు అద్భుతంగా రాణిస్తోంది. ఫిబ్రవరి 15న పాకిస్థాన్‌తో జరగబోయే కీలక పోరుకు ముందు ఈ సెంటిమెంట్ భారత్కు మరింత ఉత్సాహాన్ని ఇస్తోంది. మరి చరిత్ర పునరావృతమై భారత్ మూడోసారి టీ20 కప్పు కొడుతుందో లేదో

# క్రీడా గ్రామంలో కండోమ్స్ కటకట..

### మూడు రోజులకే 10 వేల ప్యాకెట్లు ఖతం!




మిలాన్ కోర్టినా వేదికగా వింటర్ ఒలింపిక్స్ జరుగుతున్న క్రీడా గ్రామంలో ఓ పెద్ద సమస్య వచ్చి పడింది. అథ్లెట్లకు నిర్వాహకులు అందించే కండోమ్స్ నిల్వలు నిండుకున్నాయి. దాదాపు 10వేలకుపైగా కండోమ్స్ ప్యాకెట్లను సరఫరా చేయగా.. కేవలం మూడు రోజుల్లోనే అయిపోవడం గమనార్హం. దీంతో కొత్తగా మళ్లీ స్టాక్ తెప్పించేందుకు నిర్వాహకులు చర్యలు చేపట్టారు.

**గతంలో అలా..**

వారాలపాటు వందలాది మంది అథ్లెట్లు, స్టాఫ్ కలిసి ఉంటారు. దీంతో వారికి నిర్వాహకులే ఉచితంగా కండోమ్స్ ఇస్తుంటారు. 2024 పారిస్ ఒలింపిక్స్ సమయంలో పెద్ద ఎత్తున కండోమ్స్‌ను సరఫరా చేయడంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు. ఇప్పుడు మిలాన్ వింటర్ ఒలింపిక్స్‌లో తక్కువ స్టాక్ తెప్పించడంతో ఇలాంటి పరిస్థితి ఎదురైందని అథ్లెట్లు పేర్కొన్నారు. 2,900 మంది అథ్లెట్ల కోసం దాదాపు పది వేల కండోమ్స్ ప్యాకెట్స్‌ను అందించినట్లు నిర్వాహకులు చెబుతున్నారు.

**ఎందుకు ఇస్తారంటే?**

ఇలాంటి ఈవెంట్ల నేపథ్యంలో అథ్లెట్లు చాలా రోజులపాటు దగ్గరగా ఉంటారు. ఆ సమయంలో అసురక్షిత శృంగారం వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అప్పుడు గేమ్స్ కంటే ఇదే విషయం హైలైట్‌గా నిలిచే ప్రమాదం ఉంది. అందుకే, నిర్వాహకులే అథ్లెట్లకు వాటిని సరఫరా చేస్తుంటారు. గత పారిస్ ఒలింపిక్స్ సమయంలో 2 లక్షలకుపైగా పురుష కండోమ్స్, 20వేలకుపైగా మహిళల కండోమ్స్‌ను 10,500 మంది అథ్లెట్లకు అందించారు. ఇప్పుడు మిలాన్ వేదికగా జరుగుతోన్న వింటర్ ఒలింపిక్స్ కోసం 10 వేలు మాత్రమే సప్లయ్ చేయడంతో సమస్య వచ్చింది.

# వరల్డ్ కప్‌లో సంచలనం

### ఆసీస్‌కు షాకిచ్చిన జింబాబ్వే - 23 పరుగుల తేడాతో విజయం




టీ20 వరల్డ్ కప్ లో సంచలన విజయం నమోదైంది. పటిష్ఠమైన ఆస్ట్రేలియాకు పసికూన జింబాబ్వే షాకిచ్చింది. కొలంబో వేదికగా శుక్రవారం ఆసీస్తో జరిగిన మ్యాచ్లో జింబాబ్వే 23 పరుగుల తేడాతో విజయం సాధించి సరికొత్త చరిత్ర సృష్టించింది. 170 పరుగుల ఛేదనలో ఆసీస్ 19.3 ఓవర్లలో 146 పరుగులకే పరిమితమైంది. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజర్బానీ 4, బ్రాడ్ ఇవాన్స్ 3, మసకద్జా, ర్యాన్ బ్లర్ తలో వికెట్ దక్కించుకున్నారు.

**గ్రీన్, డేవిడ్ డకౌట్**

170 పరుగుల ఛేదనలో కంగారూలకు పవర్ ప్లేలోనే కోలుకోలేని దెబ్బ తగిలింది. జింబాబ్వే బౌలర్ల దాటికి ఆసీస్ బ్యాటర్లు నిలవలేకపోయారు. రెండో ఓవర్ తొలి బంతికే జోష్ ఇంగ్లిష్ (8 పరుగులు)ను ముజర్బానీ ఔట్ చేసి జింబాబ్వేకు తొలి బ్రేక్ ఇచ్చాడు. అనంతరం స్వల్ప వ్యధిలోనే కామెరూన్ గ్రీన్ (0), టిమ్ డేవిడ్ (0), ట్రావిస్ హెడ్ (17 పరుగులు) పెవిలియన్కు చేరారు. దీంతో 4.3 ఓవర్లకే ఆసీస్ 29- 4తో నిలిచింది. ఇలా పవర్ ప్లేలోనే పీకల్లోతు కష్టాల్లో మునిగిన ఆసీస్ను గ్లెన్ మ్యాక్స్వెల్ (31 పరుగులు), మ్యాట్ రెన్షా (65 పరుగులు, 44 బంతుల్లో) ఆదుకున్నారు.ఈ ఇద్దరూ ఇంకో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడుతూ స్కోర్ బోర్డును నడిపించారు. ఐదో వికెట్కు 75 పరుగులు జోడించారు. క్రీజులో మ్యాక్సీ- రెన్షా ఉండడంతో ఆసీస్ విజయంపై అనుమానాల్లేవ్. కానీ 15వ ఓవర్లో ర్యాన్ బర్ల్ జింబాబ్వేకు బ్రేక్ ఇచ్చాడు. అతడు క్రీజులో కుదురుకున్న మ్యాక్స్వెల్ను ఔట్ చేశాడు. ఆ తర్వతి ఓవర్లోనే కొత్త బ్యాటర్ మార్కస్ స్టొయినిస్ (6)ను మసకద్జా పెవిలియన్ చేర్చాడు.

దీంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. జింబాబ్వే విజయంపై ఆశలు చిగురించాయి. కానీ క్రీజులో రెన్షా ఉండడంతో అటు ఆసీస్ కాస్త ధైర్యంగానే ఉంది. అయితే కంగారూలపై పైచేయి సాధించేందుకు జింబాబ్వేకు ఎంతో సమయం పట్టలేదు. పట్టువీడకుండా పోరాడిన జింబాబ్వే చివర్లోనూ వరుస వికెట్లు కూల్చి సంచలన విజయం నమోదు చేసింది. ఆసీస్ చివరి ఆరు వికెట్లను 40 పరుగులు వ్యవధిలోనే కోల్పోయింది.

అంతకుముందు బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లకు 169 పరుగులు చేసింది. బ్రియాన్ బెనెట్ (64 పరుగులులి) హాఫ్ సెంచరీతో రాణించగా, మరుమాని (35 పరుగులు), ర్యాన్ బ్లర్ (35 పరుగులు), సికిందర్ రజా (25 పరుగులు) ఆకట్టుకున్నారు. ఆసీస్ బౌలర్లలో స్టానియిస్, గ్రీన్ చెరో 1 వికెట్ పడగొట్టారు.

**రెండోసారి**

టీ20 వరల్డ్కప్లో ఆసీస్కు షాకివ్వడం జింబాబ్వేకు ఇది రెండోసారి కావడం విశేషం. ఇప్పటిదాకా పొట్టికప్పులో ఆసీస్తో రెండుసార్లు తలపడగా రెండుసార్లూ జింబాబ్వేనే నెగ్గింది. ఇంతకుముందు 2007 వరల్డ్కప్లో కంగారూ జట్టుపై జింబాబ్వే నెగ్గింది. అలా టీ20 ప్రపంచకప్లో ఆస్ట్రేలియాపై 100 శాతం స్ట్రైక్ రేట్తో విజయాలు సాధించిన ఏకైక టీమ్గా జింబాబ్వే రికార్డ్ సృష్టించింది.

# భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ కు మరో గండం..

### కోలంబోలో ఆదివారం వర్షం పడే అవకాశం..




టీ20 ప్రపంచ కప్ 2026లో భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ కోసం క్రికెట్ వరల్డ్ ఎదురుచూస్తోంది. ఈ నెల 15న కొలంబో వేదికగా దాయాదులు తలపడబోతున్నారు. మొత్తం టోర్నీకే ఈ మ్యాచ్ హైలెట్‌గా నిల్లువనుంది. ఆదివారం ప్రేమదాస స్టేడియంలో జరిగే ఈ మ్యాచ్ కోసం ఫ్యాన్స్ ఆతృతంగా ఎదురుచూస్తున్నారు. భారత ఫ్యాన్స్ మరోసారి పాకిస్తాన్‌పై ఆధితప్యం చూపించాలని కోరుకుంటున్నారు. చిరకాల ప్రత్యర్థిపై ఉన్న రికార్డును కొనసాగించాలని ఆశిస్తున్నారు.

ఇదిలా ఉంటే, ఈ మ్యాచ్‌కు వర్ష గండం పొంచి ఉన్నట్లు తెలుస్తోంది. హాఆదివారం కొలంబోలో వర్షం పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. పగటిపూట వర్షం పడే అవకాశం 93 శాతం, ఉరుములు మెరుపులతో కూడి వర్షాలు పడే అవకాశం 26 శాతం ఉందని తెలిపింది. మొత్తం సుమారు 12.1 మి.మీ వర్షపాతం నమోదయ్యే అవకాశముంది. పాకిస్తాన్ బాయ్‌కాట్ నిర్ణయం తర్వాత యూ-టర్న్ తీసుకోవడంతో భారత్‌తో మ్యాచ్ మార్గం సుగమం అయింది. అన్ని అడ్డంకులు, వివాదాలు దాటిన తర్వాత వరణుడు అడ్డుగా నిలిచే అవకాశం కనిపిస్తోంది.

# హార్ధిక్ పాండ్యా బ్యాట్ లో చిప్స్

### భానుక రాజపక్స చేసిన ఆరోపణలు నిజమే



టి20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్ హోలా రసవత్తరంగా సాగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ టోర్నమెంట్ లో రెండు మ్యాచ్ లు పూర్తయ్యారు. ఈ రెండు మ్యాచ్ ల్లో ఇండియా విజయం సాధించింది. ఫిబ్రవరి 15వ తేదీన ఇండియా వర్సెస్ పాకిస్తాన్ హామధ్య మరో మ్యాచ్ జరగనుంది. శ్రీలంక కొలంబోలోని ప్రేమ దాస స్టేడియం హావేదికగా ఇండియా వర్సెస్ పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మేరకు ఇప్పటికే షెడ్యూల్ కూడా ఫిక్స్ అయింది. ఇలాంటి నేపథ్యంలో ఇండియన్ బ్యాటర్స్ వినియోగించే బ్యాట్లపై పాకిస్తాన్ మాజీ క్రికెటర్ తన్వీర్ అహ్మద్ హావివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. టీమ్ ఇండియా ప్లేయర్లు వాడే బ్యాట్లలో రబ్బర్లు వాడారని బాంబ్ పేల్చారు.

టి20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్ లో భాగంగా ఇండియా వర్సెస్ పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరగనున్న సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ ఫిబ్రవరి 15 అంటే శివరాత్రి రోజున జరగనుంది. ఈ మ్యాచ్ శ్రీలంకలోని కొలంబో వేదికగా జరగనుంది. అయితే ఇలాంటి నేపథ్యంలో టీమిండియా బ్యాటర్లు వినియోగించే బ్యాట్స్ పైన పాకిస్తాన్ మాజీ క్రికెటర్ తన్వీర్ అహ్మద్ హావివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

ఇండియన్స్ వాడే బ్యాట్ లో రబ్బర్లు ఉన్నాయని బాంబు పేల్చారు. ముఖ్యంగా టీమిండియా ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యా వాడే బ్యాట్ లో చిప్ సెట్ కూడా ఉందని సంచలన ఆరోపణలు చేశారు. దానివల్ల భయంకరమైన సిక్సర్లు హార్దిక్ పాండ్యా కొట్టగలుగుతున్నాడని తన్వీర్ అహ్మద్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ఇటీవల కాలంలో భానుక రాజపక్స చేసిన వ్యాఖ్యలు నిజమేనని గుర్తు చేశారు తన్వీర్ అహ్మద్. అందుకే టీమిండియా భయంకరమైన ప్రదర్శన కనబర్చుతున్నట్లు తెలిపారు.

**అసలు భానుక రాజపక్స ఏం అన్నాడంటే ?**

రెండు రోజుల కింద భానుక రాజపక్స వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. టీమిండియా బ్యాటర్లు వాడే బ్యాట్లలో రబ్బర్లు ఉన్నాయని, దాని వల్ల బంతులు సిక్సర్లు వెళుతున్నట్లు పేర్కొన్నారు. ఇండియన్స్ చాలా ఈజీగా బ్యాటింగ్ చేయడం వెనుక కుట్ర కోణం ఉందని బాంబ్ పేల్చారు. కానీ రెండు రోజులకే మాట మార్చారు భానుక రాజపక్స. ఇక భానుక రాజపక్స చేసిన వ్యాఖ్యలను సమర్థిస్తూ తాజాగా తన్వీర్ అహ్మద్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. మరి పాకిస్తాన్ మాజీ క్రికెటర్ తన్వీర్ అహ్మద్చే సిన వివాదాస్పద వ్యాఖ్యలపై బీసీసీఐ ఎలా రియాక్ట్ అవుతుందో చూడాలి.

సూర్య www.suryaa.com

# సినిమా

## ఆగస్టు 21న వరల్డ్ వైడ్‌గా
# ది ప్యారడైజ్



నేచురల్ స్టార్ నాని మ్యాసీవ్ పీరియడ్ యాక్షన్ డ్రామా ది ప్యారడైజ్. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం హాటెస్ట్ పాన్-ఇండియన్ రిలీజెస్ లో ఒకటిగా శరవేగంగా రూపుదిద్దుకుంటోంది. హైదరాబాద్‌లో చిత్రీకరణ జోరుగా సాగుతుండగా, నిర్మాతలు ఇప్పుడు రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. 'ది ప్యారడైజ్' చిత్రం ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ రిలీజ్ డేట్ సినిమాకు వరుసగా మూడు వారాల పండుగలు కలిసిరానున్నాయి. మొదటి వారంలో ఓనం, మిలాద్-ఉన్-నబీ పండుగలు మధ్యలో రావడం, రెండో వీకెండ్‌లో రాఖీ బంధన్, మూడో వారంలో జన్మాష్టమి ఉండటం వల్ల భారీ బడ్జెట్ స్పెక్టకిల్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బాక్సాఫీస్ వద్ద బిగ్ అడ్వాంటేజ్ ఉండబోతుంది. ప్లానింగ్‌లో ప్రత్యేక గుర్తింపు ఉన్న నాని, ఈ నిర్ణయంతో మరోసారి తన మార్కెట్ సెన్స్‌ని చూపించారు. ప్రస్తుతం టీమ్ చిత్రంలోని హైలైట్‌లలో ఒకటైన నాని ఇంట్రడక్షన్ సాంగ్ చిత్రీకరణలో బిజీగా ఉంది. వందలాది డ్యాన్సర్లతో భారీ సెట్లో తెరకెక్కుతున్న ఈ పాటకు రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ హై వోల్టేజ్ మాస్ ట్యూన్ అందించగా, నాని రా ఎనర్జీకి సరిపోయేలా రూపొందిస్తున్నారు. కోరియోగ్రాఫర్ సుధన్ మాస్టర్ భారీ విజువల్స్‌తో ఈ సాంగ్‌ని పూర్తి స్థాయి క్రౌడ్ ప్లీజర్‌గా తీర్చిదిద్దుతున్నారు. ది ప్యారడైజ్‌లో మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సంపూర్ణేష్ బాబు వంటి స్టార్ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ చివరి దశకు చేరుకుంటుండగా, నాని ఫియర్స్ 'జడల్' లుక్‌తో విడుదలైన రిలీజ్ డేట్ పోస్టర్ సినిమాపై ఉన్న ఎక్సైట్మెంట్‌ను మరింత పెంచింది.

## రామ్ చరణ్ - ఉపాసన
# పిల్లల నామకరణ వేడుక



టాలీవుడ్ స్టార్ కపుల్ రామ్ చరణ్, ఉపాసన కొణిదెల జనవరి 31న కవలలకు జన్మనివ్వడంతో కుటుంబంలో ఆనందం రెట్టింపయ్యింది. వారి కుమార్తె క్లీంకారతో కలిసి ఇప్పుడు ముగ్గురు పిల్లలకు తల్లిదండ్రులయ్యారు. ఇటీవల జరిగిన సంప్రదాయ నామకరణ కార్యక్రమంలో రామ్ చరణ్ ఉపాసన తమ ట్విన్స్ పేర్లను ప్రకటించారు. ఆ పేర్లు ఆధ్యాత్మికతతో పాటు కుటుంబ గౌరవాన్ని ప్రతిబింబించేలా ఎంపిక చేశారు. మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియాలో ఈ పేర్ల అర్థాలను వివరిస్తూ, నామకరణ వేడుకలోని ఒక మధుర క్షణాన్ని పంచుకున్నారు. "అపారమైన ఆనందం, దైవ అనుగ్రహంతో మా చిన్నారుల అందమైన పేర్లను ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉంది 'శివరామ్ కొణిదెల ' ? 'అన్వీరా దేవి కొణిదెల'. శివరామ్ అనే పేరు రెండు శాశ్వత విలువల కలయిక. 'శివ' అనేది శివ శంకర వరప్రసాద్ ప్రేరణతో, అంతర్ముఖ శక్తి, ఆధ్యాత్మిక లోతు, ప్రశాంతతను సూచిస్తుంది. 'రామ్' అనేది రామ్ చరణ్ నుండి తీసుకున్నది, ధర్మం, కరుణ, నైతిక ధైర్యానికి ప్రతీక. ఈ రెండు కలిసి అంతర్గత శక్తి, బాధ్యతాయుతమైన సమతౌల్యాన్ని సూచిస్తాయి. అన్వీరా దేవి దివ్యమైన స్త్రీశక్తికి ప్రతిరూపం. అన్వీరా అంటే నిర్భయత్వం, పట్టుదల, దైవ రక్షణ. కనకదుర్గ దేవి ఆశీస్సులతో ప్రేరణ పొందిన ఈ పేరు, సౌందర్యం, ధైర్యం, అచంచలమైన శక్తిని ప్రతిబింబిస్తుంది.

## సూపర్ స్టార్ చేతుల మీదుగా
# నాగబంధం టీజర్



విరాట్ కర్ణ హీగా అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ నాగబంధం ఈ వేసవిలో విడుదలకు సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 15న మహా శివరాత్రి శుభ సందర్భంగా ఉదయం 11:11 గంటలకు టీజర్ విడుదల కానుండగా, మేకర్స్ ఇప్పుడు ఎక్సయిటింగ్ అప్‌డేట్ ఇచ్చారు. సూపర్ స్టార్ మహేష్ బాబు టీజర్‌ను లాంచ్ చేస్తారని టీం అనౌన్స్ చేసింది. సూపర్ స్టార్ అసోసియేషన్ ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న బజ్‌ను మరింత పెంచుతుంది. ప్రధాన తారాగణం పోస్టర్‌లను రిలీజ్ చేసిన టీం, ఇటీవల రిషబ్ సాహ్నీని ఆఫ్ఘన్ పాలకుడు అబ్దాలి పాత్రలో పరిచయం చేసింది. 1750లో సెట్ చేయబడిన ఈ చిత్రం నాగబంధం సంప్రదాయంతో ముడిపడి ఉన్న పురాతన రహస్యాలను అద్భుతంగా చూపించబోతుంది. నభా నటేష్, ఐశ్వర్య మీనన్ కథానాయికలుగా నటిస్తుండగా, జగపతి బాబు, జయప్రకాష్, మురళి శర్మ, బి.ఎస్. అవినాష్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# ఫంకీపై ప్రేమ కురిపిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు

ప్రేమికుల దినోత్సవం కానుకగా నేడు (ఫిబ్రవరి 13) ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఫంకీ చిత్రం, థియేటర్లలో నవ్వుల వర్షం కురిపిస్తూ, అన్ని వర్గాల ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం సక్సెస్ ప్రెస్ మీట్ నిర్వహించి, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపింది. వైవిధ్యమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కథానాయకుడు మాస్ కా దాస్ విశ్వక్ సేన్, హాస్య చిత్రాలకు చిరునామాగా మారిన దర్శకుడు కె.వి. అనుదీప్ కలయికలో రూపొందిన చిత్రం ఫంకీ. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ చిత్రంలో కయాదు లోహర్ కథానాయిక. విశ్వక్ సేన్, అనుదీప్ కలయికలో తొలి చిత్రం కావడంతో పాటు, ప్రచార చిత్రాలు విశేషంగా ఆకట్టుకోవడంతో.. భారీ అంచనాల నడుమ ఫిబ్రవరి 13న థియేటర్లలో అడుగుపెట్టింది ఫంకీ చిత్రం. ఆద్యంతం వినోదభరితంగా సాగిన ఈ సినిమా, ప్రేక్షకులను రెండు గంటల పాటు నవ్వుల్లో ముంచెత్తింది. అందుకే మొదటి షో నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది.

ఈ నేపథ్యంలో తాజాగా ఫంకీ చిత్ర బృందం సక్సెస్ ప్రెస్ మీట్ నిర్వహించి.. తమ సంతోషాన్ని పంచుకోవడంతో పాటు, ప్రేక్షకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మాట్లాడుతూ..సినిమా విడుదలకు ముందు ఒత్తిడి ఉండటం సహజం.

కానీ నేను ఫంకీ విడుదలకు ముందు చాలా ప్రశాంతంగా ఉన్నాను. ఉదయం శ్రీరాములు థియేటర్ లో ప్రేక్షకులతో కలిసి సినిమా చూశాను. అందరూ థియేటర్ లో ఎంతగానో ఎంజాయ్ చేశారు.





## విష్ణు విన్యాసం నుంచి
# బ్యూటీఫుల్ లవ్ సాంగ్

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు విష్ణు విన్యాసం అనే యూనిక్ ప్రాజెక్ట్‌తో అలరించబోతున్నారు. నూతన దర్శకుడు యదునాథ్ మారుతి రావు ఈ చిత్రానికి దర్శకత్వం. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సిని మాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మించిన ఈ చిత్రాన్ని హేమ, షాలిని సమర్పిస్తున్నారు, సుబ్రహ్మణ్యం నాయుడు జి, రామచారి ఎం సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్, ఫస్ట్ సింగిల్ దేఖో విష్ణు విన్యా సంకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది మేకర్స్ సెకండ్ సింగిల్ మొదలే మొదలే సాంగ్ రిలీజ్ చేశారు. సంగీత దర్శకుడు రథన్ ఈ సాంగ్ ని బ్యూటీఫుల్ లవ్ మెలోడీగా కంపోజ్ చేశారు. రామ జోగయ్య శాస్త్రి రాసిన సాహిత్యం లవ్ ఫీలింగ్ ని అందంగా ప్రజెంట్ చేసింది. మధుశ్రీ, నరేష్ అయ్యర్ వోకల్స్ మరింత మెలోడీని యాడ్ చేశాయి. ఈ సాంగ్ లో శ్రీ విష్ణు, నయన సారిక కెమిస్ట్రీ లవ్లీగా ఆకట్టుకుంది. వాలెంటైన్స్ డే కి పర్ఫెక్ట్ గిఫ్ట్‌గా నిలిచే ఈ సాంగ్ ఇన్‌స్టంట్ హిట్‌గా అలరిస్తోంది. ఈ చిత్రంలో సత్య, బ్రహ్మాజీ, ప్రవీణ్, మురళి శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, సత్యం రాజేష్, శ్రీనివాస్ వడ్లమాని, గోపరాజు రమణ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## "హే భగవాన్‌లో ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు
# ఎమోషన్ ఉంటుంది

**ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి, ఈషా వంటి బ్లాక్‌బస్టర్స్ చిత్రాలను అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్‌ఫుల్ ద్వయం తాజాగా నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై 'హే భగవాన్' అనే ఫుల్‌లెంగ్త్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ చిత్రంలో సుహాస్, శివానీ నగరం, సీనియర్ నటుడు నరేష్, యాంకర్ స్రవంతి ప్రముఖ పాత్రల్ని పోషించారు. గోపీ అచ్చర దర్శకత్వంలో త్రిశుల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి.నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీని ఫిబ్రవరి 20న రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత బి.నరేంద్ర రెడ్డి విలేకరులతో సినిమా విశేషాలను పంచుకున్నారు.**

**మీ నేపథ్యం ఏమిటి? సినిమాలపై ఆసక్తి ఎలా కలిగింది?**

కడప జిల్లా లోని ప్రొద్దుటూరు నా స్వస్థలం. ప్రస్తుతం నేను బెంగుళూరులో కన్‌స్ట్రక్షన్ రంగంలో ఉన్నాను. చిన్నప్పటి నుండి సినిమాలంటే ఎంతో ఇష్టం. ఆ ఇష్టంతోనే కన్నడంలో నిర్మాతగా ప్రవేశించాను. తెలుగులో నిర్మాతగా తొలిసినిమా హే భగవాన్

**సినీ పరిశ్రమలోకి ఎలా ప్రవేశించారు?**

కన్నడ సినీ పరిశ్రమలో సినిమాలకు ఫైనాన్స్ ఇచ్చేవాడిని. ఇక సినిమాలంటే పాషన్‌తో నిర్మాతగా మారాను.

**హేభగవాన్ ప్రాజెక్ట్ ఎలా సెట్ అయ్యింది?**

మా సంస్థలో ఎగ్జిక్యూటివ్ నిర్మాత రమణా రెడ్డి ద్వారా ఈ కథ విన్నాను. హే భగవాన్ కంటే ముందు పది కథలు విన్నాను. కానీ ఏది నచ్చలేదు. హే భగవాన్ కథ వినగానే ఎంతో ఎంటర్‌టైనింగ్‌గా ఆసక్తిగా అనిపించింది. ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఎమోషనల్‌గా ఉండే సినిమా ఇది.

**ఈ సినిమా చేయడానికి ప్రధాన కారణం ఏమిటి? తొలి సినిమా అనుభవం ఎలా ఉంది?**

స్టోరీ నచ్చి ఈ సినిమా చేస్తున్నాను. బడ్జెట్‌లోనే సినిమా జరిగింది. ప్రతిది ప్లానింగ్ ప్రకారమే వెళ్లాం. సినిమాకు పెట్టిన ప్రతి రూపాయి తెరపై కనిపిస్తుంది. అంతా క్వాలిటీగా అవుట్‌పుట్ ఉంటుంది. ముఖ్యంగా ఈ సినిమాలో ఫాదర్, సన్ ఎమోషన్ అందరి హృదయాలను హత్తుకుంటుంది.

**సినిమా చూసిన తరువాత మీ ఫీలింగ్ ఏమిటి?**

సినిమా కథ విన్నప్పుడు నేను ఏదైతే ఫీల్ అయ్యానో రేపు సినిమా చూసిన తరువాత కూడా ఆడియన్స్ కూడా అదే థ్రిల్ల్ ఫీలవుతారు. ప్రతి సన్నివేశం ఎంతో ఎంటర్‌టైనింగ్‌గా ఆసక్తిగా ఉంటుంది. సినిమాలో హీరో సుహాస్, నటుడు నరేష్, కమెడియన్ సుదర్శన్, వెన్నెల కిషోర్ ఇలా ప్రతి పాత్ర ఆడియన్స్‌ను బాగా ఎంటర్‌టైన్ చేస్తుంది.

**సినిమాలో ఇంటర్వెల్, పతాక సన్నివేశాల్లో ట్విస్ట్‌లు ఉంటాయా?**

ఖచ్చితంగా ఆడియన్స్ ఊహకు అందని విధంగా ఈ సినిమా స్క్రీన్‌ప్లే ఉంటుంది. ప్రతి సన్నివేశం కొత్తగా అనిపిస్తుంది.

**బన్నీవాస్, వంశీ నందిపాటితో కలిసి ఈ సినిమా విడుదల చేయడం ఎలా ఉంది?**

బన్నీ వాస్, వంశీతో ట్రావెల్ వంశీ మొదట్నుంచీ ఉంది. ఈ కథ గురించి వంశీ నందిపాటికి తెలుసు.

**నిర్మాతగా మీ ఇన్‌వాల్వ్‌మెంట్ ఈసినిమాలో ఎంత వరకు ఉంటుంది?**

క్రియేటివ్ ప్రాసెస్‌లో మా ఇన్‌వ్వాల్వ్‌మెంట్ ఏమీ వుండదు. కథ ఓకే చేయడం వరకు మన బాధ్యత, ఆతరువాత సినిమా బడ్జెట్‌లోనే జరగుతుందా? లేదా షూటింగ్ ఈ రోజే ఏం చేశారు? ఇలా ప్రతిది నిర్మాతగా చెక్ చేసుకుంటాను.



## దిల్ రాజు డ్రీమ్స్ బ్యానర్‌లో
# మార్కండేయ



యంగ్ టాలెంట్ ను ఎంకరేజ్ చేసేందుకు ప్రముఖ నిర్మాత దిల్ రాజు దిల్ రాజు డ్రీమ్స్ అనే బ్యానర్ స్థాపించారు. ఈ బ్యానర్ లో తొలి ప్రయత్నంగా యంగ్ హీరో విక్రాంత్ తో మార్కండేయ అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సంతాన ప్రాప్తిరస్తు సినిమాతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న విక్రాంత్ కెరీర్ కు దిల్ రాజు డ్రీమ్స్ బ్యానర్ నిర్మిస్తున్న తొలి చిత్రంలో హీరోగా నటిస్తుండటం మంచి అడ్వాంటేజ్ కానుంది. ఈ సినిమాను మైథలాజికల్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సిస్టా వీఎంకే రూపొందిస్తున్నారు. మార్కండేయ మూవీ టైటిల్ గ్లింప్స్ గ్రాండ్ గా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిస్టా వీఎంకే మాట్లాడుతూ - మా లాంటి కొత్త వాళ్లకు అవకాశం ఇచ్చి నిలబెడుతున్న దిల్ రాజు గారికి ఆయన టీమ్ అందరికీ థ్యాంక్స్. బాగా కష్టపడాలి అని ఇందాక దిల్ రాజు నాతో చెప్పారు. ఆ మాటను మర్చిపోలేను, మాపై రాజు గారు పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం. మేము ఈ సినిమాకు ఏఐని ఒక సపోర్ట్ గా వాడాం తప్ప ఏఐ నుంచి చేసిన షాట్స్ ఎక్కడా మూవీలో పెట్టలేదు. విక్రాంత్ నాకు మార్కండేయ, నేను ఆ పేరుతోనే పిలుస్తాను. ఈ మూవీ కోసం మా మధ్య ఎన్నో మంచి డిస్కషన్స్ జరిగాయి. ఈ రోజు నుంచి విక్రాంత్ మీ అందరి మార్కండేయ అయిపోయారు అన్నారు.

## కపుల్ ఫ్రెండ్లీతో సంతోష్ శోభన్‌కు
# సూపర్ హిట్ దక్కాలి



సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న సినిమా కపుల్ ఫ్రెండ్లీ. ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్ గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ గా నిర్మిస్తోంది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యూజికల్ రొమాంటిక్ లవ్ స్టోరీ గా తెరకెక్కిన కపుల్ ఫ్రెండ్లీ సినిమా వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ నెల 14న తెలుగు, తమిళంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో శ్రీవిష్ణు, డైరెక్టర్స్ అనిల్ రావిపూడి, మేర్లపాక గాంధీ, నందినీరెడ్డి, అభిలాష్ రెడ్డి, ప్రొడ్యూసర్ స్వప్న దత్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ - మనకు ఈ మధ్య లవ్ స్టోరీస్ తగ్గిపోయాయి. ఈ టైమ్ లో వస్తున్న అరుదైన ప్రేమ కథ ఇది. ప్రేమంటే ప్రేమలో పడిపోవడం కాదు. ప్రేమించిన వారిని నిలబెట్టడం. రియాల్టీకి దగ్గరగా ఉండే చిత్రమిది. ఈ సినిమా నేను చూసి నచ్చి డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాను. ఈ రోజు పది చోట్ల ప్రీమియర్స్ వేస్తున్నాం. టికెట్స్ అన్నీ ఫాస్ట్ గా ఫిల్ అవుతున్నాయి. మూవీ ఖచ్చితంగా విజయం సాధిస్తుంది అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044